తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి : 02 సంచిక : 286 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం, జనవరి 24, 2025, పేజీలు - 12 వెల: 5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



రండి.. అక్షరాన్ని

అనుకున్న విధంగా రాద్దాం..!!

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం

మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

97050 43131 | 8096660656


# పాత రికార్డులన్నీ బ్రేక్

## రాష్ట్రానికి రూ. రూ.56,300 కోట్ల పెట్టుబడులు

### కంపెనీల ఏర్పాటుతో దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు

**హైదరాబాద్,జనవరి23:** గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఒకే రోజు భారీ పెట్టుబడులను సమీకరించింది. ముఖ్యంగా 3 కంపెనీల ద్వారా రాష్ట్రానికి రూ.56,300 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా రాష్ట్ర యువతకు దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సంస్థ 'సన్ పెట్రో కెమికల్స్' రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్



స్టోరేజీ, జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకం చేసింది. నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3,400 మెగావాట్లు. వీటికి 5,440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7000 ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ ఒప్పందంపై కీలక చర్చలు జరిపారు.

## మహాద్భుతంగా సాగుతున్న కుంభమేళ

### పుణ్యతిథుల్లో హాజరుకానున్న రాష్ట్రపతి, ప్రధాని తదితరులు



**ప్రయాగరాజ్,జనవరి23:** దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రవహిస్తున్న ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించు కుంటాయి. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. ఈ నదుల్లో స్నానం చేస్తే పుణ్యం లభిస్తుందని పురణాలు చెబుతున్నాయి. మన పూర్వీకులు కూడా ఇదే చెప్పేవారు. అందుకే నదుల్లో ఆయా సమయాల్లో పుణ్యస్నానాలు చేస్తుంటారు. ఇప్పుడు కుంభమేళాలో కూడా నదీస్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతున్నారు. మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు అద్భుతంగా సాక్షాత్కరిస్తున్నాయి. రాత్రివేళల్లో మహాకుంభ మేళా దీపకాంతులతో అందంగా ముస్తాబైన నవ వధువులా కనిపిస్తోంది. మహా కుంభమేళా..ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక..ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వేదికగా జరుగుతోంది. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది తరలివస్తున్నారు. జనవరి 13 ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకూ దాదాపు నలభై అయిదు రోజులపాటు జరుగుతుంది. గంగమ్మతల్లిని మనసారా పూజించడం ఈ వేడుక అసలైన పరమార్థంగా పండితులు చెబుతుంటారు. క్షీరసాగర మథనం సమయంలో ఆ సాగరంలోంచి అమృతభాండం ఉద్భవించింది. ఆ పాత్రకోసం దేవతలు- రాక్షసులు పోరాటం సాగిస్తున్నప్పుడు అందులోంచి నాలుగు అమృతపు చుక్కలు భూలోకంలోని నాలుగు నదుల్లో పడ్డాయట. దాంతో ఆ నాలుగు నదులూ అత్యంత పవిత్రతను సంతరించుకున్నాయని పురాణాలు చెబుతున్నాయి.

### బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

## రైతు మహా ధర్నాకు అనుమతి



**హైదరాబాద్,జనవరి23:**తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల వేళ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ పార్టీ భారీ రైతు మహా ధర్నా నిర్వహించేందుకు సిద్ధం కాగా.. పోలీసులు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈనెల 21వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ రైతు మహా ధర్నాను నిర్వహించాలని.. ముందుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధం కాగా.. అందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు.

### హైదరాబాద్ ఆధారిత కంపెనీలతో దావోస్‌లో ఒప్పందాలా.?

## ట్విటర్ వేదికగా సీఎంపై కేటీఆర్ సెటైర్లు



**హైదరాబాద్,జనవరి23:**రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే మేఘా, స్కైరూట్ ఏరోస్పేస్, కంట్రోల్‌ఎస్ వంటి పలు కంపెనీలతో వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. అయితే ఈ పెట్టుబడుల ఒప్పందాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రేవంత్ సర్కార్‌పై సెటైర్లు వేశారు. హైదరాబాద్ ఆధారిత కంపెనీలను దావోస్ తీసుకెళ్లి ఒప్పందాలు చేసుకోవటమేంటని అన్నారు. రేవంత్ సర్కార్ ఇన్నోవేటివ్ ఆలోచన, పాలన అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. 'వినూత్న ఆలోచన అంటే ఏమిటి ? హైదరాబాద్ ఆధారిత కంపెనీలను స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కి వేల మైళ్ల దూరం ప్రయాణించి పెట్టుబడులు ప్రకటించేలా చేయడం! నిజంగా సర్కస్‌లా ఉంది. హైదరాబాద్‌లో చాయ్ తాగుతూ పూర్తి చేయాల్సిన ఒప్పందాలను.. స్విట్జర్లాండ్‌లో హాట్ చాక్లెట్‌తో పూర్తి చేయాల్సి వచ్చింది.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# కొత్తరేషన్‌కార్డులతో 40 లక్షల మందికి లబ్ధి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి23:**ప్రస్తుతం తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఇప్పటికే అప్లై చేసుకున్న వారికి సంబంధించి రేషన్ కార్డు అర్హత కలిగిన వారి జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే దరఖాస్తు చేసుకున్న జాబితాలో పేరు లేని వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే గ్రామ సభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం.. రేషన్ కార్డు జాబితాలో పేరు లేని వారు ఈ గ్రామసభల్లో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు, ప్రభుత్వం సూచిస్తోంది. దీంతో గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. అయితే రేషన్ కార్డుల కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామ సభల్లో తీవ్ర గందరగోళం, ఆందోళనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం.. 10 ఏళ్ల పాటు రేషన్ కార్డుల జారీపై దృష్టి పెట్టలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రాష్ట్రంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూర్చేలా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తోందని చెప్పారు.

## సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన

### డ్రైపోర్టు నిర్మించి మచిలీపట్నం అనుసంధానం చేయాలని నిర్ణయం



**హైదరాబాద్,జనవరి23:**తెలంగాణకు భారీగా పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా దావోస్ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, అధికారుల బృందం.. అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆకర్షించే పనిలో పడింది. ఈ క్రమంలోనే దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం, సీఐఐ, హీరో మోటార్ కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ క్రమంలోనే రవాణా రంగంలో పెట్టు బడులు పెట్టేందుకు బిజినెస్‌మెన్‌లు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే తమ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇప్పటికే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను.. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా మార్చేందుకు అందరు కలిసి కృషి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో డ్రైపోర్టును నిర్మిస్తామని దావోస్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ డ్రైపోర్టు నిర్మాణంతో తెలంగాణను వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.

# కృష్ణా జలాల కేటాయింపు వ్యవహారం

## సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,జనవరి 23:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కృష్ణా జలాల కేటాయింపు వ్యవహారంలో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ఫిబ్రవరిలో విచారణ చేపడతామని సుప్రీంకోర్టు తెలిపింది. కృష్ణా ట్రైబ్యునల్ నీటి పంపకాల విషయంలో గురువారం సర్వోన్నత న్యాయస్థానంలో ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేయడంతో.. ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. కృష్ణా ట్రైబ్యునల్‌కు సంబంధించి మూడు రాష్ట్రాల మధ్య పంపకాలు 2014కు ముందే పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర విభజన తర్వాత



ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంపకాల వ్యవహారాన్ని తేల్చాలని 2023 అక్టోబరులో కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. అంతకుముందే తెలంగాణ ప్రభుత్వం కృష్ణా ట్రైబ్యునల్‌ను ఆశ్రయించింది. తెలంగాణ భూ భాగంలోనే కృష్ణా నది ఎక్కువగా ప్రవహిస్తోందని.. అందుకని తెలంగాణకు కృష్ణా జలాల్లో 70 శాతం వాటా ఇవ్వాలని ట్రైబ్యునల్‌ను కోరింది. లేదంటే వ్యవహారం తేలే వరకు రెండు రాష్ట్రాలకు 50శాతం చొప్పున నీటి కేటాయింపులు చేయాలని ట్రైబ్యునల్‌లో తెలంగాణ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది.

# తెలంగాణలో అమెజాన్ భారీ పెట్టుబడి

## రూ.60వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం

**హైదరాబాద్,జనవరి 23:** పెట్టుబడుల వేటలో దావోస్‌లో సీఎం రేవంత్ బృందం బిజీగా ఉంది. వరుస భేటీలతో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు సాగుతున్నాయి. తాజాగా తెలం గాణలో భారీ పెట్టుబడికి దిగ్గజ సంస్థ అమెజాన్ ముందుకొచ్చింది. దావోస్‌లో అమెజాన్ వెబ్‌స ర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైకేల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రూ.60వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమె జాన్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు తెలం గాణ ప్రభుత్వంతో ఒప్పందం జరిగింది. ఈ పెట్టుబడితో రాష్ట్రంలో డేటా సెంటర్లను అమె జాన్ విస్తరించనుంది. వీటికి అవసరమైన




భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. మరోవైపు ఇన్ఫోసిస్ సీఎఫ్‌వో సంగ్రాజ్‌తో తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు భేటీ అయ్యారు. పోచారంలో ఐటీ క్యాంపస్ విస్తరణకు ఇన్ఫోసిస్ అంగీకారం తెలిపింది. రూ.750కోట్లతో మొదటి దశ విస్తరణ చేపడతామని ఆ సంస్థ తెలిపింది.

### క్యాంపస్‌ను విస్తరించనున్న దిగ్గజ

## ఐటీ సంస్థ ఇన్ఫోసిస్


### అదనంగా 17వేల ఉద్యోగులు - ఫస్ట్ ఫేజ్‌లో రూ. 750 కోట్లతో ఐటీ భవనాలు



**హైదరాబాద్,జనవరి23:**ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ హైద రాబాద్‌లో తమ క్యాంపస్‌ను విస్తరించ నుంది. పోచారంలో ఉన్న ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో అద నంగా 17 వేల ఉద్యోగాలు కల్పించను న్నట్లు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందుకు అనుగుణంగా అక్కడున్న సదుపాయాలు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసు కుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ఇన్ఫోసిస్ సీఎఫ్‌ఓ జయేష్ సంగ్రాజ్‌తో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. అనంతరం ప్రకటన విడుదల చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా ఫస్ట్ ఫేజ్‌లో ఇన్ఫోసిస్ సంస్థ రూ.750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం చేపడు తుంది. వచ్చే రెండు, మూడేళ్లలో ఈ నిర్మాణం పూర్తవుతుంది. ఈ కొత్త సెంటర్ రాష్ట్రంలో అభివృద్ధి చెందు తున్న ఐటీ పర్యావరణ వ్యవస్థకు గణనీయంగా దోహదపడుతుంది. దేశంలో ప్రముఖ ఐటీ గమ్యస్థానంగా తెలంగాణ ప్రతిష్టను మరింత పెంచుతుంది. ఇప్పటికే ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లో దాదాపు 35,000 మంది ఉద్యోగులున్నారు.

### వృద్ధాప్య పెన్షన్లు

## ఆపడం సరికాదు



### : హరీశ్‌రావు

**హైదరాబాద్,జనవరి23:** వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదని మాజీ మంత్రి తన్నీ రు హరీశ్‌రావు పేర్కొన్నారు. పెన్షన్లలో కోతలు విధించడమంటే.. వారి నోటికాడి బుక్క ను లాగేసుకోవడమే అని ఆగ్రహం వ్యక్తం చేశా రు. మం చిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీలో కొడుకు ఇంటి పన్ను కట్ట లేదని తల్లి వృద్ధాప్య పెన్షన్‌లో కోత విధించిన ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. కొడుకు ఇంటి పన్ను కట్టకుంటే, తల్లికి వచ్చే వృద్ధాప్య పింఛన్ ఆపడం అన్యాయం, అమానుషం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, అధికారుల తీరు కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయి.

## పెద్దపులి దాడిలో ఆవు దూడ మృతి




**కొడిమ్యాల:జనవరి23(తెలుగు వెలుగు).** కొడిమ్యాల మండలం కొండాపురం గ్రామ శివారులో కోమటిగుట్ట స్మశాన వాటిక ప్రాంతంలో గురువారం ఉదయం గుండు బాబు తండ్రి రాజయ్య అనే రైతు తన వ్యవసాయ పొలంలో రోజు లాగానే నిన్న రాత్రి పశువులను కట్టేశాడు గురువారం రోజున బాబు ఉదయం పశువుల పాకలోకి వెళ్లి చూడగా ఆవు కనిపించకపోవడంతో పొలం చుట్టూ తిరిగి చూడగా చెట్ల పొదల్లో పెద్ద పెద్ద గోర్ల గాయాలతో పెద్ద పెద్ద దంతాల గాయాలతో చనిపోయి ఉన్న ఆవును చూసి ఒక్కసారిగా చెల్లించిపోయి ఇది పెద్దపులి గాయాలని అనుమాన పడుతూ యజమాని బాబు తన 40 వేల విలువ గల ఆవు దూడ అలా చనిపోయి కనిపించగా తీవ్రమైన బాధతోకూమిలిపోతున్నాడు,బీద పరిస్థితిలో ఉన్నాను నాకు నలుగురు ఆడపిల్లలను వ్యవసాయ ఆధారంగా పోషించుకుంటూ జీవనోపాధిగడుపుతున్నాను సంబంధిత ప్రభుత్వ అధికారులు పరిశీలించి నాకు న్యాయం చెయ్యాలి కోరాడు.కొడిమ్యాల ఫారెస్ట్ అధికారులు వచ్చి పరిశీలన లో సిసి కెమెరా అమర్చి పెద్దపులి అని నిర్ధారించిన ఫారెస్ట్ అధికారులు.

## మంచినీటి ట్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో** పెదపూడి మండలం పుట్టకొండ గరువులో జలజీవన్ మిషన్ నిధులు రూ.34.71 లక్షల వ్యయంతో నిర్మించిన మంచినీటి ట్యాంక్ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం గురువారం గంగ్రేడు సెంటర్లో గొల్లల మామిడాడ నారాయణమూర్తి ఆలయానికి సంబంధించిన భూమిలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం క్లబ్లో మెంబర్షిప్ ఇవ్వాల్సిందే..!

**- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం డిమాండ్**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 23(తెలుగు వెలుగు):** కేవలం పెద్ద వర్గానికే కాకుండా పేద మధ్యతరగతి వర్గానికి కూడా కొత్తగూడెం క్లబ్బులో మెంబర్షిప్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం గురువారం విడుదలచేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. మెంబర్షిప్ ఇచ్చే సందర్భంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన నాయకులను కలుపుకోవాలని పేర్కొంది. ఎస్టీ నుంచి సాంబశివ నాయక్ ఎస్సీ నుంచి కోట శివశంకర్ బీసీ నుంచి అనుదీప్ మైనార్టీ నుంచి మహమ్మద్ జలాల్ పేర్లను పరిగణలోకి తీసుకొని మెంబర్షిప్ ఇవ్వాలని విద్యార్థి సంఘం విజ్ఞప్తి చేసింది. మెంబర్షిప్ ఇచ్చి శుక్రవారం జరిగే జనరల్ బాడీ మీటింగ్ లో పైన పేర్కొన్న వారిని పాల్గొనే విధంగా చూడాలనిఆర్డిఓ డిఎస్పికి సంఘం విజ్ఞప్తి చేసింది.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో ఎన్ క్యూఏఎస్ పనులు పరిశీలించిన జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్




**కొడిమ్యాల:జనవరి23(తెలుగు వెలుగు).** నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ స్టాండర్డ్స్ (ఎన్ క్యూఏఎస్) జాతీయ కార్యక్రమ అసెస్మెంట్ బృందం శుక్రవారం కొడిమ్యాల మండలంలోని పూడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని తనిఖీ చేశారు, రికార్డులు,రిజిస్టర్లను పరిశీలించారు.గర్భవతుల నమోదు,చిన్న పిల్లల టీకాల నమోదు,ఎన్ సిడి పేషంట్స్ నమోదు,ఫార్మసీ మరియు ల్యాబ్ లో నిర్వహించే పరీక్షలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. వైద్య సిబ్బంది అందరికీ ఎన్ క్యూఏ ఎస్ కార్యక్రమ నిర్వహణ గురించి పూర్తి అవగాహన కల్పించారు.రేపు జరిగే కార్యక్రమానికి అందరూ సిద్ధంగా ఉండాలని,ఎన్ క్యూఏఎస్ బృందం అడిగే ప్రశ్నలన్నింటికీ సమాధానాలు ఇచ్చి,ఎన్ క్యూఏ ఎస్ లో విజయం సాధించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తో పాటు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మరియు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ పరమేశ్వరి,డాక్టర్ నరేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్,ఎన్ క్యూఏఎస్ జిల్లా మేనేజర్ నాగరాజు,సూపర్వైజర్ అలివేలు,ఎంఎల్ హెచ్ పి ఉదయ్,దివ్య,హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్,ఏ ఎన్ ఎం లు రాజేశ్వరి,రబియా,సంధ్య,నవ్య మరియు ఆశాలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు నల్లమిల్లి శంకుస్థాపన



**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం పైన లో రూ.1.80 లక్షలతో నిర్మించే గోకులం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. గురువా రం పైన గ్రామం నుండి చింతపల్లి లాకుల వరకు ఎం జి ఎన్ ఆర్ జి ఈ ఎస్ నిధులు రూ.60 లక్షలతో నిర్మించే బిటి రోడ్డుకు ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గొల్లల మామిడాడ పరిధిలో మెయిన్ రోడ్డు డీఎంఎఫ్ నిధులు రూ. 90 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో ఏరియా ముందంజ

- 110 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి
- సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యసాధన
- సంక్షేమానికి సదుపాయాలకు పెద్దపీట
- విలేకర్ల సమావేశంలో జిఎం శాలెం రాజు




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 23(తెలుగు వెలుగు): బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో సింగరేణి కొత్తగూడెం ఏరియా ఎప్పుడూ ముందంజలో ఉంటుందని ఏరియా జిఎం శాలెం రాజు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా కు 2024 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2025 జనవరి 22వ తేదీ వరకు 112.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని నిర్దేశించడం జరిగిందని అయితే ఇప్పటివరకు ఏరియాలో 110.19 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని వెలికి తీయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గురువారం ఏరియా జిఎం కార్యాలయంలోనీ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిఎం శాలెం రాజు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. పివికే 5 గనికి ఇప్పటివరకు 2.83 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిర్దేశించగా 1.22 లక్షల టన్నుల ఉత్పత్తిని వెలికి తీయడం జరిగిందన్నారు. అదేవిధంగా సత్తుపల్లి జేవిఆర్ ఓసి-2కి 89.50 లక్షలు టన్నుల బొగ్గు ఉత్పత్తి నిర్దేశించగా 85.96 లక్షల టన్నుల ఉత్పత్తిని వెలికితీయడం జరిగిందన్నారు.. అదేవిధంగా కిష్టారం ఓపెన్ కాస్ట్ కు 19.22 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిర్దేశించగా 23.01 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామన్నారు. ఇంకా సాధించాల్సిన ఉత్పత్తి లక్ష్యాన్ని సమిష్టి కృషితో సాధించాలని ఈ సందర్భంగా కార్మికులు అధికారులు కార్మిక సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ వ్యాప్తంగా అన్ని ఏరియాలకంటే కొత్తగూడెం ఏరియాకే అధిక ఉత్పత్తిని నిర్దేశించడం జరిగిందని ప్రతి సంవత్సరం సంస్థ నిర్దేశించిన లక్ష్యం కంటే అధిక ఉత్పత్తిని వెలికి తీసి కొత్తగూడెం ఏరియాను మొదటి స్థానంలో కార్మికులు నిలుపుతున్నారని అభినందించారు. ఈ ఉత్పత్తి లక్ష్యాన్ని సైతం సాధించి ఏరియాను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమంతో పాటు కార్మిక కుటుంబాలకు ఏర్పాటు చేయాల్సిన మౌలిక సదుపాయాల ఏర్పాటుపై ఎప్పుడు ప్రత్యేక దృష్టిని పెడుతుందని కార్మికులు కార్మిక కుటుంబాలు కార్మిక వాడల అభివృద్దే తమ ధ్యేయం అన్నారు. ఏరియాలోని రుద్రంపూర్ తో పాటు రామవరం తదితర ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. రామవరంలోని కమ్యూనిటీ హాల్ ను అధునాతన హంగులతో రూపుదిద్దామన్నారు. కార్మికుల కోరిక మేరకు ఏసీ సౌకర్యాన్ని సైతం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రామవరంలోని చేమన్ అభివృద్ధితోపాటు రుద్రంపూర్ గ్రౌండ్ లో గడ్డిని వేస్తూ అందంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఎకో పార్కును గతంలో ప్రారంభించడం జరిగిందని ఇప్పుడు ప్రగతి వనాన్ని సైతం సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ ఓ టు జిఎం జివి.కోటిరెడ్డి, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ టి.రమణరావు, ఏజీఎం (సివిల్), సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం(ఫైనాన్స్) కే.లత, డీజీఎం (పర్సనల్) బి.శివకేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఏరియా సెక్యూరిటీ అధికారి వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్పోర్ట్ తో భద్రాద్రి జిల్లా అభివృద్ధి

**- ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి - కొత్తగూడెంలో ఎయిర్పోర్ట్ స్థల పరిశీలన**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 23(తెలుగు వెలుగు):** కొత్తగూడెం నియోజకవర్గానికి విమానాశ్రయం అవసరమని గత పాలకులు నేటి పాలకులు కేంద్రానికి పలుమార్లు విన్నవించిన విషయం అందరికీ తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావులు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, విమానాశ్రయ శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి పలుమార్లు వినతి పత్రాలు అందించడం జరిగింది. దీంతో ఎయిర్పోర్ట్ అథారిటీ బృందం కొత్తగూడెంలో పర్యటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు గురువారం కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరం గరీబుపేట రుద్రంపూర్ తదితర ప్రాంతాల్లో ఏర్పోర్ట్ అథారిటీ బృందం విస్తృతంగా పర్యటించింది. ఈ పర్యటనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ కొత్తగూడానికి ఎయిర్పోర్ట్ వస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. భద్రాద్రి జిల్లా గిరిజన జిల్లా కాబట్టి అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ జిల్లాలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని దీనిని దృష్టిలో పెట్టుకొని విమానాశ్రయం కావాలని కేంద్రాన్ని అడగడం జరిగిందన్నారు. విమానాశ్రయం ఏర్పాటుకు 900 పైగా ఎకరాల భూమి అవసరం ఉంటుందని పేర్కొన్నారు. ఈ భూమిని గుర్తించేందుకే ఎయిర్పోర్ట్ బృందం పర్యటించిందని తెలిపారు. పర్యటన వివరాలు బృందం కేంద్రానికి వివరిస్తుందని చెప్పారు. ఎయిర్పోర్టు పనులు కూడా సకాలంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎయిర్ పోర్ట్ రాకతో కొత్తగూడెం నియోజకవర్గం రూపురేఖలు మారిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ చెందిన ప్రభుత్వ అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# విమానయాన బృందం పర్యటన శుభపరిణామం

**- సానుకూల నివేదిక అందిస్తారని ఆశిస్తున్నా**
**- విమానాశ్రయం ఏర్పాటుకు గరీబీపేట ప్రాంతం అనుకూలం**
**- రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రత్యేక దృష్టి సారించాలి**
**- విమానాశ్రయం అధ్యయన బృందంతో భేటీ అయిన ఎమ్మెల్యే కూనంనేని**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 23(తెలుగు వెలుగు):** కొత్తగూడెం ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు కావాల్సిన పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు పౌర విమానయాన ప్రతినిధులు కొత్తగూడెంలో పర్యటించడం శుభ పరిణామని బృందం పర్యటనతో విమానాశ్రయం ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైనట్లేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గరీబ్ పేట ప్రాంతాల్లో అధ్యయన బృందంతో గురువారం భేటీ అయిన కూనంనేని ఇక్కడి పరిస్థితులను విమానాశ్రయం ఏర్పాటు ఆవశ్యకతను బృందానికి వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ రామవరం-గరీబ్ పేట ప్రాంతంలో ఉన్న స్థలాన్ని బృందం పరిశీలించిందని సానుకూలమైన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందిస్తారని ఆశిస్తున్నానన్నారు. స్థల సేకరణపై ఎలాంటి వివాదాలు ఉండబోవని ఈ ప్రాంత ప్రజలు విమానాశ్రయం ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నారన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న కొత్తగూడెంకు విమానాశ్రయం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని సమీపంలోని రాష్ట్రాలకు కూడా కొత్తగూడెం విమానాశ్రయం అనుకూలంగా ఉంటుందని తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం ప్రాంతమే కాకుండా భద్రాద్రి జిల్లా సమగ్రంగా అభివృద్ధి సాదిస్తుందని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు వున్నారు.

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 22** నారాయణఖేడ్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ పంచాయతీలో ఈరోజు ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్నా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పథకము పేదవాళ్లకు అందె విధంగా మన ప్రజా ప్రభుత్వం మరియు నేను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు మరియు గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు. మా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతుంది అని అన్నారు ఈ పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నామని ఎమ్మెల్యే గారు అన్నారు గ్రామాలలో ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుకొని రావాలని ప్రజలను కోరుతున్నాం అని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ఏమ్మార్వో ఎంపీడీఓ గ్రామ అధికారులు మరియు రమేష్ చౌహాన్,పండరి రెడ్డి,మాణిక్యం, మాజీ ఎంపీటీసీలు, గిరిధర్ చౌహాన్,శివ రెడ్డి, నగాభూషణ్ రెడ్డి, ఈ,సాయి రెడ్డి, ముంగే,సుఖేందర్ రెడ్డి ముంగె నారాయణ రెడ్డి, కే . అంజి రెడ్డి, వాగ్గు హన్మంతు, బక్క రెడ్డి,మోహన్ రెడ్డి, ఈ,సంగా రెడ్డి, గడ్డం లక్ష్మణ్, బెగారి ఎవన్,కొండ,మాణిక్యం,కే రాములు మరియు పి.నాగి రెడ్డి ఈ, శంకర్ రెడ్డి, ఈ శివ రెడ్డి,కే నాగేష్,రాజు, మల్లేష్,ఉప్పరి శీను,ప్రకాష్, సంగాన్న,నర్సింలు,తదితర యువ నాయకులు అనంతసాగర్ గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం,
జనవరి 24, 2025


# భవితాలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** స్థానిక సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో ఈరోజు భారత స్వతంత్ర సమరయోధుడు అజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు నివాళు లర్పించారు బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పద్ధతిలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ప్రిన్సిపాల్ బాలరాజు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి రాజు అధ్యాపకులు మల్లేశం నీలోత్పల్ రెడ్డి సుజాత సంతోషి మంజుల రెడ్డి లలిత పావని మొదలగువారు పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం


## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 22** నారాయణఖేడ్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ పంచాయతీలో ఈరోజు ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్నా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పథకము పేదవాళ్లకు అందె విధంగా మన ప్రజా ప్రభుత్వం మరియు నేను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు మరియు గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు. మా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతుంది అని అన్నారు ఈ పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నామని ఎమ్మెల్యే గారు అన్నారు గ్రామాలలో ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుకొని రావాలని ప్రజలనుకోరుతున్నాం అని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ఏమ్మర్వో ఎంపీడీఓ గ్రామ అధికారులు మరియు రమేష్ చౌహాన్,పండరి రెడ్డి,మాణిక్యం, మాజీ ఎంపీటీసీలు, గిరిధర్ చౌహాన్,శివ రెడ్డి, నగాభూషణ్ రెడ్డి, ఈ,సాయి రెడ్డి, ముంగే,సుఖేందర్ రెడ్డి ముంగె నారాయణ రెడ్డి, కే . అంజి రెడ్డి, వాగ్గు హన్మంతు, బక్క రెడ్డి,మోహన్ రెడ్డి, ఈ,సంగా రెడ్డి, గడ్డం లక్ష్మణ్, బెగారి ఎవన్,కొండ,మాణిక్యం,కే రాములు మరియు పి.నాగి రెడ్డి ఈ, శంకర్ రెడ్డి, ఈ శివ రెడ్డి,కే నాగేష్,రాజు, మల్లేష్,ఉప్పరి శీను,ప్రకాష్, సంగాన్న,నర్సింలు,తదితర యువ నాయకులు అనంతసాగర్ గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని ధీరవచనాలు యువతకు ఆదర్శం

## : స్వామి వివేకానంద పరిజ్ఞేయానందజీ మహారాజ్






**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో** భారతదేశము యొక్క ఆదర్శాలు త్యాగం, సేవ అనే వివేకానందుని ధీరవచనాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ అన్నారు. గురువారం అనపర్తి మండలం దుప్పలపూడి ఆర్ వి ఆర్ కన్వెన్షన్ హాల్లో అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక వివేకానంద సెంటర్లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ,పలువురు ప్రముఖులు వివేకానందుని విగ్రహానికి పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు. సమితి అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత 23 ఏళ్ళుగా సమాజానికి సమితి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మరో ముఖ్య అతిథి వివి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని తన సందేశాల ద్వారా ప్రభావితం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. రాధా మనోహర్ దాస్ ప్రభూజీ మాట్లాడుతూ మాతృభాషణ పరిరక్షించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం శాసనసభ పూర్వపు ఉపసభాపతి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు సి ఎస్ రంగరాజన్, ఏపీ నీటిపారుదల శాఖ సలహాదారు, బ్యారేజీ నిపుణులు నాగినేని కన్నయ్య నాయుడుకు స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారాలు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రాధా మనోహర్ దాస్ ప్రభూజీ కి స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు (ఒక్కొక్కరికి రూ. 25 వేల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం)స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, మేడపాటి రామలింగారెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యులు దుర్గాప్రసాద్, తాడి చంద్రశేఖర్ రెడ్డి, సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పదేళ్లు పడుకుని ఇప్పుడు విమర్శలా

## బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల

**యాదగిరిగుట్టజనవరి 23:** తెలంగాణ రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని చూస్తుంటే బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. గతంలో ఒక్క కార్డు కూడా ఇవ్వలేని వారు ఇవ్వాళ ప్రజల పేరుతో మొసలి కన్నీరు కారుస్తున్నారని, పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డుతగులుతున్నారని మంత్రి ఘాటుగా స్పందించారు. దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారని తుమ్మల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంస పాలనకు గురైన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. అందుకే తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీ చేసినట్లు చెప్పుకొచ్చారు.

# గ్రామంలో ప్రజా పాలన సభకు ప్రజల నుండి మంచి స్పందన



వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం ప్రతినిధి జనవరి : 23 తెలుగు వెలుగు: బంట్వారం ప్రభుత్వ పథకాలన్నీ గ్రామ ప్రజలకు అందే విధంగా చూస్తామని మండల ఎంపీడీవో రాములు అన్నారు,గురువారం రోజు బంట్వారం మండల గ్రామంలో ప్రజాపాలన సభలో పాల్గొన్న మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు,గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు కరెంటు బిల్లు మాఫీ,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేశామని అదేవిధంగా రెండవ సంవత్సరం ప్రారంభంలోనే మరో నాలుగు నూతన సంక్షేమ పథకాల అమలుకు కార్యచరణ చేపట్టమని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మార్గదర్శకాలు ప్రకారం వ్యవసాయ భూమిలేని కుటుంబాలను గుర్తించామని వీరికి సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడుతలలో వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని దీనికి సంబంధించిన జాబితా గ్రామాలలో ప్రదర్శిస్తామని ,ఏదైనా అభ్యంతరాలు ఉన్నా , ఇంకా ఎవరైన అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని.. అధికారులతో మాట్లాడి వాటిని కూడా పరిశీలించి అమలు చేసే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు...

ఈ కార్యక్రమంలో ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, అడిషనల్ కలెక్టర్ సుధీర్ ,మర్పల్లి మార్కెట్ డైరెక్టర్ యాదగిరి,మాజీ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, కమిటీ సభ్యుడు దోరేటి సుధాకర్, గ్రామ కార్యదర్శి గోపాల్, మాజీ ఎంపిటిసి పద్మా వెంకటేశం, ,గ్రామ సీనియర్ నాయకులు, సిద్ధిరాములు,విద్యాసాగర్, సుర్నంపల్లి నర్సింలు, ఆశప్ప, మోసప్ప,రవీందర్,కావాలి శ్రీకాంత్,హరీశ్వర్ రెడ్డి,ఏపీఓ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్,గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు


# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవం



సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల భవిత సెంటర్ నందు ( తహసిల్దార్ కార్యాలయము సమీపమున) ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పుష్పంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం విద్యార్థిని, విద్యార్థులకు నాటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, రబ్బర్ లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ " మన భారతదేశ చరిత్ర పుటలలో కీర్తి కిరీటాలుగా నిలిచి పోయిన కొద్ది మంది నేతలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రముఖుడు. ఆయన 1897 సంవత్సరములో జనవరి 23వ తేదీన ఒరిస్సాలోని కటక్ పట్టణంలో ఒక సంపన్న కుటుంబంలో జన్మించాడు. నేతాజీ చురుకైన, తెలివైన విద్యార్థి. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం లో ఐ సి ఎస్ 4వ స్థానంలో ఉత్తీర్ణుడయ్యాడు. బ్రిటీష్ ప్రభుత్వంలో వారి అదుపాజ్ఞలలో పనిచేయటం ఇష్టం లేక లండన్ లో ఐ సి ఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి స్వదేశానికి తిరిగివచ్చి గాంధీ నాయకత్వంలో స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసా వాదంతో స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే, బోసు మాత్రము సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను తరిమి కొట్ట వచ్చునని నమ్మి ఆచరణలో పెట్టినటపవంటి వాడు. భరతమాత దాస్య శృంఖలలో మ్రగ్గుతున్న భారతీయులకు అభయహస్తం అందించి నూతన ఉత్తేజాన్ని నింపి జాతీయ ఉద్యమం వైపు ప్రజలను ఆకర్షితులను చేసి బ్రిటిష్ వారికి సింహ స్వప్నం అయినారు. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో గాంధీజీ నేతాజీ ని కలకత్తా నగరానికి పంపడం జరిగింది. అక్కడ దేశబంధు చిత్తరంజన్ దాస్ తో కలిసి స్వాతంత్ర్య సంగ్రామంలో చురుకైన పాత్ర పోషించడం జరిగింది. ఆయన జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం జరిగింది. రెండు పర్యాయాలు ఏఐసీసీ ప్రెసిడెంట్ గా ఎన్నుకోబడ్డారు. ఆయన స్వాతంత్రోద్యమంలో 11 సార్లు జైలుశిక్ష అనుభవించారు. కలకత్తా నగర సీఈఓ గా, మేయరుగా, పత్రికా సంపాదకులుగా పనిచేయడం జరిగింది. 'నాకు రక్తం ఇవ్వండి - నేను స్వాతంత్ర్యం ఇస్తాను' అని నినదించి ప్రజలలో జాతీయవాదం పెంపొందించారు. ఆయన గాంధీ సిద్ధాంతాలతో విభేదించి 'ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్' అనే రాజకీయ పార్టీని స్థాపించడం జరిగింది. 'ఆజాద్ హింద్ ఫౌజు'ను స్థాపించి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేయడం జరిగింది. ఈ ఆజాద్ హింద్ ఫౌజును అగ్ర రాజ్యాలైన జర్మనీ, జపాన్, ఇటలీ, క్రొయేషియా, థాయిలాండ్, బర్మా, రష్యా మొదలైన దేశాలు గుర్తించడం జరిగింది. 1945 ఆగష్టు 18న తైవాన్ మీదుగా టోక్యోకు ప్రయాణిస్తుండగా విమాన ప్రమాదంలో ఆయన పరమపదించారు. ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడు. దేశభక్తి పరాయణుడు. గొప్ప జాతీయవాది. జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ. జై హింద్ నినాదాన్ని అందించినవాడు. నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజంలో జరుగుతున్నటువంటి అవినీతి, అన్యాయాలు, అక్రమాలు, దురాచారాలు, అసాంఘిక కార్యకలాపాలకు వ్యతిరేకంగా పోరాడాలి"లి అని కోరారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ అధ్యాపకురాళ్ళు వెంకటరమణమ్మ, అబీదా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీమతి ఉమా చంద్రశేఖర్, శ్రీమతి వాణి సాంబశివరావు, పాలం శ్రీను, కృష్ణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి అందరూ సమానమే..

## అర్హత ఉన్న ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు జగదీశ్వర్ గౌడ్





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి లోని మాదాపూర్ వార్డ్ కార్యాలయంలో అధికారుల అధ్యక్షతన మన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అభివృద్ధి పథకాలు - ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అమలు లబ్దిదారుల ఎంపిక కొరకు 21.01.2025 నుంచి 24.01.2025 వరకు ఏర్పాటు చేయనున్న ఇందిరమ్మ సభను పరిశీలించారు. ప్రతి ఒక్క లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వితీయగం చేసుకోవాలని సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఈ సంధర్బంగా ఆయన ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు, అధికారులు చూపిస్తున్న చొరవను అడిగి తెలుసుకున్నారు.. అధికారులు ప్రజలకు అర్ధం అయ్యేలా తగు చర్యలు తీసుకుంటూ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా దరఖాస్తుల స్వీకరణ చేయాలసిందిగా సూచించారు.. ప్రజలు ఎలాంటి అధైర్యం లేకుండా వారికి ఉన్న సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాల్సిందిగా కోరారు.. ఈ కార్యక్రమం గురించి అవగాహన లేని స్థానికులకు, తెలిసినవారు వెళ్లి వారికి తెలియజేసి, అర్హులైన లబ్ధిదారులను ఎంచుకునే క్రమంలో ప్రజలు కూడా తమ వంతు సాయం చేయాల్సిందుగా ఆయన కోరారు..మన వార్డ్ వద్దనే ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో పాల్గొని, దరఖాస్తులు ఇచ్చి లబ్దిదారులందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు...

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**70 లక్షల రూపాయల తో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు - మహిళా సంఘాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తాం**
**రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి మహబూబ్నగర్** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సద్దల గుండు, మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని వార్డు నెంబర్ 37 లో 70 లక్షలతో నిర్మించనున్న సి సి రోడ్లు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం శంకుస్థాపన చేసి, కాలనీలో నిర్మాణం చేసిన సిసి రోడ్ ను ఆయన ప్రారంభించారు. వార్డు లోని ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో నూతన షెడ్ నిర్మాణం చేపట్టేందుకు ముడా నిధులతో నిర్మాణం చేపట్టేందుకు ఎస్టిమేట్స్ చేయమని ఆయన అధికారులను ఆదేశించారు. వార్డు లో 5 లక్షల రూపాయలతో రేనోవేషన్ చేసిన మహిళా సంఘ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సద్దలగుండు లో జరిగిన ప్రజాపాలన వార్డు సభ లో ముఖ్య అతిథిగా పాల్గొని, వార్డు సభ ను ఆయన పరిశీలించారు, ప్రజలు చేత అయన స్వయంగా దరఖాస్తులు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని ఆయన విమర్శించారు. ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యల్ని తెలుసుకొని వారి సమస్యల్ని పరిష్కరించడం కోసం వార్డు సభ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లో కేవలం సంవత్సర కాలంలో 150 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు ఎక్కడైతే భవనాలు లేవో అక్కడ మేము నూతనంగా మహిళా సంఘాలకు భవనాలు కట్టిస్తామని ఆయన చెప్పారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామని , నాలుగు సంవత్సరాలుగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే నిరంతర ప్రక్రియ కొనసాగుతోంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్ స్వప్న లక్ష్మణ్ యాదవ్ డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నయీం , క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు శామ్యూల్ దాసరి, పులిజాల రవికిరణ్, శ్రీనివాస్, విజయ్ కుమార్, రాములు, కురుమూర్తి, బురాన్ వేంకటాచారి , మున్సిపల్ డిఇ నర్సింహా, ఎఇ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నేతల్లో మనోధైర్యం కలిగించిన లోకేష్

## : ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో** :జగన్మోహన్ రెడ్డి పరిపాలన అంతమొందించడంలో లోకేష్ అద్భుతమైన పాత్ర పోషించారని,యువగళం పాదయాత్ర ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయడమే కాకుండా కార్యకర్తల్లో మంత్రి లోకేష్ మనోధైర్యం కలిగించారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం అనపర్తి మండలం పొలమూరు శ్రీదేవి ఫంక్షన్ హాల్ లో విద్య,మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మనోజ్ రెడ్డితో పాటు పలువురు రక్తదానం చేశారు.దీనికి ముందు కూటమి నేతలు,తెలుగు మహిళల ఆధ్వర్యంలో మనోజ్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం రక్తదానం చేసిన పలువురికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నల్లమిల్లి మనోజ్ రెడ్డి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను) కర్రిశేషారత్నం,సూర్యకుమారి, కర్రి చిన్నారెడ్డి, తాడి గంగిరెడ్డి ఇంకా పెద్ద ఎత్తున ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు చిరస్మరణీయం

## విహెచ్ పి రాష్ట్ర సహా సంపర్క్ ప్రముఖ రామ్ రెడ్డి.





**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్** పెద్ద శంకరంపేట్.. స్వాతంత్ర సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు చిరస్మరణీయమని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహా సంపర్క ప్రముఖ రామ్ రెడ్డి అన్నారు.. గురువారం నేతాజీ జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేట్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పేటలోని నేతాజీ విగ్రహానికి మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. శిశు మందిర్ ప్రబంధకారిని సభ్యులు తదితరులు.. పూలమాలలు వేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామ ఉద్యమంలో దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయ్యాయన్నారు.. భారతదేశ స్వాతంత్రం కోసం నేతాజీ ఆజాద్ హిందూ ఫౌస్ సంస్థను ఏర్పాటు చేసి దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు.. ప్రస్తుత యువత విద్యార్థులు ఆయన సూచించిన మార్గంలో పయనించాలన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. శిశు మందిర్ ప్రబంధ గారిని సభ్యులు జంగం రాఘవులు.. బొడ్ల ప్రకాశం.. ప్రధానాచార్యులు వీరప్ప.. ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి.. సీతారామారావు.. రవి వర్మ.. బొగుడాల కృష్ణ.. విద్యార్థులు పాల్గొన్నారు..

ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేటలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పేట ఎస్ఐ శంకర్.. ఆర్ వి ఎస్ అధ్యక్షులు గంగారెడ్డి. గాండ్ల సంగమేశ్వర్. హరికిషన్.. నరసింహ చారి.. సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

# ఇష్టపడి చదవండి..లక్ష్యాన్ని సాధించండి..

**శంకర్పల్లి తెలుగు వెలుగు జనవరి 23** విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకంఫోన్లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండండి 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ఎగ్జామ్ ప్యాడ్స్, పరీక్ష సామాగ్రి పంపిణీ ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని,%దీ=ాం% రాష్ట్ర నాయకులు, న్యాయవాధీ,కోమటిరెడ్డి లక్ష్మీనరసింహ రెడ్డి పదవతరగతి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మహాలింగా పురం, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలోపదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి స్టడీ మెటీరియల్, పరీక్షా ప్యాడ్, పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో మొదటి స్థానం సంపాదించిన విద్యార్థికి ఇంటర్మీడియట్ చదువు తన సొంత ఖర్చుతో చదివిపిస్తారని హామీ ఇవ్వడం జరిగింది,పదవ తరగతి విద్యార్థులందరికీ సొంత ఖర్చుతో అత్యంత విలువైన సమాచారంతో కూడిన స్టడీ మెటీరియల్, పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులందరూ మొబైల్స్ ను దూరంగా ఉంచాలని, తల్లితండ్రులు సైతం ఎటువంటి పనులు చెప్పకుండా, పూర్తి సహకారం అందించాలని కోరారు. పదవ తరగతి ఫలితాల పైనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్న విషయాన్ని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర హరి ,లెక్చరర్ ఫోరం అధ్యక్షులు వక్త,తిరుపతి రెడ్డి ,ఉపాధ్యాయులు శఅంజయ్య , మాజీ ఎంపీటీసీ భవాని యాదగిరి , గొల్ల మల్లేశం సంజయ్ కుమార్ ఇంద్రసేనారెడ్డి రంజిత్ రెడ్డి శ్రావణ్ కుమార్ రెడ్డి,నరేష్ ,యూత్ సభ్యులు, పాఠశాల సిబ్బంది. పాల్గొన్నారు,ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.??

## పటాన్‌చెరు కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గపోరు.. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కార్యాలయంలో కుర్చీలు ధ్వంసం



**సంగారెడ్డి :** పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు తారాస్థాయికి చేరింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా కాటా శ్రీనివాస్ గౌడ్ వర్గంలోని ఒరిజినల్ కాంగ్రెస్ క్యాడర్ నిరసనకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొల్లారంలో పాత కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బూతులు తిట్టారని ఆరోపిస్తూ సేవ్ కాంగ్రెస్.. సేవ్ పటాన్‌చెరు స్లోగన్‌తో స్థానిక కార్యకర్తలు, నాయకులు రోడ్డెక్కారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఉన్న కుర్చీలను పగలకొట్టారు. పార్టీ మారి వచ్చిన గూడెం తన అనుచర వర్గం కాంగ్రెస్ నాయకులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. పాత, కొత్త నేతల పంచాయితీ సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేపట్టడంతో పటాన్‌చెరు చౌరస్తా వద్ద భారీగా పోలీసులను మోహరించారు.

## చిత్తశుద్ధి ఉంటే ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల కూల్చివేతను.. పాతబస్తీ నుంచి ప్రారంభించండి: ఎమ్మెల్యే దానం




**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఫుట్‌పాత్‌ల కూల్చివేతలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చివేతలపై అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పేద ప్రజల జీవనాధారాన్ని అధికారులు ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాలసీ ఉంటే పబ్లిక్ నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ప్రశ్నించారు. అధికారులు చేసే పనులతో తాము ప్రజల మధ్య తిరుగలేకపోతున్నామని చెప్పారు. అధికారులకు చిత్తశుద్ధి ఉంటే ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల కూల్చివేతను పాతబస్తీ నుంచి ప్రారంభించాలన్నారు. హైదరాబాద్ ఆదర్శ్‌నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే దానం నాగేందర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్లాడుతూ.. మాదాపూర్‌లో కుమారీ అంటీకి ఇచ్చిన మినహాఇంపును అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. చింతల్‌బస్తీలో ట్రాఫిక్ పోలీస్–జీహెచ్ఎంసీ సంయుక్తంగా రోప్ కింద రోడ్డు ఆక్రమించి చేపట్టిన వందకుపైగా నిర్మాణాలను బుధవారం కూల్చివేశారు. ఇండ్లు కోల్పోయిన వారంతా రోజువారీగా పొట్టపోసుకునే చిరు వ్యాపారులే. దీంతో అక్కడకు వచ్చిన దానం నాగేందర్ ఒకింత ఆవేశానికి గురయ్యారు. స్థానిక ఎమ్మెల్యే నోటీసులో లేకుండా కూల్చివేతలు ఎలా చేపడతారు? ఆపకపోతే ఇక్కడే బైఠాయిస్తా.. ఎమ్మెల్యే పదవి పోయినా సరే జేసీబీకి అడ్డంగా కూర్చుంటానని హెచ్చరించారు. 'దావోస్‌లో ఉన్న సీఎం వచ్చే వరకు రెండ్రోజులు ఆగండి.. ప్రజలకు నేను కదా సమాధానం చెప్పుకోవాల్సింది.. కూల్చివేస్తే బాగుండదు..' అంటూ ఘాటుగా మాట్లాడారు. కానీ ఇదంతా పది నిమిషాల్లో ముగిసింది. అధికారులు మాత్రం క్షణం పాటు కూడా కూల్చివేతలు నిలిపివేయలేదు. గత 40 ఏండ్లుగా ఇక్కడే ఉంటూ బతుకుదెరువు సాగిస్తున్న తమ షాపులను తొలగిస్తే రోడ్డునపడుతామంటూ స్థానికులు రోదించినా.. అధికారులు కూల్చివేతలను ఆపలేదు.

## ఏపీ హైకోర్టులో 30కు చేరిన న్యాయమూర్తుల సంఖ్య



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరిగింది. తాజాగా మరో ఇద్దరు న్యాయమూర్తులను నియమి ంచడంతో ఆ సంఖ్య 28 నుంచి 30కు చేరుకుంది. రాష్ట్ర హైకోర్టు అదనపు న్యాయ మూర్తులుగా అవధానం హరిహరనాథ శర్మ, డాక్టర్ యడవల్లి లక్ష్మణరావునునియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది మూర్ము ఆమోద ముద్ర వేశారు. ఈ ఇద్దరు శుక్రవారం అదనపు న్యాయమూర్తులుగా ప్రమాణం చేసే అవకాశంముంది. రాష్ట్ర హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తులకు గాను ప్రస్తుతం 28 మంది పనిచేస్తున్నారు. ఇద్దరి నియమకంతో ఆ సంఖ్య 30కు చేరుకోగా మరో 7 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. . వీరు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రెండేళ్ల పాటు అదనపు న్యాయ మూర్తులుగా , ఆతరువాత శాశ్వత న్యాయమూర్తులుగా నియమితులవుతారు.
న్యాయాధికారుల కో టా నుంచి వీరి పేర్లను సుప్రీంకోర్టు సీజే నేతృత్వంలోని కొలీజియం సిఫారస్ చేస్తూ ఈనెల 11న తీర్మానం చేసింది.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా సహకరించాలి : ఎమ్మెల్యే తలసాని



**హైదరాబాద్ :** నగరంలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కల్పిస్తే చర్యలు తప్పవని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మోండా మార్కెట్, రాంగోపాల్ పేట, బేగంపేట డివిజన్‌లో పర్యటించారు. ఫుట్ పాత్ వ్యాపారులతో సమావేశమై పలు పూసూనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అధికారులు నిర్దేశించిన స్థలాల్లోనే వ్యాపారాలు జరుపుకోవాలన్నారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్‌కు, ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తే అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఫుట్ పాత్ వ్యాపారులు అధికారులకు సహకరించాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## మాకు నచ్చినోళ్లకే ఇస్తం.. తాగి ఓట్లేసిన మీకివ్వం.. గ్రామస్తులపై కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యం



**యాదాద్రి భువనగిరి :** ప్రభుత్వ పథకాల అమలు కోసం చేపట్టిన గ్రామసభలు రసాభాసాగా మారుతున్నాయి. పేరుకే గ్రామసభులు నిర్వహిస్తున్నా పెత్తనం అంతా కాంగ్రెస్ నాయకులదేనని ప్రజలు వాపోతున్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లా మల్లాపురం గ్రామంలో గ్రామసభ ఉద్రిక్తతకు దారి తీసింది. అర్హులైన లబ్ధిదారుల పేర్లను ప్రకటించే క్రమంలో గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ క్రమంలో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మంగ సత్యనారాయణతో పాటు ఇతరులు జోక్యం చేసుకొని ఇష్టారాజ్యంగా మాట్లాడారు. తాగి పైసలు తీసుకొని ఓట్లేసిన మీకు ఎందుకు ఇవ్వాలని మండిపడ్డారు. మా ఇష్టం ఉన్న వాళ్లకు ఇండ్లు ఇస్తామని, ఏం చేసుకుంటారో చేసుకోండని వాగ్వాదానికి దిగారు. రైతు కూలీలకు ఏడాదికి రూ. 12,000 నగదు పథకం భూమి ఉన్న వారికి రావడం పై గ్రామస్తులు వ్యతిరేకించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ కర్ర వెంకటయ్య జోక్యం చేసుకొని ప్రజాపాలన అంటే ఇదేనా? అంటూ కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చేయాల్సిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. గ్రామాలలో గ్రామసభలను రైతులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధమైనట్టు ఆయన స్పష్టం చేశారు.

# మార్కెట్లోకి సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25.. ధర, ఫీచర్లు ఇవే




**హైదరాబాద్:** దక్షిణ కొరియా స్మార్ట్‌ఫోన్ తయారీ దిగ్గజం సామ్‌సంగ్.. తమ పాపులర్ బ్రాండ్ గెలాక్సీ సిరీస్‌లో ఎస్25 మోడళ్లను ఆవిష్కరించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో బుధవారం రాత్రి వీటిని మార్కెట్‌లోకి లాంఛ్ చేసింది. ఎస్25, ఎస్25 ప్లస్, ఎస్25 అల్ట్రా పేరిట ఈ ఫోన్లను పరిచయం చేసింది. మరిన్ని ఆధునిక ఫీచర్లతో వచ్చిన ఈ కొత్త సిరీస్ ఫోన్ల ధర, ఫీచర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.
ఎస్25, ఎస్ 25ం ఫోన్ల ధర, ఇతర వివరాలు..సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25, ఎస్ 25ం ఫోన్లు 12జీబీ ర్యామ్ం256జీబీ స్టోరేజ్, 12 వేరియెంట్లలో అందుబాటులోకి రానున్నాయి. ఈ ఫోన్లు ఐస్‌బ్లూ, మింట్, సిల్వర్ షాడో కలర్స్‌లో లభించనున్నాయి. ఎస్ 25లో 6.2 అంగుళాల ఫుల్‌హెచ్‌డీ డైనమిక్ అమోలోడ్ డిస్‌ప్లే, 120 రిఫ్రెష్ రేట్, 2,600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉన్నాయి. ఇక ఎస్ 25ంలో 6.7 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. ఈ రెండు ఫోన్లు స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్ యూఐ 7పై పనిచేస్తాయి. 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 12 ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, 10 ఎంపీ టెలిఫొటో కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 12 ఎంపీ కెమెరా ఉంటుంది. ఇక ఎస్ 25 ఫోన్లో 25 వాట్స్‌కి సపోర్ట్ చేసే 4000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. అదేవిధంగా ఎస్ 25ంలో 45 వాట్స్‌కు సపోర్ట్ చేసే 4,900 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఈ రెండు ఫోన్లు వైర్‌లెస్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తాయి. ఏడేళ్ల వరకూ సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇచ్చారు. ధర విషయానికొస్తే.. భారత్‌లో ఎస్ 25 ఫోన్ల ప్రారంభ ధర రూ.80,999గా ఉంది. ఎస్ 25ం బేసిక్ మోడల్ ధర రూ.99,999 నుంచి ప్రారంభమవుతుంది. ఇక ఈ ఫోన్లు ఫిబ్రవరి 7 నుంచి అందుబాటులో ఉండనున్నట్లు కంపెనీ ప్రకటించింది.ఎస్ 25 అల్ట్రా ఫోన్ల ధర, ఇతర వివరాలు..ఎస్ 25 అల్ట్రామూడు వేరియంట్లలో లభించనుంది. 12జీబీ ర్యామ్ ం 256జీబీ స్టోరేజ్, 12జీబీ ర్యామ్ 51జీబీ స్టోరేజ్, 12 ర్యామ్ ం 1టీబీ స్టోరేజ్‌తో ఈ ఫోన్‌ను తీసుకొచ్చారు. ఈ ఫోన్ల ధరలు రూ.1,29,999 నుంచి ప్రారంభమవుతాయి. టైటానియం బ్లాక్, గ్రే, సిల్వర్‌బ్లూ, వైట్ బ్లూ రంగుల్లో లభిస్తాయి. 6.9 ఇంచెస్ డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్‌ప్లే, 2,600 నిట్స్ బ్రైట్‌నెస్, 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేటు ఉంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్, ఆండ్రాయిడ్ 15 ఓఎస్ ఆధారిత వన్ యూఐ 7తో ఇది పని చేస్తుంది. దీనికి కూడా 7 ఏళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇవ్వనున్నారు. ఇందులో 45 వాట్స్‌కి సపోర్ట్ చేసే 5000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఇందులో అధునాతనమైన కెమెరా ఫీచర్లు ఉన్నాయి. మొత్తం వెనక వైపు 4 కెమెరాలు ఇచ్చారు. 200 ఎమ్‌పీ ప్రైమరీ కెమెరా, 50 ఎమ్‌పీ అల్ట్రా వైడ్ కెమెరా, 50 ఎమ్‌పీ టెలీ ఫొటో కెమెరా, 10 ఎమ్‌పీ టెలిఫొటో కెమెరా అమర్చారు. సెల్ఫీ కోసం 12 ఎంపీ కెమెరా ఉంటుంది.

# డయాబెటిస్ ఉందా..? అయితే ఈ పండ్లను తినండి.. షుగర్ దెబ్బకు దిగి వస్తుంది..!



**హైదరాబాద్:** ప్రస్తుత తరుణంలో చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ చాలా మందికి వస్తోంది. అస్తవ్యస్తమైన జీవన విధానం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. నిత్యం ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా ఆందోళన బారిన పడుతున్నారు. దీంతోపాటు ఒత్తిడి కూడా తీవ్రంగా ఉంటోంది. ఇవి డయాబెటిస్ వచ్చేందుకు కారణాలు అవుతాయి. అలాగే ఆహారపు అలవాట్లు కూడా డయాబెటిస్ వచ్చేందుకు మరొక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అయితే షుగర్ వచ్చినవారు డాక్టర్ సలహా మేరకు మందులను వాడడంతోపాటు ఆహారపు అలవాట్లను కూడా మార్చుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు రకాల పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇక ఆ పండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకు ందాం. బెర్రీలు..బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు, బ్లాక్ బెర్రీలు తదితర బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా తక్కువగానే ఉంటుంది. అంటే ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అంత త్వరగా పెరగవన్నమాట. కనుక ఈ బెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపులోకి తేవచ్చు. అలాగే రోజుకు ఒక యాపిల్ పండును తినడం వల్ల కూడా షుగర్ తగ్గుతుంది. యాపిల్ పండ్లలో సాల్యుబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కనుక షుగర్‌ను తగ్గించేందుకు యాపిల్ పండ్లను కూడా తినవచ్చు. చెర్రీ పండ్లు..పియర్స్ అనే పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణం అయ్యేందుకు సమయం పడుతుంది. కనుక ఈ పండ్లను తింటున్నా కూడా షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అలాగే నారింజ, గ్రేప్ ఫ్రూట్, నిమ్మ వంటి పండ్లను కూడా తింటుండాలి. ఈ పండ్లలో విటమిన్ సి, సాల్యుబుల్ ఫైబర్ అధికంగా ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. అలాగే చెర్రీ పండ్లను కూడా తినవచ్చు. ఇవి తియ్యగా ఉంటాయి కానీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ తక్కువగానే ఉంటుంది. ఈ పండ్లను తినడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. కివి పండ్లు..పీచ్ అనే పండ్లలో ఫైబర్, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. కాబట్టి ఈ పండ్లను తింటున్నా కూడా డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. అదేవిధంగా ప్లమ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అలాగే షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు కివి పండ్లను కూడా తినవచ్చు. ఈ పండ్లలో కార్బొహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఇవి తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. కనుక షుగర్ పేషెంట్లకు ఈ పండ్లు ఎం తో మేలు చేస్తాయి. అలాగే ద్రాక్షలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా షుగర్‌ను తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి.

# తెలుగమ్మాయి కోసం అమెరికన్స్ గూగుల్ సెర్చ్



**అమెరికా:** అమెరికాలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన సమయంలో తన డ్రెస్ లుక్స్ తో అందరి దృష్టినీ ఆకర్షించిన ఉషా వాన్స్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్ గా మారారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం.. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ బాధ్యతలు స్వీకరించారు. దీంతో... అగ్రరాజ్యం ద్వితీయ మహిళ హోదాను పొందిన తొలి ఇండియన్ – అమెరికన్ గా ఉషా వాన్స్ రికార్డ్ సృష్టించారు. జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారోత్సవం వేళ ఉషా వాన్స్ తీవ్ర చర్చనీయాంశంగా మారారు. ఇందులో భాగంగా... తన భర్త అగ్రరాజ్యం ఉపాధ్యక్షుడిగా ప్రమాణం చేస్తున్న వేళ ఒక చేతిలో పాపను, మరో చేతితో బైబిల్ ను పట్టుకుని.. జేడీ వాన్స్ వైపు చూసిన ఆమె చూపులకు ప్రపంచ వ్యాప్తంగా నెటిజన్లు ఫిదా అవుతున్నారు. అభినందిస్తూ పోస్టులు పెడుతున్నారు. ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది. అవును... అమెరికాలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన సమయంలో తన డ్రెస్ లుక్స్ తో అందరి దృష్టినీ ఆకర్షించిన ఉషా వాన్స్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్ గా మారారు. ఈ సమయంలో ఈ భారత సంతతి మహిళ గురించి తెలుసుకోవాలని అమెరికన్లు ఆసక్తి చూపుతూ.. అందుకోసం గూగుల్ ను ఆశ్రయించినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆమెకు సంబంధించిన వివరాలు అమెరికన్లకు ఇలా అందుతున్నాయి. ఉషా చిలుకూరి యూఎస్ లోని కాలిఫోర్నియాలో శాండియాగో ప్రాంతంలో 1986 లో పుట్టిన తెలుగమ్మాయి. ఆమె అక్కడే యేల్ యూనివర్సిటీ నుంచి హిస్టరీలో బ్యాచిలర్ డిగ్రీ.. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఈ క్రమంలో న్యాయ విభాగంలో సుదీర్ఘ కాలం ఆమె పనిచేశారు. వాస్తవానికి యేల్ లా స్కూల్ లోనే ఉషాకు జేడీ వాన్స్ కు తొలిసారి పరిచయం అయింది. ఈ క్రమంలోనే వారి పరిచయం ఇష్టంగా, ఇష్టం ప్రేమగా మారడంతో.. 2014లో వీరు హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ముగ్గురు సంతానం. ఇక తాజాగా యూఎస్ వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన జేడీ వాన్స్ విజ యంలో ఉష కీలక పాత్ర పోషించినట్లు చెబుతారు. అతని కెరీర్ లో ఆమె అడుగడుగునా అండగా నిలిచారని అంటారు. ఇక జేడీ వాన్స్ క్రైస్తవ్యాన్ని అనుసరిస్తుండగా.. ఉష హిందూ మ తాన్ని ఫాలో అవుతున్నారు. కాగా... తన భర్త అగ్రరాజ్యం ఉపాధ్యక్షుడిగా ప్రమాణం చేస్తున్న వేళ అతని వైపు చూసిన ఆమె చూపులకు ప్రపంచ వ్యాప్తంగా నెటిజన్లు ఫిదా అవుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా వరుస పోస్టులు పెడుతూ వారి వారి అభిప్రాయలను వెల్లడిస్తుండగా.. అవి నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఇందులో భాగంగా... "మహి ళలారా.. జేడీ వాన్స్ ను ఉషా వాన్స్ చూసే విధంగా మ నం మన భర్తలను చూడాలి.. ఎంతో అందంగా ఉంది.. మీ భర్త గురించి గర్వపడండి" అంటూ ఒకరు పోస్ట్ చేయగా.. "పురు షుల్లారా.. జేడీ వాన్స్ ని ఉష చూసే విధంగా మిమ్మల్ని చూసే అమ్మాయిని కనుక్కోండి" అని మరొకరు ఎక్స్ వేదికగా స్పంది ంచారు. ఇదే సమయంలో జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం వేళ.. ఉష ధరించిన డ్రెస్ కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఈ సంద`ర్భంగా ఆమె ధరించిన పింక్ కోట్ చాలా బాగుంది అం టూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె గు రి ంచి మరింత తెలుసుకోవాలని అమెరికన్లు గూగుల్ సెర్చ్ చేస్తున్నారు.

# జియో దూకుడు.. ఇకపై కొత్త వ్యాపారంలోకి!




**అమెరికా:** అమెరికాకు చెందిన బ్లాక్ రాక్ సంస్థతో కలిసి జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ మ్యూచువల్ ఫండ్ వ్యాపారంపై పెట్టుబడులు పెడుతున్నట్లుగా ప్రకటించింది. అంతకంతకూ విస్తరిస్తున్న జియో సరికొత్త వ్యాపారంలోకి అడుగు పెట్టింది. ఈసారి తాను మాత్రమే కాకుండా కొత్త భాగస్వామితో సరికొత్త వ్యాపారానికి తెర తీసింది. అమెరికాకు చెందిన బ్లాక్ రాక్ సంస్థతో కలిసి జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ మ్యూచువల్ ఫండ్ వ్యాపారంపై పెట్టుబడులు పెడుతున్నట్లుగా ప్రకటించింది. ఇందుకోసం రూ. 117 కోట్లను పెట్టినట్లుగా ప్రకటించాయి. ఈ వ్యాపారంలో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్.. బ్లాక్ రాక్ సంస్థలు చెరో యాభై శాతం వాటాతో జియో బ్లాక్ రాక్ అస్సెట్ మేనేజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను ఏర్పాటు చేసింది. జియో బ్లాక్ రాక్ అస్సెట్ మేనేజర్స్ కు సంబంధించిన రూ.117 కోట్ల విలువ చేసే ఈక్విటీ షేర్లను (ఒక్కొక్కటి రూ.10 ముఖ విలువ) జియో ఫైనాన్షియల్.. బ్లాక్ రాక్ లు చెరిసగం కేటాయింపులు జరుపుకున్నట్లుగా వెల్లడించింది. ఈ కంపెనీ ద్వారా స్టాక్ బ్రోకింగ్ వ్యాపారాన్ని నిర్వహించనున్నారు. కొవిడ్ తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్ లో మదుపు చేసే వారి సంఖ్య అనూహ్యంగా పెరగటం తెలిసిందే. ఎక్కువ మంది రిటైల్ పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్లకు తరలి వస్తున్నారు. మార్కెట్లు.. పెట్టుబడి అవకాశాల్ని సులభంగా అందుకునేందుకు ఆన్ లైన్ ట్రేడింగ్ ప్లాట్ ఫామ్ ల వైపు ఇన్వెస్టర్లు మళ్లుతున్నారు. ఈ కారణంగానే జెరోధా.. ఏంజిల్ వన్.. అప్ స్టాక్స్.. ఫైవ్ పైసా లాంటి సంస్థలు త్వరితగతిన పెరగటం తెలిసిందే. ఈ ఫ్లాట్ ఫాంలు యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్ ఫేస్ లతో ఈ వ్యాపారంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాయి. ఎక్కువ మందికి స్టాక్ ట్రేడింగ్ ను అందుబాటులోకి తీసుకొచ్చాయి.
ఈ నేపథ్యంలో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ఈ వ్యాపారం మీద ఫోకస్ చేసింది. ఇక.. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ 2024 డిసెంబరుకు అమ్మకాల్లో స్వల్ప పెరుగుదలను నమోదు చేసింది. 2023 డిసెంబరుతో పోలిస్తే 2024 డిసెంబరులో స్వల్ప వృద్ధిని నమోదు చేసింది. అయితే.. 2023 డిసెంబరులో ఉన్న 77 శాతం లాభాల మార్జిన్ మాత్రం 2024 డిసెంబరు నాటికి 71 శాతానికి పడిపోవటం గమ నార్హం. లాభాల్లో క్షీణత ఉన్నప్పటికి.. నికర లాభం స్థిరంగా ఉంది. తాజా వ్యాపారంతో జియో ఫైనాన్షియల్ సర్వీస్ మరింత బలోపేతం కానుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# యూఎస్ లో ఇండియన్స్ కు కొత్త టెన్షన్...

## ఫిబ్రవరి 19 తర్వాత ఏమి జరగబోతుంది


**అమెరికా:**ఈ సమయంలో అమెరికాలో హెచ్-1బీ వీసాలపై ఉన్న గర్భిణీలు గందరగోళంలో పడ్డారనే చర్చ తెరపైకి వచ్చింది.అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన కొద్దిసేపటికే డొనాల్డ్ ట్రంప్ తన కఠినమైన ఇమ్మిగ్రేషన్ వ్యతిరేక ఎజెండాలో భాగంగా జన్మతః పౌరసత్వ హక్కుని రద్దు చేసే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ను జారీ చేశారు. ఈ విషయం ఒక్కసారిగా వైరల్ గా మారింది. ఈ సమయంలో అమెరికాలో హెచ్-1బీ వీసాలపై ఉన్న గర్భిణీలు గందరగోళంలో పడ్డారనే చర్చ తెరపైకి వచ్చింది.



అవును... అమెరికాలో 14వ రాజ్యాంగ సవరణలో పొందుపరచబడిన బర్త్ రైట్ సిటిజన్ షిప్ ని రద్దు చేస్తూ డొనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ను జారీ చేశారు. ఇందులో... అమెరికాలో చట్టవిరుద్ధంగా ఉన్న వ్యక్తులకు జన్మించిన పిల్లలు యూఎస్ పౌరసత్వాన్ని పొందలేరు అని పేర్కొన్నారు. అయితే... అక్కడితో ఆ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఆపితే ఆ లెక్క వేరుగా ఉండేది. కానీ... ట్రంప్ అసలు ఉద్దేశ్యం అది మాత్రమే కాదేమో!దీంతో... టూరిస్ట్, స్టూడెంట్, వర్క్ వీసా ద్వారా దేశంలోకి ప్రవేశించి లేదా ఉంటున్న తల్లితండ్రుల ఉనికి చట్టబద్ధమైనదే కానీ తాత్కాలికమైనది. అందువల్ల వారికి జన్మించే పిల్లలకు జన్మతః పౌరసత్వ హక్కు ఇవ్వబడదు అని జతచేశారు. దీంతో.. అమెరికాలో ఉన్న ఎంతో మంది హెచ్-1బీ, హెచ్4ఎస్ వీసాలపై ఉన్నవారిని కూడా షాక్ కి గురి చేసింది. వీరిలో త్వరలో పిల్లలు పుట్టే దంపతుల పరిస్థితి సందిగ్ధంలో ఉందని అంటున్నారు.వాషింగ్టన్ డీసీ ఆధారిత థింక్ ట్యాంక్ అయిన ఎకనామిక్ పాలసీ ఇనిస్టిట్యూట్ ప్రకారం హెచ్-1బీ వీసాలపై అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో స్మారు 6,00,000 మంది వలస కార్మికులు ఉన్నట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో... 2023లో యూఎస్ సిటిజన్ షిప్ %ఒ% హెూంల్యాండ్ సర్వీసెస్ ప్రకారం 72శాతం హెచ్-1బీ వీసాలు భారతీయులకు మంజూరు చేయబడ్డాయి!

మరోపక్క 2022 నుంచి ప్యూ సెంటర్ ఫర్ రీసెర్చ్ నివేదిక ప్రకారం సుమారు 7.25 లక్షల మందితో అమెరికాలో భారతీయులు మూడో అతిపెద్ద అనధికారిక వలస జనాభా ఉన్నారని చెబుతున్నారు. దీంతో... ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న బర్త్ రైట్ సిటిజన్ షిప్ రద్దు ఆర్డర్ వల్ల ఎంత మంది దంపతులు, తల్లితండ్రులు వారి వారికి జన్మించబోయే పిల్లల విషయంలో ఆందోళనలో ఉన్నారనేది స్పష్టమవుతుందని అంటున్నారు.ఇది భారతీయ కమ్యూనిటీకి.. ప్రధానంగా రాబోయే నెల రోజుల్లో ప్రసవం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు గణనీయమైన ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు. కారణం... డొనాల్డ్ ట్రంప్ తీసుకొచ్చిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ను నెల రోజుల్లో అడ్డుకోని పక్షంలో ఆ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయి. ఇది హెచ్-1బీ, హెచ్-4ఎస్ వీసాలపై ఉన్న ఎంతో మంది భారతీయుల జీవితాలను మలుపుతిప్పబోతోందని అంటున్నారు.తాజాగా ఈ విషయాలపై స్పందించిన న్యాయవాది ఒకరు... తల్లితండ్రులు ఇద్దరూ తాత్కాలిక వీసాలపై అమెరికాలో ఉంటే.. ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం వారికి ఫిబ్రవరి 19 తర్వాత జన్మించిన బిడ్డకు యూఎస్ పాస్ పోర్ట్ జారీ చేయబడదు. ఇది అమెరికాతో ముడిపడిన చాలా మంది జీవితాలకు తీవ్ర అంతరాయం కలిగించే విషయం.. ఇది భారతీయ జంటలపై తక్షణమే ప్రభావం చూపిస్తుంది అని అన్నారు. ఈ సమయంలో వారి వీసాల గడువు ముగిసినప్పుడు వారు భారత్ కు తిరిగి వచ్చే పరిస్థితిని ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు!

# క్లైమాక్స్ కు చేరుకున్న కాళేశ్వరంపై కమిషన్ విచారణ



**కాళేశ్వరం:**ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు నిర్మాణ సంస్థ ప్రతినిధులను విచారించిన కమిషన్ త్వరలో అప్పటి ప్రభుత్వ పెద్దలను విచా రించనుందంటున్నారు.తెలంగాణ రాజకీయాన్ని సమూలంగా మార్చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ చంద్ర ఘోష్ కమిషన్ విచారణ క్లైమాక్స్ కు చేరుకున్నట్లు తెలుస్తోంది. ఇప్ప టికే పలువురిని విచారించిన కమిషన్ 208 పేజీలతో నివేదిక రెడీ చేసిందని, తాజాగా మరికొందరిని విచా రించి మార్చిలోగా తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పి ంచను ందని సమాచారం. ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు నిర్మాణ సంస్థ ప్రతినిధులను విచారించిన కమిషన్ త్వరలో అప్పటి ప్రభుత్వ పెద్దలను విచారించనుందంటున్నారు. ఆర్థిక మంత్రులుగా పనిచేసిన ఈటల రాజేందర్, హరీశ్ రావు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తదితరులను కమిషన్ విచారించే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతుండగా, విచారణకు నేతలు హాజరవుతారా? లేదా? అన్నది సస్పెన్స్ క్రియేట్ చేస్తోంది.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని ప్రచారం జరిగింది. 2023 ఎన్నికల్లో కాళేశ్వరం ప్రాజెక్టే ప్రధాన ప్రచారాస్త్రంగా మారింది. ఈ ప్రాజెక్టు నిర్మించి తెలంగాణను సస్యశామలం చేశామని బీఆర్ఎస్ చెప్పుకుంది. సాగు, తాగునీరు సమస్యలు లేని తెలంగాణను ఆవిష్కరించామని చాటుకుంది. అయితే ఎన్నికలకు సరిగ్గా నెల రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడంతో ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి చోటుచే సుకుందని విపక్షాలు ఆరోపించాయి. ఎన్నికల్లో ఈ అంశం బాగా ప్రభావం చూపి బీఆర్ఎస్ ఓటమికి దారితీసింది. కట్ చేస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వెంటనే కాళేశ్వరంపై విచారణకు ఆదేశించింది. నివేదిక సమర్పించేందుకు రెండు నెలల సమయం ఇచ్చింది. అయితే విచారణకు తొమ్మిది నెలల గడువు తీసుకున్న కమిషన్ మార్చిలో నివేదిక సమర్పించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తాజా సమాచారం.

సంక్రాంతి సెలవుల తర్వాత మళ్లీ విచారణ ప్రక్రియ స్టార్ట్ కావడంతో తెలంగాణలో మరోసారి రాజకీయ దుమారం రేగుతోంది. బుధవారం ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వి.ప్రకాశ్ ను కమిషన్ విచారించింది. అదేవిధంగా ప్రాజెక్టు నిర్మాణ సంస్థలైన మేఘా, నవయుగ, ఎల్ అండ్ టీ సంస్థల ప్రతినిధులకు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే మాజీ ఆర్థిక మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావులను విచారిస్తారని అంటున్నారు.ఏడేళ్లుగా హాట్ టాపిక్ అవుతున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకిని చంద్రఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ విచారణకు ఆదేశిస్తూ గతేడాది మార్చి 14న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండున్నర నెలల్లో అంటే జూన్ 30లోగా విచారణ పూర్తి చేయాలని అప్పట్లో ఆదేశించింది. కానీ అనేక అంశాలు ముడిపడి ఉండటంతో సకాలంలో విచారణ పూర్తి కాలేదు. దీంతో నాలుగు సార్లు విచారణ కమిషన్ గడువును పొడిగిస్తూ వచ్చారు. ఇప్పటివరకు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగస్వామ్యం ఉన్న ఇంజనీర్లు, మాజీ ఇంజనీర్లతో పాటు ఈఎన్సీలను విచారించింది కమిషన్. పబ్లిక్ హియరింగ్లో భాగంగా టీజేఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదం డరాం, వెదిరె శ్రీరాం వంటి వారి నుంచి కూడా సమాచారం తీసుకుంది. ఈ మధ్య కాలంలో ఐఏఎస్లు స్మితాసభర్వాల్, రామకృష్ణారావు, మాజీ సీఎస్ సోమేశ్ కుమార్, ఎస్కే జోషిని కూడా వివరాలు అడిగి తెలుసుకుంది. ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామ్యం ఉన్న అందరి విచారణ ముగియడంతో ఇక ఫినిషింగ్ టచ్ ఇవ్వాలని కమిషన్ చూస్తోంది.కాళేశ్వరం విచారణలో భాగంగా వివిధ దశల్లో భాగంగా సమగ్ర సమాచారాన్ని కమిషన్ సేకరించింది. ప్రజాకోర్టుల ద్వారా విచారణ చేయడంతో పాటు అఫిడవిట్ల నుంచి సమాచారం సేకరించింది కమిషన్. ఇక పొలిటికల్ లీడర్లపై ఫోకస్ చేయాలని చూస్తోంది. ఇప్పటివరకు అధికారుల ఇచ్చిన సమగ్ర సమాచారాన్ని పూర్తిస్థాయిలో స్టడీ చేసి.. నెక్స్ట్ స్టెప్లో భాగంగా పొలిటికల్ లీడర్లను విచారణ చేయాలని చూస్తోంది. కమిషన్ విచారణ గడువును ఇప్పటికే నాలుగు సార్లు పొడగించిన నేపథ్యంలో.. ఇక ఫైనల్గా మార్చి లోగా విచారణను పూర్తి చేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వాలని భావిస్తోంది. అందుకే విచారణ కమిషన్ తన ప్రక్రియను మరింత స్పీడప్ చేయనుంది.ఈ నెల 21 నుంచి క్రాస్ ఎగ్జామినేషన్ను ప్రారంభించిన కమిషన్ ఫినిషింగ్ టచ్లో భాగంగా మాజీ సీఎం కేసీఆర్తో సహా మాజీ మంత్రులను కూడా విచారించాలని జస్టిస్ పినాకిని చంద్రఘోష్ కమిషన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఇరిగేషన్ మినిస్టర్ హరీశ్రావును విచారిస్తేనే క్లారిటీ వస్తుందని కమిషన్ భావిస్తోందంటున్నారు. కమిషన్కు తమ వివరణ ఇచ్చిన ఇంజనీర్లు, స్మితాసభర్వాల్ వంటి ఐఏఎస్లు కూడా ఈ వ్యవహారం అంతా మంత్రులు,

సీఎం స్థాయిలో జరిగిందని చెప్పారని సమాచారం. వారు చెప్పిన వివరాలను ముందుపెట్టి ఈ ముగ్గురు నేతల నుంచి సమాచారాన్ని సేకరించాలని కమి షన్ ఆలోచిస్తుందట. ఈ ప్రక్రియను కూడా వచ్చే నెలా ఖరు లోపు పూర్తి చేసి డిటెయిల్డ్ రిపోర్టును మార్చిలో ప్రభుత్వానికి ఇవ్వాలని పినాకిని చంద్రఘోష్ కమిషన్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

# హైడ్రా వర్సెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే.. ఆక్రమాల తొలగింపుపై ఆగ్రహం!

**హైదరాబాద్:** దశాబ్దాలుగా చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారి సముదాయాలను కూల్చివేయడంపై ఆయన మండిపడ్డారు.హైదరాబాదు నగరవ్యాప్తంగా అక్రమ నిర్మాణాల తొలగింపుపై హైడ్రా జోరుగా ముందుకు వెళుతోంది. అయితే కొన్నిచోట్ల అధికార పార్టీ నేతలు నుంచి హైడ్రా అధికారులకు అడ్డంకులు ఎదురవుతున్నాయి. తాజాగా చింతల్ బస్తీలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణల తొలగింపుపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారి సము దాయాలను కూల్చివేయడంపై ఆయన మండిపడ్డారు.సీఎం వచ్చిన తర్వాత చర్చించి నిర్ణయం తీసుకుంటామని, అప్ప టివరకు కూల్చివేతలు ఆపాలని ఎమ్మెల్యే అధికారులకు స్పష్టం చేశారు. అయినప్పటికీ అధికారులు ఎమ్మెల్యే దానం నాగేందర్ మాటలను వినకపోవడం గమనార్హం. తాము ప్రజలకు సమా ధానాలు చెప్పాల్సి ఉంటుందని.. మీరు ఇష్టం వచ్చినట్లు చేసు కుంటూ పోతే ఎలా అని దానం నాగేందర్ అధికారులను ప్రశ్నించారు. అయినప్పటికీ అధికారులు ముందుకే వెళ్లిందుకు ప్రయత్నించడంతో ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహించారు.



బతుకుతెరువు కోసం నగరానికి వచ్చి తమ వారిపై దౌర్జన్యం చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యేనైన తనకు సమాచారం ఇవ్వకుండా కూల్చి వేతల ఎలా చేపడతారని ప్రశ్నించారు. తన పదవి పోయినా పరవాలేదు కానీ కూల్చివేతలను అడ్డుకొని తీరతానని హెచ్చరించారు. కొందరు అధికారులు చేస్తున్న ఈ తరహా పనులతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, వాటి జోలికి వెళ్లకుండా అధికారులు చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. ఈ తరహా చర్యలు ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైతే తాను సీఎంతో మాట్లాడుకుంటానని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎంత చెప్పినప్పటికీ అధికారులు వినకుండా కూల్చివేతలు చేసేందుకు ముందుకు వెళ్లడంతో ఆయన తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. తాను ఎక్కడ మాట్లాడాలో అక్కడే మాట్లాడతానంటూ ఎమ్మెల్యే దానం హెచ్చరించి వెళ్లిపోయారు. కాసేపటి తర్వాత నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ వచ్చి పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడిన ప్రయోజనం లేకుండా పోయింది. పేదల డబ్బాలను నిర్దాక్షిణ్యంగా అధికారులు ధ్వంసం చేస్తున్నారని, తొలగించు కునేందుకు వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. దీంతో పోలీ సులు వారికి కొంత సమయం ఇచ్చారు. ఆ సమయంలో కొం దరు తమ డబ్బాలను తొలగించుకోగా.. సమయం ముగిసిన అనంతరం మిగిలిన వాటిని పోలీసులు కూల్చివేయించారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గతంలోనూ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇలానే హైడ్రా అధికారులను అడ్డుకున్నారు.

# సీన్లోకి వచ్చిన పనామా అధ్యక్షుడు.. ట్రంప్ కు సూటి సమాధానం!



**అమెరికా:**అమెరికాకు రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంత దూకుడుగా వ్యవహరిస్తున్నారో చూస్తున్నదే.అమెరికాకు రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంత దూకుడుగా వ్యవహరిస్తున్నారో చూస్తున్నదే. అమె రికా అధ్యక్షుడి హెూదాలో పలుమార్లు పనామా కాలువ గురి ంచి.. దాని యాజమాన్య హక్కుల గురించి పదే పదే ప్రస్తా విస్తున్న సంగతి తెలిసిందే. ట్రంప్ నోటి నుంచి తరచూ వచ్చే పదాల్లో కెనడా.. పనామా కాలువ.. లాంటివి వస్తుంటాయి తెలిసిందే.ఇదిలా ఉంటే.. తాజాగా పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినో సీన్లోకి వచ్చారు. పనామా కాలువను తమకు అమెరికా ఏమీ బహుమతిగా ఇవ్వలేదని స్పష్టం చేశారు. అది తమ దేశానికి సొంతమన్న ఆయన.. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో తీవ్రంగా స్పందించారు. ఇటీవల కాలంలో ట్రంప్ మాటల్లో.. ట్రంప్ కాలువను తామే సొంతం చేసుకుంటా మని.. తప్పనిసరిగా వెనక్కి తీసుకుంటామని పునరు ద్ఘాటి చారు.దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్న ములినో మాట్లాడుతూ.. పనామా కాలువపై ట్రంప్ చెప్పిన ప్రతి మాటను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నామన్నారు.దీనికి కారణాన్నిచెబుతూ.. "అదంతా అవాస్తవం. ఆ కాలువ అమెరికా నుంచి మాకు రాయితీగానో.. బహుమ తిగానో వచ్చింది కాదు. అది మాది. మాకు మాత్రమే సొంతం' అని స్పష్టం చేశారు.

# మూడో అంతస్తు నుంచి దూకి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



**అమరావతి :** ఏపీలోని అనంతపురం జిల్లాలో ఓ ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య కలకలం రేపు తుంది. చరణ్ అనే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి నారాయణ కళాశాలలో చదువు తున్నాడు.గురువారం కళాశాలలో తరగతులు నడుస్తుండగా, అందరూ చూస్తుండగానే బయ టకు వచ్చి మూడవ అంతస్తు రేలింగ్ నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యలో చనిపోయాడు. అయితే విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ఆందోళనను నిర్వహించాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కళాశాల ఎదుట బందోబస్తును ఏర్పాటు చేశారు.

# పేద బిడ్డలకు ల్యాప్టాప్స్ ఏవి..? రేవంత్ సర్కార్ను నిలదీసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఏడాది గౌలిదొడ్డి(బాయ్స్) గురుకులంలో చదువుతూ ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు పొందిన విద్యార్థులకు ల్యాప్టాప్స్ అందించేవాళ్లం. కానీ ఈ ఏడాది మాత్రం ఇప్పటి వరకు విద్యార్థులకు ల్యాప్టాప్స్ అందలేదు. గొప్ప చదువులు చదవాల నుకునే గురుకుల విద్యార్థులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు.అయితే తమకు ల్యాప్టాప్స్ అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ.. మాజీ ఐపీఎస్ ఆఫీసర్, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్కు గురుకుల విద్యార్థులు ఓ మేసేజ్ చేశారు. ఈ మేసేజ్పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. మీరు హైదరాబాద్ నుండి కరీంనగరకు హెలికాప్టర్లో పోయిన ఖర్చుతో ఈ పేద బిడ్డలకు మంచి ల్యాప్టాప్స్ పంపిణీ చేయవచ్చు. రూ. 32 వేల ప్లేటు మీల్స్ గురించి నేను మాట్లాడను అని రేవంత్ రెడ్డి సర్కార్కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చురకలంటించారు.

# ఓటేసేందుకు పోలింగ్ బూత్కు మాజీ సీఎం.. ఓటరు జాబితాలో పేరు మాయం




**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్లో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నాయి. 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 43 మున్సిపాల్టీలు, 46 నగర పంచాయితీలకు ఇవాళ పోలింగ్ జరుగుతోంది. ఆ ఎన్నికల్లో ఓటేసేందుకు ఆ రాష్ట్ర మాజీ సీఎం హరీశ్ రావత్ డెహ్రాడూన్లో ఓ పోలింగ్ బూత్కు వెళ్లారు. కానీ ఓటర్ల జాబితాలో ఆయన పేరు కనిపించలేదు. వాస్తవానికి 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన డెహ్రాడూన్లోని నిరంజన్పూర్ ఏరియా నుంచి ఓటేశారు. అయితే ఈసారి మాత్రం ఆ ప్రదేశం నుంచి ఆయన ఓటు వేయలేకపోయారు. ఓటరు లిస్టు నుంచి ఆయన పేరు గల్లంతు అయినట్లు అధికారులు వెల్లడించారు.2009 నుంచి ఆ సీనియర్ కాంగ్రెస్ నేత నిరంజన్పూర్ నుంచే ఓటేస్తున్నారు. ఓటర్ల జాబితా నుంచి పేరు గల్లంతు అయిన అంశంపై హరీశ్ రావత్ స్పందించారు. ఇవాళ ఉదయం నుంచి ఓటు వేసేందుకు నిరీక్షిస్తున్నానని, కానీ పోలింగ్ స్టేషన్లో పేరు లేదని, లోక్సభ ఎన్నికల్లో ఇక్కడే ఓటేసినట్లు చెప్పారు. ఓటర్ల లిస్టును బీజేపీ తారుమారు చేసినట్లు ఆయన ఆరోపించారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తే, కంప్యూటర్ సర్వర్లు మొరాయిస్తున్నట్లు ఆయన చెప్పిందన్నారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు.. గ్రామ పంచాయతీ ఎదుట యువకుడి నిరసన దీక్ష




**నల్లగొండ :** నాలుగు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న గ్రామ సభలు ఆందోళనలు, పరస్పర దాడులతో మూడో రోజు ఉద్రిక్త వాతావరణంలో కొనసా గుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ లపై ప్రజలు అధికారులు, ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. తాజాగా నల్లగొండ జిల్లాలో ఓ యువకుడు నిరసన దీక్ష చేపట్టాడు. వివరాల్లోకి వెళ్తే.. త్రిపురారం మండలం బెజ్జికల్ గ్రామానికి చెందిన ఓ యువకుడు అర్హత ఉన్న పేదలకు కాకుండా అనర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చాయని ఆరోపించాడు. మళ్లీ సర్వే నిర్వహించి పేదలకు న్యాయం చేయాలని గ్రామ పంచాయతీ వద్ద నిరసన దీక్ష చేట్టారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పంపిణీలో పారదర్శకత పాటించకపోతే ఆందోళన ఉధృతం చేస్తానని హెచ్చరించాడు.

# పెళ్లింట్లో చోరీ.. రూ. 3.50 కోట్ల బంగారు ఆభరణాలు అపహరణ



**అమరావతి :** ఏపీలోని అనంతపురం జిల్లాలో ఓ ఇంట్లో భారీ చోరీ జరిగింది. కూతురు పెళ్లి కోసం దాచిన నగదుతో పాటు రూ. 3.50 కోట్ల విలువ చేసే బం గారం, వజ్రాలను దొంగలు దోచుకెళ్లారు. అనంతపురం నగర శివారులో జరిగిన ఘ టన వివరాలు ఇలా ఉన్నాయి.వెంకట శి వారెడ్డి అనే వ్యక్తి నగర శివారులోని బెం గుళూరు హైదరాబాద్ జాతీయ రహదారి సమీపంలోని విల్లాస్లో ఉంటున్నారు. వచ్చే నెల ఫిబ్రవరిలో కుమార్తె పెళ్లిఉండడంతో బీరువాలోని రూ.20లక్షల నగదుతో పాటు, రూ.3.50కోట్ల విలువైన వజ్రాలు, బంగారు ఆభరణాలను లాకర్లో ఉంచారు. పెళ్లి కార్డులు బంధువులకు ఇవ్వడానికి వేరే ప్రాంతానికి వెళ్లగా అదును చూసిన దొంగలు ఇంట్లో చొరబడి లాకర్ను పగులగొట్టారు. లాకర్లో ఉన్న నగదును, బంగారాన్ని, వజ్రాలను దోచుకెళ్లారు.వాచ్మెన్ సమాచారంతో ఇంటికి వచ్చిన బాధితుడు లాకర్ పగులగొట్టి ఉండడాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల్లో ఫుటేజిని పరిశీలించగా నలుగురు దొంగలు దోపిడికి పాల్పడ్డట్లు పోలీసులు గుర్తించారు. అంతకు ముందు అదే విల్లాలోని మరో రెండు ఇళ్లలోకి చొరబడి దోపిడికి పాల్పడ్డారు.

# గరియాబాద్ ఎన్కౌంటర్.. మావోయిస్ట్ అగ్రనేత చంద్రహాస్ మృతి



**హైదరాబాద్:** గరియాబాద్ ఎన్కౌంటర్లో మావోయిస్టు కీలక నేత ప్రమోద్ అలియాస్ చంద్రహాస్ చనిపోయినట్లు ధ్రువీకరిస్తూ లేఖను ప్రకటించారు. చంద్రహాస్ ఒడిశాతోపాటు ఈస్ట్ జోనల్ బ్యూరో ఇన్చార్జ్గా పనిచేస్తున్నారని అధికారులు వెల్లడించారు. ఆయనపై రూ.20 లక్షలకుపైగా రివార్డు ఉన్నది తెలిసిందే. రెండు రోజుల క్రితం ఒడిశా-ఛత్తీస్గఢ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో భారీ ఎన్కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఇందులో 16 మంది మావోయిస్టులు చనిపోయారు.

# కుంభమేళాకు వెళ్లేందుకు ఖర్చుల కోసం.. మూడు ఇళ్లల్లో చోరీ చేసిన వ్యక్తి



**న్యూఢిల్లీ:** కుంభమేళాకు వెళ్లేందుకు ఖర్చుల కోసం ఒక వ్యక్తి మూడు ఇళ్లల్లో చోరీలు చేశాడు. బంగారు ఆభరణాలు, ఖరీదైన వస్తువులను దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదులపై దర్యాప్తు చేసిన పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. అరవింద్ అలియాస్ భోలా తన స్నేహితులతో కలిసి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లాలని భావించాడు. ప్రయాణ ఖర్చులకు కావాల్సిన డబ్బు కోసం చోరీలకు పాల్పడ్డాడు. జనవరి 17న దబ్రిలోని రాజ్‌పురి ప్రాంతంలో మూడు ఇళ్లల్లో దొంగతనాలు చేశాడు. ఖరీదైన వస్తువులు, నగలను అపహరించాడు.కాగా, మూడు ఇళ్లల్లో జరిగిన దొంగతనాలపై బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు దర్యాప్తు చేశారు. అరవింద్ అలియాస్ భోలాను నిందితుడిగా గుర్తించి అతడ్ని అరెస్ట్ చేశారు. పోలీసులు ప్రశ్నించగా స్నేహితులతో కలిసి కుంభమేళాకు వెళ్లేందుకు ఖర్చుల కోసం మూడు ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడినట్లు చెప్పాడు.మరోవైపు అరవింద్‌పై ఇప్పటికే 16 దొంగతనం, దోపిడీ కేసులు నమోదయ్యాయని పోలీస్ అధికారి తెలిపారు. 2020లో అతడు తొలిసారి అరెస్ట్ అయ్యాడని చెప్పారు. పేదరికంతోపాటు డ్రగ్స్‌కు బానిసైన అతడు దొంగతనాలకు అలవాటుపడినట్లు వెల్లడించారు.

# ఐఫోన్ పర్ఫార్మెన్స్‌లో సమస్యలు.. యాపిల్ సంస్థకు కేంద్రం నోటీసులు



**న్యూఢిల్లీ:** యాపిల్ సంస్థకు ఇవాళ కేంద్రం నోటీసులు ఇచ్చింది. వినియోగదారుల రక్షణకు చెందిన సీసీపీఏ ఆ నోటీసుల్ని రిలీజ్ చేసినట్లు కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఐఓఎస్ 18ం సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వల్ల.. ఐఫోన్లలో సమస్యలు వస్తున్నాయని, దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతూ కేంద్ర అథారిటీ యాపిల్ సంస్థకు నోటీసులు జారీ చేసింది. వినియోగదారుల ఫిర్యాదులను పరిశీలించిన తర్వాత.. సీసీపీఏ ద్వారా యాపిల్ సంస్థకు తమ శాఖ నోటీసులు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. తన సోషల్ మీడియా పోస్టులో మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వల్ల ఉత్పన్నం అవుతున్న టెక్నికల్ సమస్యల గురించి యాపిల్ సంస్థ వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఐఫోన్ల పర్ఫార్మెన్స్‌పై నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదులు అందినట్లు మంత్రి చెప్పారు. తాజా నోటీసులతో భారత్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న మేటి టెక్నాలజీ సంస్థలపై ప్రభుత్వం నిఘా పెట్టినట్లు అంచనా వేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని పురుగుల మందు తాగిన వ్యక్తి.. హాస్పిటల్‌కు తరలింపు



**ములుగు :** రాష్ట్రంలో కొనసాగుతున్న గ్రామ సభలు ప్రజలు ప్రాణాలను తీస్తున్నది. నాలుగు ప్రభుత్వ పథకాల కోసం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. అయితే కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యం, అధికారుల నిర్లక్ష్యం, లంచాలు తీసుకొని పేర్లు నమోదు చేసుకుండటంతో అసలైన అర్హులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నారు. తాజాగా ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెంలో జరిగిన గ్రామసభలో ఇందిరమ్మ ఇల్లు రాలేదని మనస్తాపంతో కొత్తూరు గ్రామానికి చెందిన కుమ్మరి నాగేశ్వర్ రావు అనే రైతు గ్రామ సభ వద్ద పురుగుల మందు తాగాడు అందరు కాంగ్రెస్ వాళ్లకే ప్రభుత్వ పథకాలు వచ్చాయని అధికారులను నిలదీశాడు. అనంతరం పురుగుల మందు తాగాడు. నాగేశ్వరరావును అధికారులు ఎటూరు నాగారానికి తరలించారు. ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ములుగు జిల్లా కేంద్రంలోని వైద్యశాలకు తరలించారు. ప్రజలను ఆదోకోవాల్సిన ప్రభుత్వ పథకాలు వారి ప్రాణాలను తీస్తుండటంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు సొంతూర్లోనే అర్హులకు అన్యాయం.. అధికారులపై తిరగబడ్డ గ్రామస్తులు



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ముహూర్తాన అధికారంలోకి వచ్చిందో గాని ప్రజలు నిత్యం కష్టాలను అనుభవిస్తున్నారు. నాలు గు ప్రభుత్వ పథకాల కోసం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామ సభలు ఏర్పాటు చేయగా అవి యుద్ధ క్షేత్రాలుగా మారుతు న్నాయి. అవినీతి,బంధుప్రీతి, లంచాలు తీసుకుంటూ అనర్హులకు సంక్షేమ పథకాలు కట్టబెడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సొంత ఊరిలోనే ప్రజలకు న్యాయం జరగడం లేదని వాపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే..మంథని నియోజకవర్గం కాటారం మండలం ధన్వాడ గ్రామ సభలో భూమి ఉన్నవారికి, అనర్హులకు పథకాలు వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. భూమి లేని పేద ప్రజలకు, అర్హులకు పథకాలు రావడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులను గుర్తించి ఎంపిక చేయాలని అధికారులను చుట్టుముట్టారు.

# ఎవరెస్ట్ అధిరోహకులకు షాక్.. ఫీజు పెంచేసిన నేపాల్ సర్కార్



**కాఠ్మాండు:** ఎవరెస్ట్ శిఖరం ఎక్కే పర్వతారోహకులకు.. నేపాల్ సర్కారు షాక్ ఇచ్చింది. ప్రపంచంలోని అత్యంత ఎత్తైన ఆ పర్వతాన్ని ఎక్కాలంటే ఇప్పుడు భారీ ఫీజులు చెల్లించాల్సిందే. పర్వతారోహకుల ఫీజును 36 శాతం పెంచేసింది నేపాలీ ప్రభుత్వం. మౌంటనీరింగ్‌కు సంబంధించిన కొత్త నిబంధనలను ఆ దేశ టూరిజం శాఖ రిలీజ్ చేసింది. మార్చి నుంచి మే నెల మధ్య ఎవరెస్ట్ పర్వతాన్ని.. దక్షిణ వైపు నుంచి ఎక్కే పర్వతారోహకులకు ఫీజును 11 వేల డాలర్ల నుంచి 15 వేల డాలర్ల(సుమారు రూ.13 లక్షలు)కు పెంచినట్లు టూరిజం బోర్డు డైరెక్టర్ హారతి న్యూపేన్ తెలిపారు.ఇదే పర్వతాన్ని సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్యలో ఎక్కేవారికి ఫీజును 5500 డాలర్ల నుంచి 7500 డాలర్లకు పెంచారు. డిసెంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య శీతాకాలంతో పాటు జూన్ నుంచి ఆగస్టు మధ్య వానాకాలంలో ఎక్కేవారి ఫీజును 2750 డాలర్ల నుంచి 3750 డాలర్లకు పెంచారు. ఎవరెస్ట్ అధిరోహకుల ఫీజు అంశంపై నేపాల్ కాబినెట్ లో ఆమోదం దక్కింది. కానీ దీనిపై అధికారిక ప్రకటన వెలుబడాల్సి ఉన్నది. 2025, సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి కొత్త ఫీజు అమలులోకి రానున్నది.

# ఆకస్మిక మరణాలకు కారణం అదే.. వీడిన గుట్టు, క్వారంటైన్ లో గ్రామం

**జమ్మూ కాశ్మీర :**ఈ కేంద్రంలో బాధితులకు 24 గంటలు వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.
జమ్మూ కాశ్మీర్లో గడిచిన కొద్దిరోజులుగా ఒక గ్రామంలో చోటు చేసుకుంటున్న ఆకస్మిక మరణాల గుట్టు వీడింది. రాజోరి జిల్లాలో ఇప్పటి వరకు 17 మంది ఆకస్మికంగా మృతి చెందారు. దీనికి గల కారణాలు తెలియకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే చండీఘడ్ సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ (సిఎఫ్ఎస్ఎల్) బృందం ఆకస్మిక మరణాలు జరుగుతున్న బుధల్ గ్రామాన్ని సందర్శించింది.ఈ సందర్భంగా డాక్టర్ అమర్ జిత్ భాటియా సింగ్ నేతృత్వంలోని బృందం అనేక అంశాలను పరిశీలించి మరణాలకు గల కారణాలను గుర్తించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధికి గల కారణం వెల్లడైందని పేర్కొన్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని, వారంతా త్వరలోనే కోలుకుంటారని పేర్కొన్నారు. మరోవైపు స్థానిక వైద్యాధికారులు గ్రామాన్ని క్వారంటైన్ చేశారు. ఈ



కేంద్రంలో బాధితులకు 24 గంటలు వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ బృందం గుర్తించిన వివరాల ప్రకారం.. ఆకస్మిక మరణాలకు మెదడుకు హాని జరగడమే కారణంగా తెలుస్తోంది. ఫలితంగా మృతిచెందిన వారి నాడీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఈ సమస్య బారిన పడి ఆసుపత్రిలో చేరిన 9 మందిలో ఐదుగురు కోలుకుంటున్నాట్లు వైద్యులు వెల్లడించారు. ఈ వ్యాధి పట్ల ప్రస్తుతం ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగించేందుకు వైద్యాధికారులు చర్యలు చేపట్టారు. ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వ్యాధి గురించి అవగాహన కలిగిస్తున్నారు. ప్రజలు ఆహార పదార్థాలను పంచుకోవద్దని వైద్యాధికారులు సూచించారు. మరోవైపు గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో తక్షణ వైద్య సహాయం అందిస్తున్నారు.బాధిత కుటుంబాలకు పోషకాహారం అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. దుస్తులు, మందులు, పరిశుభ్రత పరికరాలను అందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం క్వారెంటెన్ కేంద్రంలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారు. మరోవైపు పోలీస్ శాఖ గ్రామంలో చోటుచేసుకుంటున్న మరణాలకు నేరపూరిత చర్యలు ఏవైనా కారణమై ఉండొచ్చనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రస్తుతం సంభవించిన మరణాలకు మెదడులో వచ్చిన మార్పులే కారణంగా గుర్తించారు.

# ఏపీ కొత్త డీజీపీగా మళ్లీ హరీశ్ కుమార్ గుప్తా?



**అమరావతి :**ప్రస్తుతం దావోస్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి తిరిగి రాగానే డీజీపీ నియామకంపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.ఏపీ డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తా మరోసారి బాధ్యతలు చేపట్టే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత డీజీపీ ద్వారకా తిరుమ లరావు ఈ నెల 31న రిటైర్ కానున్నారు. ఆయన స్థానంలో హరీశ్ కుమార్ గుప్తాను డీజీపీగా నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి తిరిగి రాగానే డీజీపీ నియామకంపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.డీజీపీ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న రిటైర్ కానున్నారు. ప్రస్తుతం డీజీపీతోపాటు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టరుగా ద్వారాకా తిరుమలరావు వ్యవహ రిస్తున్నారు. ఆయన పదవీకాలం మరోసారి పొడిగించాలనే ప్రతి పాదన కూడా పరిశీలిస్తున్నారని అంటున్నారు. అయితే ఇప్ప టివరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల పదవీకాలాన్ని పొడి గించారే తప్ప, డీజీపీల పదవీకాలాన్ని ఎప్పుడూ ఎక్స్ టెంట్ చే యలేదు. దీనివల్ల డీజీపీగా ద్వారకా తిరులమరావు రిటైర్ కావడం దాదాపు ఖాయమంటున్నారు. ఇక ఆర్టీసీ మేనేజిండ్ డైరెక్టరుగా ఆయన సేవలను పొడిగించే అవకాశాలు ఉన్నాయని సమాచారం. దీంతో కొత్త డీజీపీని నియమించడం అనివార్యంగా మారింది.ఐపీఎస్ సీనియార్టీ జాబితాలో అంజనీకుమార్, మాదిరెడ్డి ప్రతాప్, హరీశ్ కుమార్ గుప్తా మొదటి మూడుస్థానాల్లో ఉంటారు. అంజనీకుమార్ ప్రస్తుతం కేంద్ర సర్వీసుల్లో ఉన్నారు. దీంతో అగ్నిమాపక డీజీ మాదిరెడ్డి ప్రతాప్, హరీశ్ కుమార్ గుప్తా పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఎన్నికల సమయంలో అప్పటి డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డిని ఎన్నికల సంఘం తప్పించింది. ఆయన స్థానంలో కొత్తవారి నియా మకానికి సీనియార్టీ జాబితా ప్రకారం పేర్లు పంపాలని ఈసీ ఆదే శించింది. అప్పట్లో ద్వారకా తిరుమలరావు, మాదిరెడ్డి ప్రతాప్, హరీశ్ కుమార్ గుప్తా పేర్లను సీఎస్ సూచించగా, ఈసీ హరీశ్ కుమార్ గుప్తాకు అవకాశం ఇచ్చింది.ఈసీ ఆదేశాల ప్రకారం మే నెలలో డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీశ్ కుమార్ గుప్తా జూన్ వరకు బాధ్యతలు చేపట్టారు. జూన్ 12న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా ట్రాఫిక్ ఇక్కట్లు ఎక్కువయ్యాయి. వీఐపీల భద్రతపై డీజీపీ హరీశ్ కుమార్ సరిగా వ్యవహరించలేదని విమర్శలు వచ్చాయి. దీంతో ఆయనను తప్పించిన సీఎం చంద్రబాబు సీనియార్టీ ప్రకారం తొలిస్థానంలో ఉన్న ద్వారకా తిరుమలరావుకు అవకాశమిచ్చారు. ఇక ఇప్పుడు ఆయన రిటైర్ కావడం, హరీశ్ కుమార్ గుప్తా కూడా ఈ ఆగస్టులో రిటైర్ కానుండటంతో ఆయనకు తప్పనిసరిగా అవకాశం ఇవ్వాలని సీఎం ఆలోచిస్తున్నారని చెబుతున్నారు. ఇప్పుడు ఆయనకు అవకాశం ఇవ్వకపోతే ఆ తర్వాత చాన్స్ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో హరీశ్ కుమార్ గుప్తా నియామకం దాదాపు ఖాయమని ప్రభుత్వ వర్గాల సమాచారం. జమ్మూ కశ్మీరుకు చెందిన హరీశ్ కుమార్ గుప్తా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. సీనియార్టీ ప్రకారం ఆయన తర్వాత స్థానంలో పీఎస్ఆర్ ఆంజనేయులు, కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి ఉన్నారు. వీరిలో కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి ఇప్పటికే డీజీపీగా పనిచేశారు. ఇక పీఎస్ఆర్ పై ఆరోపణలు ఉండటంతో లేవంటున్నారు

# తిరుమలలో శారదా పీఠం కట్టడాల కూల్చివేత? షాకిచ్చిన హైకోర్టు

**తిరుమల:**విశాఖ శారదా పీఠానికి హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తిరుమలలో శారదా పీఠం నిర్మిస్తున్న భవనాల కూల్చివేతకు ఆదేశిస్తామని ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది.విశాఖ శారదా పీఠానికి హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తిరుమలలో శారదా పీఠం నిర్మిస్తున్న భవనాల కూల్చివేతకు ఆదేశిస్తామని ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది. గత ప్రభుత్వంలో నిబంధనలు ఉల్లంఘించి తిరుమల గోగర్భం డ్యాంకు ముప్పు తెచ్చేలా భవనాలు నిర్మించారని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారించిన హైకోర్టు అనుమతులు లేని నిర్మాణాలను ఉపేక్షించడానికి వీలు లేదని స్పష్టం చేసింది. ఈ కేసులో తామిచ్చే తీర్పు భవిష్యత్తులో అక్రమ నిర్మాణాలపై చర్యలకు ఒక ఉదాహరణగా నిలుస్తుందని తెలిపింది.తిరుమలలో వేద పాఠశాల, వైద్యశాల నిర్మిస్తామని గత ప్రభుత్వం హయాంలో టీటీడీకి విశాఖ శారదాపీఠం దరఖాస్తు చేసుకుంది. దీంతో గోగర్భం డ్యాం సమీపంలో భూములను అప్పటి టీటీడీ బోర్డు కేటాయించింది. అయితే టీటీడీ నుంచి భూములు తీసుకున్న శారదాపీఠం.. ఇచ్చిన స్థలం ఎక్కవ భూమిని ఆక్రమించి



నిబంధనలు అతిక్రమించి సెట్ బ్యాక్ లేకుండా భవనాలు నిర్మించింది. దీనిపై అప్పట్లో టీటీడీకి ఫిర్యాదులు వెళ్లినా పట్టించుకోలేదన్న విమర్శలు వినిపించాయి. విశాఖ శారదా పీఠాధిపతి గత ప్రభుత్వ పెద్దలకు బాగా సన్నిహితంగా మెలగడంతో అధికారులు సైతం అక్రమాలను చూస్తూ ఏమీ చేయలేకపోయారు.అయితే దీనిపై తిరుమల క్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది ఓంకార్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారించిన హైకోర్టు గత ఏడాది ఇదే సమయంలో భవన నిర్మాణాలపై స్టే విధించింది. అదేవిధంగా భవన నిర్మాణాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ అధికారులను ఆదేశించింది. ఇంతలో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో శారద పీఠం అక్రమాలపై అధికారులు ఉన్నది ఉన్నట్లు హైకోర్టుకు నివేదిక సమర్పించారు. దీనిపై తాజాగా హైకోర్టులో విచారణ జరగ్గా, అక్రమ నిర్మాణాలపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది.అనుమతులు లేని నిర్మాణాలను ఉపేక్షించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. ఆ భవనాల కూల్చివేతకు ఆదేశాలిస్తామని హెచ్చరించింది. ప్లానుకు విరుద్ధంగా నిర్మాణాలు ఎలా చేపడతారంటూ ప్రశ్నించిన ధర్మాసనం, అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు జరిపితే ఏం జరుగుతుందో ఈ కేసు ఒక ఉదాహకరణ కావాలని వ్యాఖ్యానించింది. అయితే ఈ కేసుపై కౌంటర్ వేసేందుకు అవకాశమివ్వాలని శారదాపీఠం తరపు న్యాయవాదిని కోర్టు అభ్యర్థించడంతో అందుకు అనుమతిస్తూ విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

# 100 కోట్ల ఓటర్ల దిశగా భారత్.. అరుదైన ఘనత సొంతం



**అమరావతి :**ఇదిలా ఉంటే భారత్ ప్రస్తుతం మరో అరుదైన ఘనతను దక్కించుకుంది. ప్రపంచంలో అత్యధిక ఓటర్లు కలిగిన దేశంగా భారత్ అవతరించింది.ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. చైనా ఈ జాబితాలో తొలి స్థానంలో ఉంది. కరోనా వల్ల 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు ఇప్పటివరకు జరగలేదు. అయితే అనధికా రికంగా ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో భారత్ టాప్ లోకి చేరినట్లు చెబుతున్నారు.భారత్ జనాభా ప్రస్తుతం సు మారు 140 నుంచి 150 కోట్ల మధ్య ఉన్నట్లు నిపుణులు చెబు తున్నారు. దీని ప్రకారం చైనా జనాభాను భారత్ ఎప్పుడో దాటే సింది. ఇదిలా ఉంటే భారత్ ప్రస్తుతం మరో అరుదైన ఘనతను దక్కించుకుంది. ప్రపంచంలో అత్యధిక ఓటర్లు కలిగిన దేశంగా భారత్ అవతరించింది. భారతదేశంలో సుమారు 100 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ప్రస్తుతం భారత్ లో 99.1 కోట్ల మంది జనాభా ఉన్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా వెల్లడించింది.గడిచిన ఏడాది జరిగిన లోక్సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 96.88 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. వీరిలో ఎక్కువ మంది యువతే ఉండడం గమనార్హం. గడిచిన ఆరు నెలల్లో మరో రెండున్నర కోట్ల మంది జనాభా పెరిగినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ క్రమంలోనే భారత దేశ ఓటర్ల సంఖ్య 99.1 కోట్లకు చేరుకుంది. వీరులో దాదాపు 21.7 కోట్ల మంది ఓటర్లు 18 నుంచి 29 ఏళ్లలోపు వయసు వారే ఉండడం విశేషం. భారత త్వరలోనే 100 కోట్ల మంది ఓటర్లతో రికార్డు సృష్టిస్తు ందని ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక ఓటర్లు కలిగిన దేశంగా భారత్ అవతరిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రపంచంలో ఏ దేశానికి సాధ్యం కానీ రికార్డును భారత సొంతం చేసుకోబోతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.


# భూమి లేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న**




**:-మరిపెడ** :ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు కచ్చితంగా ఉపాధి జాబ్ కార్డు 20 రోజుల పని దినాలు ఉండాలని నిబంధనలను తొలగించి భూమిలేని పేదలందరినీ అరవులుగా గ్రామ సభలో ప్రకటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జనవరి 23న గురువారం రోజున మరిపెడ మండలం తాళ్లవుకలు గ్రామంలో జరిగిన గ్రామ సభల లో సంఘం ఆధ్వర్యంలో నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు అనంతరం రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్భాటంగా తీసుకున్న ప్రజాపాలన దరఖాస్తుల లో భూమిలేని వ్యవసాయ కార్మికులు ఎంతమంది ఉన్నారో బహిరంగ ప్రకటన చేయాలని కోరారు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ బారశిస్తామన్న వాగ్దాన్ని వెంటనే అమలు చేయాలని గ్రామ సభల్లో 30 మంది 40 మంది లబ్ధిదారులను ప్రకటించి చర్యలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 52 లక్షల 78,000 జాబు కార్డు ఉండగా వాటిలో ఒక కోటి 11 లక్షల 31 వేల 234 మంది కూలీలు పని కోసం పేరు నమోదు చేసుకున్నారు వీరిలో ఒక సంవత్సరం 56 లక్షల 78, వేల 97 మంది కూలీలకు మాత్రమే పని కల్పించారు సగం మందిపైగా పని చూపలేకపోయారు ఇప్పుడు ప్రభుత్వం ఉపాధి కార్డు పని దినాలు లబ్ధిదారులను ప్రాతిపదికగా తీసుకోవడం అంటే లబ్ధిదారుల సంఖ్యను గురించి కూలీలకు అన్యాయం చేస్తున్నారని రాజన్న మండిపడ్డారు గత టిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో కొత్తగా ఒక్క జాబు కార్డు ఇవ్వలేదని పాత కార్డులో పిల్లల సంఖ్యను చేర్చలేదని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి పని పేదలకు దూరం చేయుటకు జాబ్ కార్డు కు ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ నెంబర్ లింక్ పేరుతో ఈ కాలంలో దేశవ్యాప్తంగా ఏడు కోట్ల ఐదు లక్షల కార్డును తొలగించి పేదలకు బిజెపి ప్రభుత్వం అన్యాయం చేసిందని వారన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పేదలను సమీకరించి ఆందోళన పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు ఈ నిరసన కార్యక్రమంలో సంఘం మండల నాయకులు గంధసిరి నగేష్ కొడగంటి సతీష్ కొత్త సైదులు మరియు లబ్ధిదారులు మలికంటి వెంకన్న డాక్టర్ లింగన్న బాణాల ఎల్లయ్య బాణాల లింగేష్ ఆకుల కిష్టయ్య శ్రీరాముల రామన్న వెంకటమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# పులిమామిడి గ్రామంలో ప్రశాంతంగా ముగిసిన గ్రామ ప్రజా పాలన




**23/1/2025** :నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలోని పులి మామిడి గ్రామపంచాయతీ దగ్గర ప్రజాపాలన గ్రామ సభలో, పాల్గొన్న మాజీ సర్పంచ్ చిన్న సూరయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నిరుపేద కుటుంబాలకు ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని అన్నారు ఆందోళన చెంది అవసరం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో, మండల అధికారులు, మాజీ సర్పంచ్ చిన్న సూరయ్య గౌడ్, వైస్ ఎంపీ పి,ఎల్ల గౌడ్, మరియు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు

# మక్తల్,15, వార్డ్, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ దరఖాస్తుల సేకరణ




**,23/1/2025/ నారాయణపేట జిల్లా మక్తల్ మండల్** :రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకై మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు . మక్తల్ మున్సిపాలిటీ 15వ వార్డులో కొత్త ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు మరియు కొత్త రేషన్ కార్డ్ దరఖాస్తులు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు. కోళ్ల వెంకటేష్ ఎక్స్ ఎంపిటిసి .కావాలి రాజేందర్. పాన్ షాప్ ఆంజనేయులు .కావలి బుజ్జప్ప. మునిసిపాలిటీ సిబ్బంది

# బడా బాబుల పాలవుతున్న ప్రజాధనం దివాలా పేరుతో బ్యాంకులకు టోకరా

**గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు అరికట్టాలి**
**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య**



**-మరిపెడ** :బిజెపి కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ బడా బాబులకు 16 లక్షల 11 వేల కోట్ల రూపాయలను మాఫీ చేసి వారిని మరింత ధనవంతులను చేసిందని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య అన్నారు జనవరి 23న మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో సిపిఎం శాఖ సమావేశం గ్రామ నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ కార్పొరేట్లు బ్యాంకులో అప్పులు తీసుకొని వ్యాపారాలు నడిపి దివారా తీశారని వారిని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని వారు సంపదకు సృష్టికర్తలని వారికి వత్తాసు పలుకుతూ వారు తీసుకున్న రుణాలను మాఫీ చేసి పేదలపై భారాలు మోపి పేదలను మరింత దరిద్రంలోకి నెట్టివేశారని వారు అన్నారు రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి కుట్ర పన్నుతు ఎంపీలు మంత్రులు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు ప్రజలు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి బిజెపి మతోన్మాద విధానాలను ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఎంపికలు జరుగుతున్న అవకతవకలను అరికట్టి పార్టీలకతీతంగా పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పేదలను సమీకరించి దశల వారి ఆందోళనలు చేస్తామని అన్నారు ఈ సమావేశంలో సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ మండల నాయకులు బాణాల రాజన్న బోడపట్ల రాజశేఖర్ శాఖ కార్యదర్శి షేక్ షరీఫ్ గ్రామ నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి షేక్ ఇమామ్ సాబ్ బయ్య సురేష్ యామిని నారాయణ వడ్లకొండ ఉప్పలయ్య భయ్యా ప్రమీల తదితరులు పాల్గొన్నారు


# అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వారు కాదు"అందరివాడు

**అందే బాబయ్య" బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**
**అంబేద్కర్ ని అడుగడునా అవమానం చేసింది కాంగ్రెస్ పార్టీ**
**యెంకనోళ్ళ వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**షాద్ నగర్ జనవరి 23:**బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, సంవిధాన్ గౌరవ్ అభియాన్, కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కొందుర్గ్ మండలం చిన్న ఉమ్మెంతల్ లో కొందుర్గ్ మండలం ఎస్సీ మోర్చ,అద్యక్షులు కృష్ణ అధ్యక్షతన ఎస్సీ కాలనిలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర6 కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటేష్ మరియు బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు విట్యాల నరసింహ, కొందుర్గ్ మండలం మాజీ అధ్యక్షులు బోయ శంకర్,శేఖర్,ఎస్సీ మోర్చ ఫరూఖ్ నగర్ అద్యక్షులు సంగెం శ్రీకాంత్,షాద్ నగర్ మున్సిపల్ ఎస్సీ మోర్చ అద్యక్షులు గంగాపురం సురేష్ తదితరులు పాల్గొన్నారుఅందే బాబయ్య"ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందినవారు కాదని,అంబేద్కర్ అందరి వాడని,ఆయన రచించిన రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరం అనుభవిస్తున్నాం అని ఆయన ఆశయాలకు అనుగుణంగా కేంద్రంలో బీజేపీ పార్టీ పరిపాలిస్తుంది అని అన్నారునరేంద్ర మోదీ ప్రధాని అయిన తరువాత బడుగు బలహీన వర్గాల జీవన విధానంలో మార్పు వచ్చిందని,గతంలో ఈ దేశాన్ని యాభై ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ దళితులను ఒక ఓటు బ్యాంకు గా మాత్రమే ఉపయోగించుకుందని,కానీ వారి అభివృద్ధి మరిచిందని తెలిపారుయెంకనోళ్ళ వెంకటేష్" మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని అడుగడునా అవమానం చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ అని,ఎన్ని విధాలుగా వీలైతే అన్ని విధాలుగా అంబేద్కర్ ని అవమానం చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారుఅంబేద్కర్ కి రాజ్యాంగ ముసాయిదా కమిటీ లో చోటు కల్పించకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ అవమానిం చిందని, బడుగు బలహీనర్గాలకు ఓటు హక్కు కల్పించే విషయంలో బాబా సాహెబ్ అంబేద్కర్, గాంధీ నెహ్రూ లతో విభేదించాడని,లండన్ లో అమెరికా లో రెండు పి ఎస్ డిలు చేసిన అంబేద్కర్ ను రెండు సార్లు పార్లమెంట్ కు పంపకుండా అడ్డుకోవడానికి అంబేద్కర్ కు వ్యతిరేకంగా ప్రచారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దని అన్నారుఅంబేద్కర్ పోటో పెట్టకుండా అవమానించారని,ఆయనకు భారత రత్న ఇయ్యకుండా అవమానించారని,అంబేద్కర్ చనిపోతే డిల్లీలో ఆయనకు ఆరు అడుగుల జాగ ఇవ్వకుండా ఆయన స్మారక స్థూపం ఏర్పాటు చేయకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారుబీజేపీ ప్రభుత్వ హయంలో పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో అంబేద్కర్ పోటో ఏర్పాటు చేసి,ఆయనకు భారత రత్న తో గౌరవించింది బీజేపీ పార్టీ అని,డిల్లి లోని అంబేద్కర్ నివాసం తో పాటు, లండన్ లో ఆయన చదివిన స్థలం,అంబేద్కర్ స్వస్థలం,ఆయన మరణించిన స్థలం,ఆయన బౌద్ధ మతం స్వీకరించిన ఐదు స్థలాలను నరేంద్ర మోదీ పంచ తీర్థాలుగా తీర్చిదిద్ది పర్యాటక కేంద్రాలుగా ఏర్పాటు చేసిన ఘనత బీజేపీ పార్టీ కే చెందుతుందని అన్నారుభారత రాజ్యాంగానికి తూట్లు రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ వారి అవసరాలకు అనుగుణంగా 75 సార్లు మార్చుకున్నారని, అంబేద్కర్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ కి లేదని మండిపడ్డారు.

# ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగివుండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు







**తేదీ, జనవరి 23, 2025– నిర్మల్:** జిల్లా కేంద్రంలో గురువారం రోజున పట్టణంలోని స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాహన చోదకులందరికీ కంటి చూపు అత్యంత కీలకమన్నారు. ఇటువంటి కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వాహనచోదకులందరికీ కంటి పరీక్షలను నిర్వహించడం ద్వారా దృష్టిలోపాలను గుర్తించి, దానికి అనుగుణంగా చికిత్సలను తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. రెండు రోజులపాటు చేపట్టనున్న కంటి వైద్య శిబిరంలో భాగంగా వీలైనంత ఎక్కువ మంది వాహన చోదకులకు కంటి పరీక్షలను నిర్వహించాలన్నారు. అంతకుముందు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన రవాణా శాఖ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. రోడ్డు ప్రమాదాల బారినపడి, ఇతర అనారోగ్య కారణాల వల్ల ఎంతోమంది సరైన సమయానికి రక్తం దొరకక మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్మల్ ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, తగిన చర్యలను చేపట్టడం ద్వారా 20 వరకు ప్రమాదకర ప్రాంతాలను ప్రమాద రహిత ప్రదేశాలుగా మార్చినట్లు తెలిపారు. ప్రమాదకర డ్రైవింగ్, హెల్మెట్ లేని డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. పోలీసు శాఖ సహకారంతో ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి వచ్చిన పోశెట్టి అనే వృద్ధుని చేతిలో హెల్మెట్ ను గమనించిన కలెక్టర్ ఆయనను అభినందించారు. ప్రతి ఒక్కరు పోశెట్టిని ఆదర్శంగా తీసుకొని ద్విచక్ర వాహనాన్ని నడిపే సమయంలో ఎల్లప్పుడూ హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్లు ముర్తాజ అలీ, రానాశ్రీ, అక్షయ్, రజినీకాంత్ లు, డిఎంహెచ్ఓ రాజేందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ కుమార్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో గుర్తింపు పొందాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు

**పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి**
**కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు**







**తేదీ, జనవరి 23, 2025 నిర్మల్ జిల్లా** :లో గురువారం రోజున స్థానిక సోఫి నగర్ సమీపంలోని నిర్మల్ గ్రామీణం, సోన్ కేజీబీవీ పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని నిశిత పరిశీలన జరిపారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహారం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతిరోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన సరుకులు, నాసిరకం కాంగాయలను వినియోగించకూడదని, కోడిగుడ్ల నాణ్యతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. నాసిరకమైన బియ్యం, వంట నూనె, ఇతర సరుకులు సరఫరా చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు.అనంతరం తరగతి గదిలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మమేకమై వారికి అభ్యాసం, లక్ష్యాలు, సబ్జెక్ట్ ల వారీగా పాఠాలు బోధించి సూచనలు చేసారు. విద్యార్థులు తమ పాఠాలను సమర్థవంతంగా చదవడం, సమయ పాలన పాటించడం ముఖ్యమని సూచించారు. భవిష్యత్తు లక్ష్యాలు స్పష్టంగా నిర్ణయించుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. పరీక్షల సమయంలో ఆందోళన లేకుండా విశ్వాసంతో ఉండాలని ప్రోత్సహించారు. గణితం ప్రశ్నలను అడిగి విద్యార్థులతో బోర్డు పై జవాబులను చేయించారు. సబ్జెక్ట్ ల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలనీ ఉపాధ్యాయులకు కలెక్టర్ అభిలాష్ అభినవ్ సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారుఈ కార్యక్రమంలో కేజీబీవీల కోఆర్డినేటర్ సలోమి కరుణ, ప్రత్యేక అధికారులు సుజాత, లతాదేవి, తహసిల్దార్ రాజు, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం,
జనవరి 24, 2025
తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



## ఆర్టీఐ లైవ్, ఆర్టిఐ నిఘా న్యూస్, స.హచట్టం 2005 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్



**సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల జనవరి 23,** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పురపాలిక స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచార హక్కు రక్షణ చట్టం – 2005, ఆర్టిఐ లైవ్, ఆర్టిఐ నిఘా న్యూస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై రవీంద్ర నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది సామాన్యుడి చేతిలో వజ్రాయుధమని, ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారాన్ని సేకరించి అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని అలాగే ప్రతి అధికారి పారదర్శకత –జవాబుదారి తనంతో పని చేయాలని, అలాంటప్పుడే సమ సమాజ నిర్మాణం ఏర్పడుతుందని వారన్నారు. పత్రికలు,చానళ్లు ప్రజలకు ఆర్థికంగా రాజకీయంగా సంస్కృతి పరంగా విజ్ఞానాన్ని అందిస్తూ, తన మన భేదం లేకుండా ఉన్నది ఉన్నట్టుగా తెలియజేసే సాధనాలు. ప్రపంచ నలుమూలల లో జరిగే సంఘటనలను వార్త రూపంలో సేకరించి, సమాజానికి తెలియజేస్తూ, పౌరులను చైతన్యపరిచే సాధనాలుగా ముఖ్య భూమికను పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడాలి భాస్కరరావు, ఆర్టిఐ లైవ్ న్యూస్ చైర్మన్ చందమల్ల సుధాకర్, ఆర్టిఐ లైవ్ న్యూస్ రిపోర్టర్ నందిపాటి గురవయ్య,ఆర్టిఐ యాక్టివిస్ట్ అవుట నాగరాజు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి స్థావరాలపై దాడులు : కాగజనగర్ ఎక్సైసిస్ సి ఐ



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జనవరి 23,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలంలోని లంబ డిహెట్టి, రణవెల్లి గ్రామాల్లోని నాటు సారా యి స్థావరాలపై దాడులు నిర్వహించి (60) లీటర్ల నాటుసారాయిని, నాటు సారాయి తయారీలో వాడే (30) కిలోల బెల్లమును, (10) కిలోల పటికని స్వాధీన పరచుకుని, (6) కేసులు నమోదు చేసి (4000) లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి నాటు సారాయి, గంజాయి మరియు మత్తు పదార్థాల వలన కలిగె దృష్ప్రభావాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడమైనది. (8) మంది నేరస్తులని చింతలమానేపల్లి తహశీల్దార్ మునావర్ షరీఫ్ గారి ముందర బైండోవర్ చేసినట్టు కాగజనగర్ ఎక్సైస్ సి ఐ , రవి తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు పి.లోభానంద్, ఐ.సురేష్, పి.రాజేశ్వర్ మరియు సిబ్బంది పాల్గొన్నట్టు తేలిపారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన నేరేడుచర్ల తహసిల్దార్ సైదులు



**సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల జనవరి 23,** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పురపాలిక స్థానిక తఖసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం – 2005, ఆర్టిఐ లైవ్, ఆర్టిఐ నిఘా న్యూస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్ సైదులు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు.సమాచార హక్కు చట్టం అనేది సామాన్యుడి చేతిలో వజ్రాయుధమని, ప్రతి పౌరుడు అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడం కోసం అహర్నిశలు ప్రయత్నించాలని, అలాగే ప్రతి అధికారి పారదర్శకత – జవాబుదారితనంతో పని చేయాలని, అలాంటప్పుడే సమ సమాజ నిర్మాణం ఏర్పడుతుందని వారన్నారు. పత్రికలు,చానళ్లు అంటే ప్రపంచ సమాచారాన్ని సంఘటనలను వార్త రూపంలో సేకరించి, సమాజానికి తెలియజేస్తూ, పౌరులను చైతన్యపరిచే సాధనాలుగా ముఖ్య పాత్ర ను పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడాలి భాస్కరరావు, ఆర్టిఐ నిఘా న్యూస్ ఎడిటర్ చందమల్ల సుధాకర్, ఆర్టిఐ లైవ్ న్యూస్ రిపోర్టర్ నందిపాటి గురవయ్య,
ఆర్టిఐ యాక్టివిస్ట్ అవుట నాగరాజు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండల కేంద్రంలో గ్రామ సభలో ఆందోళన చేసిన గ్రామస్తులు



**గుర్రంపోడు : జనవరి 22** :నల్లగొండ జిల్లా నాగా ర్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండల కేంద్రంలో గురువారం నాడు గ్రామ సభలో గందరగోళం ఏర్పడింది ప్రజా పాలనలో తాము చేసుకున్న దరఖాస్తులు గల్లంతయ్యా యని, లబ్ధిదారుల ఎంపికలో తమ పేర్లు లేవని అసలు తమ దరఖాస్తులే అధికారుల వద్ద లేవని,మా దరఖాస్తులు చెత్త కుప్పలో వేశారని, అనర్హులను లబ్ధిదారుల జాబితాలో చేర్చారని అధికారులకు,గ్రామస్తులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ దశలో పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మరియు గుర్రంపోడు మండల స్పెషల్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఎవరైనా దరఖాస్తుదారుల పేర్లు లేనట్లయితే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని,గుర్రంపోడు మండలం పేరు మీద 24 వేల రేషన్ కార్డులు దరఖాస్తులు వచ్చాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంజుల, ఎస్సైపసుపులేటిమధు,అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మాజీ శాసనసభ్యుడు బిరుదు రాజమల్లుకు ఘన నివాళి



**ఓదెల : జనవరి 24** :పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనురు రైల్వే గేట్ వద్ద ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో, పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. వారి మృతి తీరని లోటు.ఎంతోమంది బీసీలను రాజకీయంగా ఎదగడానికి ప్రోత్సహించిన నాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంచం మల్లయ్య,, రాష్ట్ర కార్యదర్శి కందులసదాశివ్, మాజీవార్డ్ నెంబర్ పల్లపు కొమురయ్య,బండారి చంద్రయ్య,కందుల అశోక్,మాడిశెట్టి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటీ సమావేశాలు జయప్రదం చేయండి

**హైదరాబాద్ :జనవరి 23,** ఈనెల 31వ తేదీన వరంగల్ లో జరిగే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తిచేశారు గురువారం నాడు వారు హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో దేశవ్యాప్తంగా జరగబోయే జనగణనలో, కులగణన చేపట్టాలని, తద్వారా ఏ ఏ కులాలకు సంబంధించిన స్పష్టమైన సంఖ్య ప్రభుత్వం దగ్గరకు వస్తుందని,తద్వారా ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ తో పాటు, బడ్జెట్లోని నిధులను అలాగే విద్య,వైద్య,ఉద్యోగాలలో రిజర్వేషన్ తో పాటు ఉద్యోగుల ప్రమోషన్లలో కూడా అంతే నిష్పత్తి ప్రకారం న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.దేశ జనాభాలో 56% ఉన్న బీసీలకు కేంద్రంలో మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, దశాబ్దాల తరబడి విజ్ఞప్తి చేస్తున్నా పాలకుల చెవికి ఎక్కడం



లేదని, బీసీ వ్యక్తి ప్రధాని గా ఉన్నాడని బిజెపి వారు చెప్పుకుంటున్నారని కానీ నరేంద్ర మోడీ బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, తను ప్రధానమంత్రిగా ఎన్నికయ్యే నాటికి అతను ఓసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని, ప్రధానమంత్రి అయిన తర్వాత తనకున్న రాజకీయ పలుకు బడితో తనసామాజిక వర్గాన్ని బీసీలకు మార్చాడని, అందువల్లనే ఆయన బీసీల వ్యతిరేకి అని ఆయన అన్నారు.
బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బీసీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి ఇట్టి సమావేశంలో ప్రస్తావించి, వాటి సమస్య పరిష్కారం కొరకు చేపట్టబోయే పోరాట కార్యక్రమాలను రూపొందించడం కొరకు ఇట్టి సమావేశాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఆఫీసు బేరర్లు, తెలంగాణలోని 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, ఆయా జిల్లాల కన్వీనర్లు 31వ తేదీ ఉదయం 10:30 గంటలకు వరంగల్ లోని శివనగర్ లో ఉన్న సిపిఐ కార్యాలయం తమ్మెర భవన్ కు హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఎంపీడీవో మరియు ఎస్ఐ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ





**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 23,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూ రు మండల కేంద్రంలో గురు వారం రోజున మండల అభివృద్ధి అధికారి గౌరీ శంకర్, మండల ఎస్సై కొట్టె ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఆర్టిఐ లైవ్ న్యూస్ ఛానల్ మరియు ఆర్టిఐ నిఘా డిజిటల్ దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఎల్లప్పుడూ వాస్తవాలను ప్రజల వద్దకు చేరుస్తూ, నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజాదారణ పొందిన పత్రికలు అని అభినందించారు. అదేవిధంగా జనాలను చైతన్యపరుస్తు నిజాయితీగా ప్రశ్నించే ధైర్యాన్ని ఇచ్చిం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియు ఎస్ఐలతో పాటు ఏపీవో రాజన్న,ఈసీ రజనీ కాంత్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రాజలింగు, లైవ్ న్యూస్ రిపోర్టర్ కుమ్మరి లింగయ్య పాల్గొన్నారు.

## కమ్మర్గం లో ప్రజాపాలన గ్రామ సభ,అర్హులందరికీ సంక్షేమ పథకాలు



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జనవరి 23** :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ నియోజకవర్గం దహేగాం మండలం లోని కమ్మర్పల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహి ంచడం జరిగింది. రైతు భరోసా, ఇందిరమ్మ ఇం డ్లు, అర్హులైన రేషన్ కార్డ్ కొత్త లిస్ట్ గ్రామస్థులకు చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ ఎమ్మార్వో లలిత ఆర్ ఐ శ్రుతి,వ్యవసాయ శాఖ ఏఈఓ వంశీ ., లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట గ్రామసభలో ప్రజలకు అధికారులకు మధ్య వాగ్వివాదం



**దమ్మపేట : జనవరి 23 ,**:దమ్మపేట మండలం , దమ్మపేట గ్రామంలో గ్రామ సభలో రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్ల , రేషన్ కార్డు సవరణ ,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు గ్రామ సభ ఏర్పాటు చేయటం జరిగింది .ఈ సభలో ప్రజలకు అధికారులకు వాగ్వివాదం చోటుచేసుకుంది.ప్రజా పాలన గ్రామ సభలో అర్హులైన పేద వారికి న్యాయం జరగకపోగా, అన్నార్హులైన వారికి ఇందిరమ్మ సమగ్ర సర్వేలో పేర్లు రావటం గమనార్హం.ఈ గ్రామములో వున్నవారికి కాకుండా వలస వచ్చిన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వటం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు .ఈ విషయంలో ప్రజల పక్షాన మాట్లాడే నాయకులను అడ్డగించారు పోలీసు అధికారులు. కొన్ని రోజుల క్రితం నిరుపయోగంగా వున్న డబల్ బెడ్ రూంలో నిరుపేదలు నివాస గుడిసెలు ఏర్పరుచుకున్నా రు. ఈ గుడిసెలు అధికార బలంతో గుడిసెలు తీసివేశారు. తీసివేసిన రోజు మండల తహసిల్దార్ పోలీసు వారు మీకు న్యాయం చేస్తాము అని హామీ ఇచ్చారు. కానీ ఈ రోజు జరిగిన గ్రామ సభలో నిలువునా నిడ లేకుండా పోయిన ప్రజలు, అధికారులను పోలీసు యంత్రాంగాన్ని . ప్రశ్నించగా అధికారులు సమాధానం చెప్పలేకపోయారు.

## పోత్కపల్లి నూతన ఎస్సై రమేష్ ని సన్మానించిన మాజీ సర్పంచులు నాయకులు



**ఓదెల : జనవరి 24:**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని ,పొత్కపల్లి పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన, ఎస్ఐ రమేష్ కలిసిన ఓదెల మండల మాజీ సర్పంచులు, నాయకులు,ఎస్ఐ కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సమ్మిరెడ్డి, దామోదర్ రెడ్డి, గుంటి శ్రీనివాస్, రవి, ఓదెలు నాయకులు,పుల్లూరి పృథ్వీరాజ్,వెంకట్ రెడ్డి,రమేష్,నరేష్,ఎల్లయ, తదితరులు పాల్గొన్నారు.

## జోహార్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంటూ హోరెత్తిన సాలూరు



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,జనవరి 23** మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని చెప్పిన దేశభక్తి పరాయణుడు ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని ఏర్పాటుచేసిన పోరాటయోధుడు. రియల్ హీరోగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని వక్తలు పేర్కొన్నారు. స్థానిక సాలూరు టౌన్ బోసు బొమ్మ సెంటర్ వద్ద గ్రీన్ వరల్డ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు సంతోష్ కుమార్ శర్మ పాణిగ్రాహి ఆధ్వర్యంలో ఘన నివాళు లు అర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పిరిడి రామకృష్ణ, బేవర నాగార్జున, శ్రావణ్ కుమార్, అఖిల్, సారిక హేమంత్, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ అమర్ రహే అని నినాదాలు చేశారు.

## సాలూరు డంపింగ్ యార్డ్ కి అసలేమైంది ఒక వైపు దూళి మరో వైపు పొగ



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జనవరి 23,**సాలూరు డంపింగ్ యార్డు లో ప్లాస్టిక్ చెత్త ను ప్రతి రోజు కాల్చడం, తగల బెట్టడం వలన కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ వంటి ప్రాణాంతక విషవాయువులు డంపింగ్ యార్డ్ చుట్టూ కొన్ని కిలోమీటర్ల వరకు వ్యాపిస్తూ శ్రీనివాస కాలనీ, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, గాంధీనగర్ దుగ్గసాగరం, కార్తీక మానస లే ఔట్ ల లో నివసిస్తున్న ప్రజలు మరియు కామాక్షి అమ్మవారి దేవాలయం భక్తులు విష గాలిని పీల్చడం ద్వారా అనారోగ్యానికి గురి అవుతున్నారు. వ్యర్థాల ద్వారా సేకరించిన ప్లాస్టిక్ ను కాల్చడం చట్ట రీత్యా నేరం. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిన ప్రభుత్వ సంస్థలైన సాలూరు మున్సిపాలిటీ అధికారులు ఇలా కాలుష్యాన్ని సృష్టించడం ప్రజల ఆరోగ్యం దెబ్బ తీయడం సరి కాదు. ఒక సంవత్సర కాలంగా అనేకసార్లు ఈ సమస్య మీద మీడియాలో వచ్చినప్పటికీ చుట్టుపక్కల ప్రజలు ఫిర్యాదులు చేసినప్పటికీ తూతూ మంత్రంగా సమస్యను పరిష్కరించామని చెప్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదు. డంపింగ్ యార్డ్ లో చెత్తను వేరుచేసి రీసైక్లింగ్ కొరకు పంపించాల్సి ఉన్నప్పటికీ అలా చేయకుండా డంపింగ్ యార్డ్ లో ప్లాస్టిక్ దంపు చేసి మండించడం ఏమిటని పరిసర ప్రాంత ప్రజలు ఆవేదన చెందుతున్నారు.
అసలు ప్లాస్టిక్ తో కూడిన చెత్తను కాల్చమని పైనుంచి ఆదేశాలు ఉన్నాయా? కాల్చడం వల్ల వాళ్లకు వచ్చిన లాభమేమిటి?గుర్తు తెలియని వ్యక్తులు కాల్చుతుంటే నివారించే చర్యలు తీసుకుంటున్నారా? పరిసర ప్రాంత ప్రజలకు కావాలనే ఇబ్బంది గురి చేస్తున్నారా?
ఇలా అనేక ప్రశ్నలకు సమాధానాలు లేవు. ఈ సమస్యను పరిష్కరించే అధికారులు తక్షణం స్పందించాలని ప్రజలు కోరుతున్నారు...స్థానిక సంబంధిత ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ సమస్యను మంత్రి దృష్టికి చేరవెయ్యడం జరగుతుందని జనసేన నాయకుడు శివకృష్ణ తెలియజేశారు.

## హైదరాబాద్ హైకోర్టు అడిషనల్ అడ్వకేట్ తేరా రజినీకాంత్ రెడ్డి నీ మర్యాదాపూర్వకంగా కలిసిన,హైకోర్టు అడ్వకేట్ కట్టెబోయిన అనిల్ కుమార్



**గుర్రంపోడు: జనవరి 22** :ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మన నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రాంతవాసి న్యాయస్థానం లో గొప్ప పదవిని చేపట్టడం గర్వకారణంగా ఉందని సంతోషం వ్యక్తం చేసి అంబేద్కర్ పుస్తకాన్ని బహుకరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా రజనీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అనిల్ కుమార్ గత కొన్ని సంవత్సరాలు గా సాగర్ నియోజకవర్గం లో చేపడుతున్న వివిధ సామాజిక సేవలను ముఖ్యంగా యువత కోసం, పేద వర్గాల కోసం చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడారు. అదే విధంగా భవిష్యత్తు లో న్యాయవాది వృత్తి లో గొప్ప స్థానానికి చేరుకోవాలని అభిలాషించారు.

# నగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణం అభివృద్ధి

**ఉద్యోగ, ఉపాది అకాశాల కల్పనపై ప్రేత్యేక ద్రుష్టి**
**ప్రజాసమస్యలను గుర్తించి పరిస్కారానికి కృషి చేస్తున్నాం**
**విమానాశ్రయం నిర్మాణానికి తొలి అడుగుపడింది**
**కార్పొరేషన్ ఏర్పాటుతో కొత్తగూడెం దశ మారాబోతోంది**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**మున్సిపాలిటీలో రూ.6.32కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23 :**కొత్తగూడెం నగరాలు, మహానగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణాన్ని అభివృద్ధి చేసి మెరుగైన సౌకర్యాలతో కార్పొరేట్ స్థాయి ఆవాస ప్రాంతంగా తీర్చి సిద్ధేందుకు కృషి జరుగుతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 11వార్డుల్లో రూ.6.32కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. పూర్తయిన పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సంద ర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతం, గిరిజన పల్లెలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెంను సుం దర పట్టణంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. విద్య, వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితికి తావివ్వబోమన్నారు. కొత్తగూ డెం కార్పొరేషన్ ఏర్పాటుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరు గుపడతాయని, నూతన పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థల ఏర్పా టుకు బాటలుపడతాయన్నారు. విమానాశ్రయం ఏర్పాటుకు తొలి అడుగుపడిందని, అందుకు సంబందించిన పనుల వేగవం తంకోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ, నాణ్యతతో నిర్మాణాలు జరిగేలా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, డిఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమ లయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, మోరే రూప, నీలా వతి, మమతా, ఉమారాణి, శ్రీవల్లి, సత్యభామ, భండారి, వ నజ, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, సత్యనారా యణా చా రి,నా యకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పల్లపోతు సాయి, అబిద్, ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, జె గట్టయ్య, నేరెళ్ల రమేష్, ధనలక్ష్మి, గడ్డం ప్రభాకర్, గుత్తుల శ్రీని వాస్, రాకేష్, ఇర్ఫాన్, కె కిశోరె, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజెన్స్ ని కన్వర్షన్ చేయాలి. 20, వేల మంది కార్మికుల జీవితాలతో ఆటలాడుకోవద్దు:ఐ ఎఫ్ టి యు నేత జె.సీతారామయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23 :**తెలంగాణ ట్రాన్స్కో జెన్కో డిస్కంలో ఉన్న 20వేల మంది ఆర్టిజన్స్ కార్మికులను కన్వర్షన్ చేయాలని పాల్వంచలో కేటీపీఎస్ సెంటర్లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న కార్మికుల దీక్ష శిబిరాన్ని సందర్శించి భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టి.యు జిల్లా బృందం పాల్గొని పద్ధతి తెలియజేశారు.అనంతరం భారత కార్మిక సంఘాల సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జే సీతారామయ్య మాట్లాడుతూ స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఆర్టిజన్కి ఇంక్రిమెంట్ గ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలని కానీ ఇంతవరకు ఇవ్వలేదని శతకాలు చేసిన పెద్ద సంఘాల నాయకుల ఇంత వరకు ఎందుకు ఇప్పించ లేకపోయారో సమాధానం చెప్పాలని వారు అన్నారు ఈ సమస్యలపై గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో చలో హైదరాబాద్ కార్యక్రమం చేస్తే ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి వచ్చిన పది రోజుల్లోనే పర్మినెంట్ చేస్తామని ప్రగల్భాల్ పలికి ఈరోజుకు కనీసం ఆ ఫైలు హుసేత్తు కూడా చూడకుండా చేస్తున్నాడని వారన్నారు గత వారం రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న అనేక ఆందోళన చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం కురిసినట్టుగా వ్యవహరి స్తుందని వారు అన్నారు. సంస్థ కోసం ప్రాణాలు కోల్పోతున్నది ఆర్టిజన్ కార్మికులనని అందుకే విద్యార్హతలను బట్టి జేఎల్ఎం జె పి ఏ జూనియర్ అసిస్టెంట్ సబ్ ఇంజనీర్ ఆఫీస్ సవార్డినేటర్ తో పాటు చదువుకు తగ్గ పోస్టులు ఇవ్వాలని వారు అన్నారు 20000 మంది ఆర్టిజన్ కార్మికులని కనువర్ధన్ చేయడం వల్ల విద్యుత్ సంస్థ పైన గాని రాష్ట్ర ప్రభుత్వం పైన గాని ఎలాంటి ఆర్థిక భారం పడదని వారు అన్నారు ఒకే సంస్థల రెండు రకాల సర్వీసు రూల్స్ ఉండడం కూడా సరైనది కాదని దీన్ని వెంటనే మార్చాలని వారు అన్నారు.. విద్యుత్ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షల డిమాండ్స్ న్యాయ మైనవి అని వాటిని రాష్ట్ర ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కరించి ఆర్టిజన్ కార్మికుల్ని కాన్వర్స్న్ చేయడానికి అవకాశాలు ఉన్నప్పటికీ ఇది చేయడం లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు, భవన నిర్మాణ జిల్లా అధ్యక్షులు ఎర్రం శ్రీను, పాల్వంచ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ .భాస్కర్ కె.నరసి ంహారావు, కృష్ణ,శ్రీను,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తాం

**ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం**
**మండల స్పెషల్ ఆఫీసర్ అఫ్జల్ బేగం**



**ఎల్లారెడ్డిపేట: జనవరి 23 :**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హు లైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం మండల స్పెషల్ ఆఫీసర్ అఫ్జల్ బేగం లు అన్నారు,ఈ సందర్భంగా సాబేరా బేగం, అఫ్జల్ బేగం లుమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పేదలందరికి రేషన్‌కార్డులు ఇవ్వాల ని నిర్ణయం తీసుకున్నామని, జనవరి 26 నుంచి రాష్ట్రంలో అర్హత కలిగిన చివరివ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చేవరకు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు చేసుకో వాలని, అర్హత ఉన్న వారికి కార్డులు మంజూరు చేస్తామన్నారు. రైతు భరోసా కింద రైతులకు ఎకరాని కి రూ.12వేలు ప్రభుత్వం వ్యవసాయ యోగ్య మైన భూములకు రైతులకు రైతు భరోసా అందజేస్తుందన్నారు, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు,బిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఎన్ని అమలు చేసిందని అదేవిధంగా రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు,
ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కావాలని ప్రతిపక్ష నాయకులు సూచనలు, సలహాలు చేయకుండా గ్రామసభల్లో ప్రజ లను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళు మంజూరు చేస్తామన్నారు, కాంగ్రెస్ ప్ర భుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంటే ప్రతి పక్ష నాయకులకు అబద్ధాలు మాట్లాడుతన్నారని వారు విమర్శించారు, ఇందిరమ్మ ఇళ్లు , రైతు భరోసా, రేషన్ కార్డులు , భూమిలేని ఉపాధి కూలీలు వారి పేర్లు లిస్టులలో రాకపోతే ఆందోళన చెందవలసిన అవసరం లేదని మీసేవ ద్వారా ఎమ్మార్వో ఆఫీసులో ఎంపీడీవో ఆఫీసులో మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వెంకట నరసింహ రెడ్డి ఆర్ ఐ సంతోష్, ఈవో ప్రవీణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, పందిర్ల లింగం గౌడ్ , పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు రాములు, బండారి బాల్రెడ్డి , ఎడ్ల రాజ్ కుమార్, మెగి నరసయ్య, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్, బిజెపి బిఆర్ఎస్ , పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు ,

## విమానయాన బృందం పర్యటన శుభపరిణామం

**సానుకూల నివేదిక అందిస్తారని ఆశిస్తున్నా**
**విమానాశ్రయం ఏర్పాటుకు గరీబీపేట ప్రాంతం అనుకూలం**
**రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రేత్యేక ద్రుష్టి సారించాలి**
**విమానాశ్రయం అధ్యయన బృందంతో భేటీఐన ఎమ్మెల్యే కూనంనేని**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23 :**కొత్తగూడెం కొత్తగూడెం ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు కావాల్సిన పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు పౌర విమానయాన ప్రతినిధులు కొత్తగూడెంలో పర్యటించడం శుభ పరిణామని, బృందం పర్యటనతో విమానాశ్ర యం ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైనట్లేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబ శివరావు అన్నారు. గరీబ్ పేట ప్రాంతాల్లో అధ్యయన బృందంతో గురువారం భేటీ ఐన కూనంనేని ఇక్కడి పరిస్థితులను, విమానాశ్రయం ఏర్పాటు ఆవశ్యకతను బృందానికి వివరి ంచారు. అనంతరం అయన మాట్లాడుతూ రామవరం-గరీబ్ పేట ప్రాంతంలో ఉన్న స్థలాన్ని బృందం పరిశీలించింది, సానుకూలమైన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందిస్తారని ఆశిస్తు న్నానన్నారు. స్థల సేకరణపై ఎలాంటి వివాదాలు ఉండబోవని, ఈ ప్రాంత ప్రజలు విమానాశ్ర యం ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నారన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న కొత్తగూడెంకు విమానాశ్రయం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, సమీపంలోని రాష్ట్రాలకు కూడా కొత్తగూడెం విమానాశ్రయం అనుకూలంగా ఉంటుందని తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం ప్రాంతమే కాకుండా, భద్రాద్రి జిల్లా సమగ్రంగా అభివృద్ధి సాదిస్తుందని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు వున్నారు.

## ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

**సురభి ద్వివేది, సయ్యద్ ఖలీద్, జక్కిడి శివచరణ్ రెడ్డి లకు సన్మానం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23 :**కొత్తగూడెం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి అధ్యక్షతన బుధవారం ఇందిరా భవన్ గాంధీ భవన్ జరిగిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిధులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ లు సురభి ద్వివేది, సయ్యద్ ఖలీద్ లు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన జిల్లా అధ్యక్షులను వారికి జక్కిడి శివచరణ్ రెడ్డి పరిచయం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతు తన గెలుపులో సంహరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షపదవిని హెూదాగా కాకుండా ఒక భాద్యతగా భావించి రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ భలోపేతానికి కృషి చేస్తానని, అదేవిధంగా రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో, ఇతర ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక భూమిక పోషించేలా చూస్తానని, యంగ్ ఇండియా కె బోల్ సీజన్ -5 లో ఎక్కువ మంది యువత తమ స్వరాన్ని వినిపించేలా చేస్తానన్నారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ లు సురభి ద్వివేది మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన చీకటి కార్తీక్ ను, ఆయన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ లు సురభి ద్వివేది, సయ్యద్ ఖలీద్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి లకు భద్రాద్రి రామయ్య సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపిన శాలువాలతో సన్మానించి సీతారాముల ఫోటో, ప్రసాదం అందించారు.

## పథకాల అమలు నిరంతర ప్రక్రియ :మద్దూరు ఎంపీడీవో ఎమ్మార్వో

**నాగిరెడ్డిపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియని మండల ఎంపీడీవో నరసింహారెడ్డి, ఎమ్మార్వో మహేష్ గౌడ్ అన్నారు. గురువారం రోజు నాగిరెడ్డిపల్లి, చింతల్ దిన్నె గ్రామపంచాయతీ కార్యాలయాల దగ్గర నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆహార భద్రత ( రేషన్ కార్డు) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు, ఈ పథకాల కింద అరులైన వారిని గుర్తించేందుకు వీలుగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు, ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు

## షరతులు లేకుండా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**సిపిఎం పార్టీ డిమాండ్**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23 :**లక్ష్మీదేవి పల్లి మండలం బావోజితండా తండా గ్రామపంచాయతీలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో సిపిఎం పార్టీ మండల నాయకులు వాంకుడోత్ అమర్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలలోఇచ్చిన 6 గ్యారంటీలను తప్పకుండా అర్హులైన పేదలకు, అర్హులైన ప్రజలకి అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజల దరికీ చేరకుండా అనేక రకమైన ఆటంకాలు, షరతులు విధిస్తూ సంక్షేమ పథకాలు అమలు బాధ్యతనుండి తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తుందని, చిత్తశుద్ధితో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఎటువంటి షరతులు లేకుండా ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం అర్హులకు అందించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలను సమీకరించి వాగ్దానాలు అమలు అయ్యే వరకు పోరాటాలు సాగిస్తామని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వాంకుడోత్ కోబల్ కమిటీ సభ్యులు తేజావతే వెంకన్న సురేష్ శ్రీను మంగీలాల్ సీతారాం తదితరులు పాల్గొన్నారు

## ఉల్లంపల్లి గ్రామసభలో గందరగోళం



**హుస్నాబాద్ :**ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా గ్రామసభలు కొనసాగు తున్నాయి. ఈ క్రమంలో గురువారం చిగురు మామిడి మండలం ఉల్లంపల్లి నిర్వహించిన గ్రామసభలో కొత్త రేషన్కార్డులు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా డ్రాఫ్ట్ లిస్ట్ చదివి వినిపించారు. లిస్టులో పేరు లేని వారు అధికారులను నిలదీయడంతో గందరగోళం నెలకొంది. రేషన్ కార్డుల కోసం ఇంకా ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలని అసహనం వ్యక్తం చేశారు

## ముస్తాబైతున్న శ్రీ లక్ష్మీ కేశవ పెరుమాండ్ల ఆంజనేయ స్వామి దేవస్థానము



**ఎల్లారెడ్డిపేట్ / జనవరి 23 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ కేశవ పెరుమాండ్ల ఆంజనేయ స్వామి ఆలయం లొ ఈనెల తేదీ 29-01-2025 బుధవారం రోజున మాఘ అమావాస్య సందర్భంగా గుట్ట మీద జాతర ఉంటుందని ఆలయానికి ముస్తాబు చేస్తున్నారు. 400 సంవత్సరాల చరిత్ర గల ఈ ఆలయాన్నిపునర్నిర్మాణంలో భాగంగా ఆలయాన్ని గత 8 సంవత్సరాలుగా దాతల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని ఆలయ కమిటీ తెలియజేశారు ఎల్లారెడ్డిపేట మండలం తో పాటు పరిసర మండలాల ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొ నాలని ఆలయ కమిటీ తెలియజేశారు
మాఘ అమావాస్య సందర్భంగా ఎక్కడైనా ఆంజనేయస్వామి ఆలయాలలో పూజలు జరుగుతాయి కానీ ఎల్లారెడ్డిపేట లో ఉన్న శ్రీ లక్ష్మి కేశవ పెరుమాండ్ల స్వామి వార్లకు ఉదయం నుండి అభిషే కాలు అర్చన కలశ పూజలు చేయడం ప్రత్యేకత కావున స్వామివార్లను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని శ్రీ లక్ష్మీ కేశవ పెరుమాండ్ల ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పారిపెల్లి రామ్ రెడ్డి వైస్ చైర్మన్ ముత్యాల ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పందిర్ల లింగం గౌడ్ మరియు కమిటీ సభ్యులు తెలియజేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం.. కోరుట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు..



**కోరుట్ల , జనవరి 23:** కోరుట్ల నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేసేలా కృషి చేస్తామని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వడి నరసింహారావు అన్నారు ఈరోజు కోరుట్ల పట్టణంలోని 23వ వార్డులోపుప్పాల ఉమాదేవి ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన వార్డు సమావేశంలో పాల్గొన్న జువ్వడి నరసింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చినటువంటి హామీ మేరకు నాలుగు అంశాల్లో ఇప్పుడు గ్రామ సభలు వార్డు సభ నిర్వహిస్తున్నది ప్రభుత్వం అని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ భరోసా తదితర కార్య్ కమాన్ని అందేలా చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమిషనర్ బట్టు తిరుపతి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ అన్నం అనిల్ గడ్డమీది పవన్ గడ్డం వెంకటేశం గౌడ్ ఎలిసెట్టి భూమారెడ్డి సోగ్రాభి నేమురి భూమయ్య తదితరులు పాల్గొన్నారు

## క్యాలెండర్లను ఆవిష్కరించిన జువ్వాడి నరసింగరావు




**కోరుట్ల , జనవరి 23:** నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంఆవరణలో టెన్ టీవీ పత్రిక, ఐ న్యూస్,2025 సంవత్సరం నూతన క్యాలెండర్ను కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు ఈరోజు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ అన్నం అనిల్ గడ్డమీది పవన్ వార్డ్ కౌన్సిలర్ నాగభూషణం గడ్డం వెంకటేష్ గౌడ్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, రాంగోపాల్, అంజు, నవీన్, ప్రభాకర్, సంతోష్, శ్రీకాంత్, రత్నాకర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నాయకుల విగ్రహాలకు రంగుల బహుకరుణ

**మఠంపల్లి, జనవరి 23 :**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని రఘునాధపాలెం గ్రామంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామంలోని జాతీయ నాయకుల విగ్రహాలకు రంగులేపిస్తున్న నాయుడు లక్ష్మయ్య,. బొబ్బ రవీందర్ రెడ్డి, చింతల వెంకటనారా యణ,సనిగిండ్ల పక్కిరా హమ్మద్,.మాగం నరసింహారావు సార్ . సల్వాది సీతా రామయ్య . రెడబోతుల శ్రీనివాస్ రెడ్డి బూసిపల్లి కొండలు . బొబ్బ సీతారామ రెడ్డి .దేవపంగు అచ్చయ్య . పందిరి పుల్లా రెడ్డి . యాదగిరి కోటయ్య . తోట వెంకటనారాయణ . పెద్దారపు పున్నయ్య . బుంగ బసవయ్య . తోట కోటేశ్వరావు.మలికంటి వెంకటేష్. నేరెళ్ల గురు వులు. నాయుడు గురవయ్య బుంగ వెంకటేష్. ఆత్కూరి జయంత్. తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం,
జనవరి 24, 2025
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




# శివతత్త్వం: నిత్యం.. సత్యం.. అనంతం

పరమశివుడు అర్ధనారీశ్వరుడు. ఆదిభిక్షువు. భక్త వత్సలుడు. భోళాశంకరుడు. నిర్వికారుడు. నిరాకారుడు. నిరాడంబరుడు. అన్ని వేదాంత లక్షణాలున్న ఈశ్వరుడు ఏ శివక్షేత్రంలో చూసినా లింగాకారంలోనే కనపడతారు కాని శరీరాకృతిలో దర్శనమివ్వడు. అదెలాగంటే ఒక వృత్తం తన ఆకారంలో చాలా గొప్పది. అది అనంతమైన మోతాదులో పెరుగుతూ వెళ్లినా దాని కేంద్రం ఒక్కటే. పరిపూర్ణ తత్త్వమనేది ఒక గోళానికే చెందింది. పరిపూర్ణమైన దానిలోని భాగాలన్నీ పరిపూర్ణాలే అని తెలుసుకోగలగడమే ఆధ్యాత్మిక సాధన! అందుకే పౌరాణికవేత్తలు సృష్టి యావత్తూ శివలింగమేనంటారు. అన్ని స్పందనలూ, చేతనలూ ఈశ్వరుడిలోనే. ఈశ్వరుడి వల్లనే అంటారు! అయితే అటు అనంతం ఇటు అనంతం, పైన అనంతం, కింద అనంతం చుట్టూ తిరిగి చూస్తే సర్వం లింగాకారమే.. అదే శివతత్త్వం.



### ప్రతి వస్తువులోనూ అంతర్లీనంగా అంతరార్థం

శివుడ్ని దిగంబరుడంటారు. దిగంబరుడంటే దిక్కులే వస్త్రాలుగా కలిగినవాడని అర్థం. అందుకే ఆయన సర్వాంతర్యామి అయ్యాడు. లోకంలో ప్రతివారు చీకటిని పోగొట్టుకోవడానికి, సంపదలు పొందడానికి మంగళకర ప్రభావమైన సుగంధ చందనాలను ధరిస్తారు. ఇవి వస్త్రే కోరికలు పుట్టిస్తాయి. కోరికలు తీర్చేవాడు శివుడికి తీరికే పనిలేదు. అందుకే ఇవ్వింటికీ దూరంగా ఉంటాడు. శ్మశానంలో భస్మాన్ని శరీరమంతా రాసుకున్న కోరిన వారికి సకల సంపదలను ప్రసాదిస్తాడు. సంచరించేది శ్మశానంలోనే అయినా, లోకాన్నింటినీ శాసించగలడు. తనకే సంపదలూ లేకపోయినా, ఆయన అనుగ్రహమే గొప్ప సంపద. అంటే మనకు ఏమీ లేకపోయినా, ఇతరులకు వారికి ఇవ్వాలన్న మనసు ఉంటే చాలని, పైపై ఆడంబరాలు లేకున్నా గొప్ప దానాలు సాధించవచ్చనేది అర్థం చెప్పకనే ఆయన



మహేశ్వరుని వంటి దిగంబరుడు మనకెక్కడా దర్శనమివ్వడు. గజచర్మం కట్టుకుంటాడు. చేతిలో కపాలం పట్టుకుని భిక్షమెత్తుకుంటాడు. శ్మశానాలలో నివసిస్తుంటాడు. విషపు నాగులను మెడనిండా మాలలుగా ధరిస్తాడు. రుద్రాక్షమాలలను ఒంటినిండా అలంకరించుకుంటాడు. ఆయన సిగలో చంద్రవంకనుంచి గొప్పలు పోదామంటే అదీ కుదరదు. ఆ శిరస్సున ఉండే చంద్రుడు వెన్నెల సోనలు కురిపించే నిండు చందమామేమీ కాదు. సన్నటి చంద్రరేఖ. పోనీ, సరైన నివాసమైనా ఉందా అంటే లేదు. మంచుని పెద్దపెద్ద కొండగుహలు. ఆయనని సేవించే పరివారం ఏమైనా పెద్దవాళ్లా అంటే ప్రమథ గణాలు, భూతగణాలే. అయితేనేం, వారితోనే ఆయన జగత్ ప్రసిద్ధుడయ్యాడు.

#### [illegible]

ఎంత పేదవారయినా సరే, పెళ్లికి పట్టుబట్టలు కట్టుకుంటారు, ఒంటికి చందనాలు అద్దుకుంటారు. సుగంధ పరిమళాలతో కూడిన పూలదండలను అలంకరించుకుంటారు. వేగంగా సంచరించే పల్లకీలో, ఊరేగింపుగా వస్తుంటారు. పెళ్లికి అందరూ రాగలిగేందుకు అనువైన ముహూర్తాన్ని చూసి పగలు లేదా సాయంత్రం పెళ్లి పెట్టుకుంటారు. కానీ, పరమ శివుడి అంతటి శివుడైనా పెళ్లికి కూడా గజచర్మమే కట్టుకు తిరుగుతాడు. మంచుని పెద్దపెద్ద కొండల్లోనూ తిరుగుతాడు. ఏ వాహనం లేని వృషభాలపై తిరుగుతాడు. ఒక నిండా లేదా, బిడారం కూడా లేదు. తన భక్తులు తనకు సమర్పించు వింటే చాలు నివేదించనక్కర్లేదు. కటిక ఉపవాసముంటే చాలంటాడు. తనకోసం ఒక పూట పస్తులుంటే మెచ్చుకుంటాడు.

రూపం లేని, వర్ణంలోని అంతరార్థంగా గ్రహించాలి.

#### అర్ధనారీశ్వరత్వం

శివుడెలా ఉంటాడో, ఆయన భార్య పార్వతి అందుకు పూర్తి విరుద్ధంగా ఉంటుంది. ఆయన గజచర్మమే కట్టుకున్నా ఆవిడ మాత్రం పట్టుబట్టలు కట్టుకుంటుంది. ఒంటినిండా నగలు ధరిస్తుంది. శరీరానికి చందనం అద్దుకుంటుంది. నిండైన నివాసంగా చేసుకుని మణిరత్న ఖచిత సింహాసనంపై ఆసీనురాలవుతుంది. తనకు లేవు కదా అని ఆయన తన దేవేరి అయిన పార్వతిని పట్టుబట్టలు కట్టుకోవద్దనలేదు. ఆభరణాలు ధరించవద్దని కానీ, అలంకారాలు చేసుకోవద్దని కానీ శాసించలేదు. ఆమెను ఆమెగా ప్రేమించాడు. తన శరీరంలో సగభాగాన్ని ఆమెకు ఇచ్చేశాడు.

శివతత్త్వాన్ని అర్థం చేసుకోవడమంటే నిరాడంబర జీవితాన్ని ఎంచుకోవడమేనని వేదాంతులు పండితులు చెబుతారు. ఎందుకంటే అది అనుభవంలోకి వస్తే తప్ప అర్థం కాదు. శివుడంటే ఒక వ్యక్తా? అతనికి ఒక ఆకారం ఉన్నదా? ఎక్కడో ఏదో ప్రదేశంలో కూర్చుని ఉన్నవాడా? కాదు. సమస్త విశ్వమూ శివుడే. దేనిలో నుంచి అంతా వచ్చిందో, దేనిలో అంతా జీవిస్తున్నదో, తిరిగి దేనిలోనికి అంతా అదృశ్యమైపోతున్నదో అదే శివతత్త్వం. దీని నుంచి బయటకు వెళ్లడానికి వీలులేదు. ఎందుకంటే సృష్టి అంతా శివుడే. ఆయన విశ్వరూపుడు. అదే సమయంలో ఆయన రూపం లేనివాడు, నిరాకారుడు. ఒకవైపు రుద్రమూర్తి. మరోవైపు భోళాశంకరుడు. సుందరేశుడు ఆయనే. సౌందర్యానికి అధిపతి ఆయనే.అదే సమయంలో భయంకరమైన అఘోర రూపం కూడా ఆయనదే. ఆనంద తాండవంతో చైతన్య రీతిగా, ధ్యానంలోని స్థిరత్వాన్ని, చీకటిని, వెలుగు సూ, అమాయకత్వాన్ని, తెలివితేటల్ని, దయాగుణాన్ని.. అన్నింటినీ కలగలిపి ఒకటిగా చూపేదే శివతత్త్వం. ఇది ఒక విశ్వచైతన్యపు ప్రదర్శన. ఎలాగైతే నాట్యమూ, నాట్యకారుడూ విడివిడిగా ఉండ లేరో.. అలాగే సృష్టి, సృష్టికర్త వేర్వేరు విషయాలు కాదు. ఈ సత్యమే నటరాజ స్వరూపంలో కనిపిస్తుంది. ఈ రూపంలో పంచభూతాలు గోచరిస్తాయి. నటరాజు స్వయంగా చైతన్య స్వరూపం. ఆయన ఆనంద నర్తనమే ఈ విశ్వం. ఆ సత్యమే శివతత్త్వం. ఆ ఆనందాన్ని అనుభవించగలిగే పర్వదినమే మహాశివరాత్రి. భక్తులు ఉపవాస జాగరణలు చేసేది ఆ అలౌకిక ఆనందాన్ని ఆస్వాదించడానికే!

#### మృత్యుంజయుడు

అత్యంత పవిత్రమైన మంత్రాలలో శివుని మృత్యుంజయ మంత్రం ఒకటి. మృత్యుంజయ అంటే చావుపై గెలుపు. ఆత్మకు చావు లేదు. అది ఒక శరీరం నుంచి మరొక శరీరానికి ప్రయాణిస్తుంది. మృత్యుంజయత్వం అంటే ఈ శాశ్వతమైన జీవనంపై గెలిచి, మనను చావుతత్వానికి చేరకోవడం. నేను శాశ్వతం, ఎప్పటికీ మార్పు చెందనిదేదో అది నాలో ఉన్నదని మనసు గ్రహిస్తుంది. అప్పుడు భయం ఉండదు. భయం అనేది మృత్యువుకు గల సంకేతాలలో ఒకటి. భయాన్ని జయించినప్పుడు ఈ శాశ్వతమైన విషయాలను గుర్తు చేసుకోవడం మరిచి, ఎప్పటికీ నాశనం కాని దానికోసం కదులుతాం. మనం ఈ రెండింటి కలయికగా ఉన్నాం. అత్మ... నాశనం లేనిది. శరీరం నశించిపోయేది. చాలాసార్లు మన మనసు శరీరానికి అంటిపెట్టుకుని తాను చనిపోతున్నానని భావిస్తూ ఉంటుంది. మనసుకు ఈ పరిమితమైన గుర్తింపు నుంచి అపరిమితమైన విశ్వవ్యాప్తమైన గుర్తింపు దిశగా మృత్యుంజయ మంత్రం తీసుకెళ్తుంది. ఈ మంత్రంలో ఒక ప్రార్థన ఉంది. ఎలాగైతే తీగాలుగా గల ఆహిత బంధంతమైన దోసపండు మనల్ని బంధంతముగా చేయుగాక. ఏ బంధాలూ లేని ఆ పరమ శివుడు మనల్ని అన్ని బంధాల నుంచి విముక్తుల్ని చేయుగాక అని అంతరార్థం.

#### మారేడుతో ఎందుకు పూజిస్తారు?

మహాశివుడికి మారేడు దళాలంటే మహా ఇష్టం. అందుకే మారేడును 'శివేష్ట' అని అంటారు. మారేడు ను శ్రీవృక్షం అని కూడా అంటారు. శ్రీవృక్షం అంటే శ్రీఫలం. అంటే లక్ష్మీదేవికి ఇష్టమైన ఫలాలను ఇచ్చేదని, సిరిని తెచ్చే ఫలం కలది అని అర్థం. మారేడు మంగళకరమైనది. మారేడు పత్రాలు త్రిదళాలా ఉంటాయి. మూడు ఆకులతో ఉన్నందున త్రిశూలానికి సంకేతంగా భావిస్తారు. బిల్వపత్రాలతో పూజించడం వెనుక శాస్త్రీయత దాగి ఉంది. గాలిని, నీటిని శుద్ధిపరచడంలో మారేడు ఆకులకు మించినవి లేవు. ఈ చెట్టు గాలి శరీరానికి సోకినా, ఈ గాలిని పీల్చినా జబ్బులు రావు. వాత్త, అంతర కణాలకు శక్తి చేసి, శరీరాన్ని శ్రేష్ఠంగా ఉంచుతుంది. దేవాలయం గర్భగుడిలో గాలి సోకదు, సూర్యకిరణాలు ప్రసరించవు కనుక స్వచ్ఛత లోపించే అవకాశం ఉంది. అలాంటి వాతావరణంలో మారేడు ఆకులు స్వచ్ఛతను కలుగచేస్తాయి. అది మారేడు విశిష్టత. మారేడులో ఉండే తేజస్సు మారేడుతో ఉంటుంది. శరీరం లోపలి భాగాల్లో బయట వాతావరణంలో ఎక్కడ చెడు ప్రభావం ఉన్నా దాన్ని హరిస్తుంది. మారేడు వల్ల ఈ శక్తులకు ఇన్ని ప్రయోజనాలున్నాయి కనుకనే మారేడంటే శివుడికి మహా ఇష్టం కాబోలు.

---

### తెమడ రంగును
## బట్టి జబ్బును ఊహించవచ్చు!



మనకు దొమ్మొసార్లు దగ్గు వచ్చి తెమడ / కళ్లె / గల్ల పడుతుండడమన్న విషయం తెలిసిందే. ఇలా తెమడ / కళ్లె / గల్ల పడటాన్ని తడి దగ్గు అంటుంటారు. ఇలా పడే తెమడ (కళ్లె) రంగును బట్టి రకరకాల వ్యాధులను కొంతవరకు ఊహించొచ్చు. వాటికి తగిన విధంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించవచ్చు.
ఉదాహరణకు తెమడ రంగు...
ఆకుపచ్చగా ఉంటే... దాన్ని సూడోమోనాస్ అనే కుటుంబానికి చెందిన సూడోమోనాస్ అనే ఒక రకం బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల దగ్గు వస్తుండవచ్చు.
పసుపుపచ్చగా ఉంటే... క్లెబిసెల్లా నిమోనియా తరహా ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు వచ్చే దగ్గుతో పాటు ఈ రంగులో తెమడ (కళ్లె) పడవచ్చు.
ఎర్రగా ఉంటే... సూడోమోనాస్, నిమోకోకల్ వంటి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు ఎర్రరంగులో కళ్లెపడవచ్చు. కొన్ని సందర్భాల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చినప్పుడు కూడా ఎర్రరంగు కళ్లె పడవచ్చు. అంతే ఇలా ఎర్రరంగు పడ్డప్పుడల్లా అది క్యాన్సర్‌కు సూచన అని అందోళన పడాల్సిన అవసరం లేదు. ఇలా కనిపించేవాళ్లలోనూ క్యాన్సర్ ఉండేవారి శాతం చాలా తక్కువ.
నల్లగా ఉంటే... బొగ్గుపు వాలిన పనులు, పొగతాగడం వంటివి జరిగి ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ వస్తే అప్పుడు దగ్గుతో పాటు వచ్చే కళ్లె నల్లగా ఉండవచ్చు.

# భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ విహారం.. ఖండాంతరాలు దాటి..

భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ... మన పక్షి ప్రేమికుడు సలీం అలీ మానసపుత్రిక. పక్షులు... ఖండాలు దాటి వస్తాయి. పర్యాటకులు... దేశాలు దాటి వస్తారు. పిల్లలు... ఏకంగా బడినే తెచ్చేస్తారు.

భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ రాజస్థాన్‌లో ఉంది. ఈ ప్రదేశం దేశరాజధాని ఢిల్లీకి ఆ రాష్ట్ర రాజధాని జైపూర్‌కు సమదూరంలో ఉంది. ఆగ్రాలో తాజ్‌మహల్ చూసిన తర్వాత పశ్చిమంగా దాదాపు కిలోమీటర్ల ప్రయాణిస్తే భరత్‌పూర్‌లో ఉంటాం. ఏటా ఇక్కడికి సైబీరియా పక్షులు వస్తాయి. ఇక్కడ ఉన్నవి, అతిథులుగా వచ్చినవి కలిపి మొత్తం 370 పక్షిజాతులను చూడవచ్చు. అందుకే ప్రపంచంలోని అభ్యారణ్యాలు భరత్‌పూర్‌కి దగ్గ కడతారు. ఏడాదికి లక్ష మంది పర్యాటకులకు తగ్గరు, వారిలో దాదాపు వేల మంది విదేశీయులే. స్కూలు పిల్లలైతే ఆ పరిసరాల జిల్లాలే కాదు ఢిల్లీ నుంచి కూడా ఎక్స్‌కర్షన్‌కి భరత్‌పూర్‌కి వస్తారు. పిల్లలకు మంచి పుస్తకం ద్వారా కూడా చెప్పలేనన్ని సంగతులను ఒక్క టూర్‌తో చెప్పవచ్చు. అందుకే ఇది అభ్యసనానికి అనువుగా ఉంటుంది.

#### ఏనుగు అంబారీ!

భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీలో ఎలిఫెంట్ సఫారీ, జీప్ సఫారీతోపాటు రిక్షా సఫారీ కూడా ఉంటుంది. పక్షులు చూడాలంటే నేడిని ఎగిరిపోకుండా ఉండాలంటే ఏనుగు మీద కానీ రిక్షాలో కానీ వెళ్లాలి. రిక్షావాలాలే గైడ్‌గా వ్యవహరిస్తారు. దట్టమైన అటవీప్రదేశంలోకి వెళ్లడానికి మాత్రం జీప్ సఫారీనే మంచి ఆప్షన్. ఇక్కడ సఫారీ పగలు మాత్రమే. ఉదయం ఆరు నుంచి సాయంత్రం ఆరు గంటలకు ముగుస్తుంది. బర్డ్ శాంక్చురీ ప్రవేశ ద్వారం దగ్గర జీప్ బుక్ చేసుకోవాలి. బుకింగ్‌కు ఉత్సాహంగా పర్యాటకులు అనుమతించరు. సొంత వాహనంలో వెళ్లినా సరే శాంక్చురీకి రెండు కిలోమీటర్ల దూరంలో ఆ వాహనాన్ని వదిలి టూరిజం శాఖ వాహనాల్లోనే లోపలికి వెళ్లాలి. ఇక్కడ ఫొటోగ్రఫీ, వీడియో షూటింగ్‌ను అనుమతిస్తారు. దాని ఎంట్రీ టికెట్‌తోపాటు కెమెరాలకు చార్జ్ చెల్లించాలి.

#### వేటాడే అడవి కాదిప్పుడు

ఇది ఒకప్పుడు భరత్‌పూర్ రాజుల వేటమైదానం. బ్రిటిష్ వైస్రాయ్‌లు కూడా ఏటా ఇక్కడ డక్‌షూట్ నిర్వహించేవారు.
ఒక ఏడాది వైస్రాయ్ లార్డ్ లిన్‌లిత్‌గో వేటలో వేలాది పక్షులు నేల ఒరిగిపోయాయి.
ప్రసిద్ధ పక్షిప్రేమికుడు సలీం అలీ కృషితో నుంచి ఏళ్లకిందట ఈ ప్రదేశం పక్షి సంరక్షణ కేంద్రంగా మారింది.
1985లో ఇది వరల్డ్ హెరిటేజ్ సైట్‌గా గుర్తింపు పొందింది.
అడవిలో నేల రాళ్ల మయం. మట్టి దారుల వంటి రోడ్డు కూడా ఉండదు. రాళ్లదారుల్లోనే నడవాలి. కాబట్టి ఈ టూర్‌లో మంచి షూస్ ధరించాలి.
ఆగ్రా, ఫతేపూర్ సిక్రీ, జైపూర్ టూర్ ప్లాన్‌లో భరత్‌పూర్ కూడా ఇమిడిపోతుంది.
ఇదే మంచి కాలం!
ఖండాంతరాల నుంచి వచ్చే వలస పక్షులను చూడాలంటే అక్టోబర్ నుంచి ఫిబ్రవరి మధ్యలో వెళ్లాలి. అనుకూలంగా మార్చి చివరి వారం వరకు వెళ్లవచ్చు. గడ్డకట్టే చల్లని వాతావరణం నుంచి సమశీతోష్ణమైన వాతావరణాన్ని వెతుక్కుంటూ వచ్చే ఈ పక్షులకు ఆరు నెలల పాటు మంచి విడిది భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ. ఏదైనా కారణం చేత ఒక ఏడాది గుడ్లు పెట్టలేకపోతే ఈ పక్షులు తిరిగి సొంత ప్రాంతాలకు వెతుక్కుంటూ వెళ్లిపోతాయి. ఒకసారి ఈ పక్షుల్లో ఏవైనా తప్పిపోతే మళ్లీ పక్షులు ఈ ప్రదేశానికి రావడానికి చాలా ఏళ్లు పడుతుంది.
ఈ బర్డ్ శాంక్చురీ అసలు పేరు కియోలాదేవ్ నేషనల్ పార్క్. ఈ పక్షి సంరక్షణ కేంద్రం భరత్‌పూర్‌కి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. అందుకే



భరత్‌పూర్ శాంక్చురీగా వాడుకలోకి వచ్చింది. ఆకాశంలో ఉండే ఇంద్రధనస్సు నేలకు దిగి పక్షుల రెక్కల్లో ఒదిగిపోయినట్లు ఉంటుంది. రంగురంగుల పక్షులు నీటిలో మునిగి చేపలు పట్టుకుని కడుపు నిండిన తర్వాత ఒడ్డుకు చేరతాయి. తడిసిన రెక్కలను విప్పార్చి సన్‌బాత్ చేస్తున్న దృశ్యం ఈ టూర్‌లో కనువిందు చేసే మరో ప్రత్యేకత.







# కోహ్లీని భయపెడుతున్న సూర్య.. అనుకున్నదే అవుతోంది



టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఖాతాలో లెక్కలేనని రికార్డులు ఉన్నాయి. దశాబ్దంన్నరకు పైగా కెరీర్‌లో ఎన్నో పాత రికార్డులకు పాతర వేశాడు కింగ్. కొన్ని ఆల్‌టైమ్ రికార్డులు బ్రేక్ చేసి ఎవరికీ అందని స్థాయికి చేరుకున్నాడు. బ్యాట్‌తో పరుగుల వరద పారిస్తూ ఈ తరంలో మోడర్న్ గ్రేట్‌గా అందరి మెప్పు పొందుతున్నాడు. బ్యాటర్‌గానే కాదు.. కెప్టెన్‌గానూ టీమిండియాకు ఎన్నో అద్భుత విజయాలు కట్టబెట్టాడు కోహ్లీ. మూడు ఫార్మాట్లలోనూ దూకుడైన సారథ్యంతో జట్టును గెలుపుబాటలో నడిపిస్తూ పలు రికార్డులు క్రియేట్ చేశాడు. అయితే ఇప్పుడో విరాట్ రికార్డు ప్రమాదంలో పడింది. అదేంటో ఇప్పుడు చూద్దాం..కింగ్‌కు స్కై సవాల్!టీ20 క్రికెట్‌లో టీమిండియాకు అత్యుత్తమ సారథిగా ఉన్నాడు రోహిత్ శర్మ. అతడి నాయకత్వంలో ఆడిన 62 మ్యాచుల్లో 50 విజయాలు నమోదు చేసింది భారత్. పొట్టి ఫార్మాట్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ ఇండియా కెప్టెన్స్‌లో హిట్‌మ్యాన్ తర్వాత స్థానంలో లెజెండ్ మహేంద్ర సింగ్ ధోని ఉన్నాడు. అతడి హయాంలో ఆడిన 72 మ్యాచుల్లో 42 గెలుపులు నమోదు చేసింది మెన్ ఇన్ బ్లూ. ఈ లిస్ట్‌లో థర్డ్ ప్లేస్‌లో ఉన్నాడు కింగ్ కోహ్లీ. అతడి నేతృత్వంలో 50 మ్యాచుల్లో 32 విజయాలు సాధించింది భారత్. ఈ జాబితాలో నాలుగో స్థానంలో కొనసాగుతున్న సూర్యకుమార్ యాదవ్ అతడ్ని భయపెడుతున్నాడు. రోహిత్‌నూ దాటేస్తాడా?టీ20 వరల్డ్ కప్-2024 తర్వాత భారత టీ20 జట్టు సారథ్య పగ్గాలు చేపట్టాడు సూర్య.

అంతకుముందు కూడా పలు మ్యాచుల్లో టీమ్‌ను ముందుండి నడిపించాడు. అయితే పొట్టి ప్రపంచ కప్ ముగిసినప్పటి నుంచి మిస్టర్ 360 పూర్తిస్థాయి సారథిగా మారాడు. అతడి సారథ్యంలో ఇప్పటివరకు ఆడిన 18 మ్యాచుల్లో ఏకంగా 15 మ్యాచుల్లో విజయఢంకా మోగించింది టీమిండియా. యువ ఆటగాళ్లను దూకుడైన సారథ్యంతో నడిపి స్తున్నాడు సూర్య. అతడు ఇలాగే టీమ్‌ను నడిపిస్తూ పోతే మరో ఏడాదిలో కోహ్లీ (32 గెలుపులు) రికార్డు తుడిచిపెట్టుకుపోవడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంకో రెండేళ్ల పాటు నిలకడగా విజయాలు సాధిస్తే రోహిత్‌ను కూడా సూర్య భాయ్ అధిగమించడం పక్కా అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# వచ్చాడు.. ఔట్ అయ్యాడు.. రిపీట్.. ఇక ఆ దేవుడే కాపాడాలి





వచ్చాడు, ఆడాడు, పోయాడు.. రిపీట్. కొన్నాళ్లుగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మది ఇదే పరిస్థితి. వన్డేలు, టెస్టులు.. ఫార్మాట్ ఏదైనా బ్యాట్‌తో చెలరేగే రోహిత్ ఇటీవల కాలంలో వరుసగా ఫెయిల్ అవుతున్నాడు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌ల్లో దారుణంగా విఫలమైన హిట్‌మ్యాన్.. సిడ్నీ టెస్టులో బరిలోకి దిగలేదు. దీంతో పేలవ ఫామ్ నుంచి బయటపడేందుకు దేశవాళీ క్రికెట్‌ను నమ్ముకున్నాడు. జమ్మూ కశ్మీర్‌తో మ్యాచ్‌లో బ్యాట్‌తో విజృంభించాలని భావించాడు. అయితే అతడికి తట్టుకోలేని అవమానం ఎదురైంది. అసలేం జరిగిందో ఇప్పుడు చూద్దాం..గర్జించని బ్యాట్!రోహిత్ ఫ్లాప్ షో కంటిన్యూ అవుతోంది. అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా వైఫల్యాలు చూస్తున్న హిట్‌మ్యాన్.. దేశవాళీల్లోనూ దాన్నే కొనసాగిస్తున్నాడు. రంజీ ట్రోఫీలో భాగంగా జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై తరఫున బరిలోకి దిగిన హిట్‌మ్యాన్ 19 బంతుల్లో 3 పరుగులే చేసి ఔట్ అయ్యాడు. ఉమర్ రజీన్ మీర్ అనే అనామక బౌలర్ చేతుల్లో ఔటై అభిమానుల్ని తీవ్రంగా నిరాశపర్చాడు హిట్‌మ్యాన్. క్రీజులో ఉన్నంత సేపు పరుగులు చేసేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. భారీ షాట్లను కొట్టేందుకు ప్రయత్నించినా సరిగ్గా టైమింగ్ చేయలేకపోయాడు రోహిత్. డిఫెన్స్‌లోనూ తడబడుతూ కనిపించాడు. ఇదేం బ్యాటింగ్?ఉమర్ మీర్ ఆఫ్ సైడ్ వేసిన బంతి కాస్త ఎత్తులో రావడంతో దాన్ని పుల్ చేయబోయాడు రోహిత్. కానీ బంతి అతడి బ్యాట్ ఎడ్జ్ తీసుకొని గాల్లోకి లేచింది. దీంతో స్లిప్ ఫీల్డర్ క్యాచ్ అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్‌తో పాటు ఇతర టీమిండియా స్టార్లు కూడా దారుణంగా విఫలమయ్యారు. యశస్వి జైస్వాల్ (4), అజింక్యా రహానె (12), శ్రేయస్ అయ్యర్ (11), శివమ్ దూబె (0) రెండంకెల స్కోరు చేసేందుకు కూడా చెమటోడ్చారు. దీంతో ముంబై ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 33.2 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన జమ్మూ ప్రస్తుతం 13.5 ఓవర్లలో వికెట్ నష్టానికి 42 పరుగులతో ఉంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ బ్యాటింగ్‌పై అనేక విమర్శలు వస్తున్నాయి. ఇక అతడ్ని దేవుడే కాపాడాలనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అనామక బౌలర్‌కు వికెట్ అప్పగించడం ఏంటి? ఆ స్థాయి ఆటగాడికి ఇది తట్టుకోలేని అవమానమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# కోహ్లీపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు.. సచిన్‌తో పోలిస్తే అంటూ



క్రికెట్‌లో ఎవరు గ్రేట్ బ్యాటర్? ఎవరు తోపు బౌలర్? లాంటి డిస్కషన్స్ ఎప్పుడూ నడుస్తూ ఉంటాయి. ఎవరైనా కొత్త ఆటగాడు వచ్చి సంచలన ప్రదర్శనలు ఇచ్చినప్పుడు, కొన్నాళ్ల పాటు నిలకడగా రాణించినప్పుడు ఇలాంటి చర్చలు మరింత ఊపందుకుంటాయి. ముఖ్యంగా ఎవరు గొప్ప బ్యాటర్? అనే డిస్కషన్ అయితే ఎప్పటికీ జరుగుతూనే ఉంటుంది. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్, కింగ్ విరాట్ కోహ్లీ మధ్య కంపారిజన్స్ కూడా చూస్తూనే ఉన్నాం. ఇద్దరిలో ఎవరు గ్రేట్? అంటూ సోషల్ మీడియాలోనూ అనేక చర్చలు జరుగుతుంటాయి. ఈ అంశంపై తాజాగా స్పందించారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆయన ఏమన్నారంటే..ఇద్దరూ ఇద్దరే!ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లిన సీఎం రేవంత్.. అక్కడ మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా పలు అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ఆర్థిక పురోగతితో పాటు ఇతర అంశాల మీదా స్పందించారు. మాటల్లో భాగంగా క్రికెట్ ప్రస్తావన రాగానే సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్‌తో పాటు విరాట్ కోహ్లీ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు రేవంత్. ఒకవైపు సచిన్, గవాస్కర్‌ను పొగుడుతూనే మరోవైపు ఇది అతడి జమానా అంటూ విరాట్‌ను పొగడ్తల్లో ముంచెత్తారు సీఎం.ఇది అతడి జమానా!'క్రికెట్‌లో సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్ ఇద్దరూ దిగ్గజాలుగా చెప్పాలి. కానీ ఇది విరాట్ కోహ్లీ జమానా. ఈ ఆట ఎలా ఆడాలో అతడు నేర్పిస్తున్నాడు' అని రేవంత్ చెప్పుకొచ్చారు. ఒకవైపు సచిన్ గ్రేట్ అంటూనే మరోవైపు కోహ్లీ కూడా తోపు అంటూ ఇద్దర్నీ ప్రశంసల్లో ముంచెత్తారు ముఖ్యమంత్రి. ఈ తరం కోహ్లీదేనని మెచ్చుకున్నారు. కాగా, రేవంత్ దావోస్ పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీతో రేవంత్ భేటీ అయ్యారు. తెలంగాణలో ఇన్వెస్ట్‌మెంట్‌కు గల అవకాశాలపై మీటింగ్‌లో వివరించారు.

# బడా షేరు కళకళ..చిన్న స్టాక్స్ విలవిల




స్టాక్ మార్కెట్లో బుధవా రం మిశ్రమ ట్రెండ్ కన్పించింది. సానుకూల అంతర్జాతీయ సంకేతాల నేపథ్యంలో మదుపరులు బ్లూచిప్ ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లకు పాల్పడటంతో సెన్సెక్స్, నిఫ్టీ మళ్లీ లాభాల...బడా షేరు కళకళ.. చిన్న స్టాక్స్ విలవిలమార్కెట్‌లో మిశ్రమ స్పందన.. 567 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ఒక శాతానికి పైగా నష్టపోయిన స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు

రూ.2.18 లక్షల కోట్లు తగ్గిన సంపదముంబై: స్టాక్ మార్కెట్లో బుధవా రం మిశ్రమ ట్రెండ్ కన్పించింది. సానుకూల అంతర్జాతీయ సంకేతాల నేపథ్యంలో మదుపరులు బ్లూచిప్ ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లకు పాల్పడటంతో సెన్సెక్స్, నిఫ్టీ మళ్లీ లాభాల బాట పట్టాయి. సెన్సెక్స్ ఒకదశలో 624.77 పాయింట్లు పెరిగి 76,463.13 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి 566.63 పాయింట్ల లాభంతో 76,404.99 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 130.70 పాయింట్ల వృద్ధితో 23,155.35 వద్ద ముగిసింది. ప్రధాన కంపెనీల షేర్లకు డిమాండ్ పెరిగినప్పటికీ చిన్న, మధ్య స్థాయి షేర్లలో మాత్రం అమ్మకాలు కొనసాగాయి.దాంతో బీఎసఈ స్మాల్‌క్యాప్ సూచీ 1.56 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం క్షీణించాయి. డిసెంబరు త్రైమాసిక ఆర్థిక ఫలితాలు నిరాశపరచడంతో హైదరాబాద్ కంపె నీ సైయెంట్ డీఎల్‌ఎం షేరు 14 శాతం మేర క్షీణించి రూ.515.70కి పడిపోయింది. స్మాల్, మిడ్‌క్యాప్ షేర్లలో అమ్మకాల కారణంగా బీఎసఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2.18 లక్షల కోట్లు తగ్గి రూ.421.88 లక్షల కోట్లకు పడిపోయింది.ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 23 పైసలు పెరిగి రూ.86.35 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ కాస్త బలహీనపడటంతోపాటు ప్రధాన ఈక్విటీల్లో కొనుగోళ్లు ఇందుకు దోహదపడ్డాయి.

# రంజీలోనూ ఫ్లాప్ షో.. 3 పరుగులకే రోహిత్ శర్మ ఔట్



**ముంబై:** రోహిత్ శర్మ ఫ్లాప్ షో కొనసాగుతోంది. రంజీలోనూ అతను రాణించలేకపోయాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన టెస్టు సిరీస్‌లో వరుసగా విఫలమైన రోహిత్ శర్మ.. దేశవాళీ క్రికెట్‌లో కూడా అదే ఫామ్‌ను కొనసాగించాడు. రంజీ ట్రోఫీలో భాగంగా ఇవాళ జమ్మూ కశ్మీర్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను మూడు పరుగులకే ఔటయ్యాడు. 19 బంతులు ఆడిన రోహిత్ .. బంతుల్ని బౌండరీకి తరలించడంలో విఫలం అయ్యాడు. కశ్మీర్ బౌలర్ వేసిన బౌన్సర్‌కు అతను చిక్కాడు. ఫాస్ట్ బౌలర్ ఉమర్ నాజిర్ మీర్ అతన్ని ఔట్ చేశాడు. షార్ట్ ఆఫ్ లెన్త్ బంతిని .. హుక్ షాట్ ఆడబోయి రోహిత్ మిడాఫ్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. యుధిర్ సింగ్ అతని క్యాచ్ పట్టేశాడు.ఓపెనింగ్ పార్ట్నర్ యశస్వి జైస్వాల్ కూడా స్వల్ప రన్స్‌కే నిష్క్రమించాడు. జైస్వాల్ 4 రన్స్‌కే ఔటయ్యాడు. అకిబ్ నబీ బౌలింగ్‌లో అతను ఎల్బీడబ్ల్యూ ఔటయ్యాడు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ముంబై కష్టాల్లో ఉన్నది. ఓ దశలో 47 పరుగులకే ఆ జట్టు ఏడు వికెట్లను కోల్పోయింది. అయితే 8వ వికెట్‌కు శార్దూల్ ఠాకూర్, తనుష్ కొటియాన్ కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. తాజా సమాచారం ప్రకారం 28 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 110 రన్స్ చేసింది. ఠాకూర్ 41, తనుష్ 26 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్పల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో మొదలైన మార్కెట్లు.. చివరి వరకు గ్రీన్ మార్క్‌లోనే కొనసాగాయి. క్రితం సెషన్ పోలిస్తే సెన్సెక్స్ 76,414.52 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,202.12 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 76,743.54 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. ట్రేడింగ్‌లో దాదాపు 2,017 షేర్లు లాభాలపడ్డాయి. మరో 1,780 షేర్లు పతనమయ్యాయి.నిఫ్టీలో అల్ట్రాటెక్ సిమెంట్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, విప్రో, శ్రీరామ్ ఫైనాన్స్, ఐషర్ మోటార్స్ లాభపడ్డాయి. బీపీసీఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, పవర్ గ్రిడ్ కార్ప్, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు రెండుశాతం పెరగ్గా..

స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఒక శాతం పెరిగింది. ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, మీడియా, ఫార్మా రియాల్టీ ఒకటి నుంచి రెండుశాతం వరకు వృద్ధిని నమోదు చేశాయి. మరోవైపు ఆయిల్, గ్యాస్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు నష్టపోయాయి.

# వారానికి 90 గంటల పని విధానంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన అదార్ పూనావాలా..!



రోజులో ఎనిమిది, తొమ్మిది గంటలకు మించి ఎక్కువ పని చేస్తే మెరుగైన ఉత్పాదకత సాధించలేరని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈవో అదార్ పూనావాలా తెలిపారు. ఇటీవల లారెన్స్ అండ్ టూబ్రో చైర్మన్ చేసిన వారంలో 90 గంటల పనిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారాల్లో కూడా తన ఉద్యోగులను పని చేయిం చలేక పోతున్నందుకు తాను చింతిస్తున్నానని సుబ్రహ్మణ్యన్ పేర్కొన్నారు. తాజాగా ఓ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అదార్ పూనావాలా మాట్లాడుతూ.. మనిషి ఎంత వరకు భరించగలుగుతాడన్నారు. ఎనిమిది, తొమ్మిది గంటలకు మంచి పని చేస్తే మెరుగైన ఉత్పాదకత సాధించేరన్నారు. కొన్ని సార్లు ఎక్కువగా పని చేయాల్సి వస్తుందన్నారు. కానీ, ప్రతిరోజూ అలా చేయడం సాధ్యం కాదన్నారు.సోమవారం నుంచి ఆదివారం వరకు ఆఫీసుల్లోనూ పని చేయలేరని చెప్పారు. ఇది కొంచెం ఆచరణాత్మకం కాదన్నారు. తాను కరోనా సమయంలో రాత్రి 11 గంటల వరకు ఇంటికి వెళ్లేవాడనని తెలిపారు. పనిలో ఎంత సమయం వెచ్చించాలన్న విషయం మనం ఉన్న పరిస్థితులను బట్టి ఉంటుందన్నారు. ఎవరైనా కొత్త వ్యాపారాన్ని మొదలు పెడితే.. లక్ష్యాన్ని సాధించేందుకు ఎక్కువగా కష్టపడాల్సి ఉంటుందన్నారు. పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. కష్టపడి పని చేసేందుకు వేరే ప్రత్నామ్నాయం లేదన్న ఆయన.. ఎంత వ్యూహాత్మకంగా, నాణ్యంగా చేస్తున్నామనేదే కీలకమైన విషయమన్నారు. ఎల్‌అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్ వారానికి 90 గంటల పని విధానాన్ని సమర్థించారు. ఆయన వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. అంతకు ముందు ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి సైతం 70 గంటలు పని చేయాలన్న విషయం తెలిసిందే.

# 365 వ్యాలిడిటీతో బీఎస్ఎన్ఎల్ సరికొత్త కొత్త ప్లాన్..! ఫుల్ డిటెయిల్స్ ఇవే..!

ప్రభుత్వరంగ టెలికం దిగ్గజం టెలికాం సర్వీస్ ప్రొవైడర్ పోటీ కంపెనీలకు షాక్ ఇస్తున్నది. కంపెనీ మరో సరికొత్త ప్రీపెయిడ్ రీచార్జ్ ప్లాన్ జాబితాలో లాంగ్ వాలిడిటీ ప్లాన్‌ను ప్రకటించింది. తక్కువ ధరకు తీసుకువచ్చిన ఈ ప్లాన్ ఏడాది చెల్లుబాటవుతుంది. ఈ ప్లాన్‌తో తరుచుగా రీచార్జ్ చేసుకునే తిప్పలు తప్పనున్నాయి. ఇటీవల బీఎస్ఎన్ఎల్ 425 రోజుల రీచార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది. ఇప్పుడు యూజర్లకు అలాంటి కొత్త ప్లాన్‌నే తీసుకురాగా.. పోటీ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల్లో టెన్షన్‌ను పెంచుతున్నది. బీఎన్ఎస్ఎల్ కొత్తగా 365 రోజుల వాలిడిటీ ప్లాన్‌ను పరిచయం చేసింది. ఇందులో యూజర్లకు రూ.1999తో రీచార్జ్ చేసుకుంటే




మొత్తం 600 జీబీ డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. అలాగే, అన్‌లిమిటెడ్ కాలింగ్ సౌకర్యం ఉంటుంది.యూజర్లు ఎక్కువగా ఎలాంటి పరిమితి లేకుండా డేటా, కాలింగ్‌ను ఆస్వాదించాలని కోరుకుంటారు. ఈ క్రమంలో ఇది యూజర్లకు ఫీచర్ రిచ్ ప్యాకేజీని అందిస్తున్నది. స్మార్ట్‌ఫోన్స్ ఎక్కువగా వాడే వారికి ఇది అత్యుత్తమ ప్లాన్ అని బీఎస్ఎన్ఎల్ పేర్కొంటుంది. ఒక్కసారి రీచార్జ్ చేస్తే 365 రోజులు చెల్లుబాటవుతుందని.. పదే పదే రీచార్జ్ చేయాల్సిన అవసరం ఉండదని చెబుతున్నది.

ఈ ప్లాన్‌లో అపరిమిత లోకల్, ఎస్‌టీడీ, రోమింగ్ వాయిస్ కాల్ సౌకర్యం ఉంటుంది. ఇక రోజూ వంద ఎస్ఎంఎస్‌లు పంపేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్లాన్‌లో హైలెట్ 600 జీబీ డేటా. ప్రతి రోజు 1.5 జీబీ కంటే ఎక్కువగా డేటా అందుతుంది. అలాగే, కాలర్ టూన్స్ సహా వాస్ సేవలు సైతం పొందవచ్చు. ఇతర టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల ప్లాన్‌లతో పోలిస్తే.. ఈ ప్లాన్ చౌకగా ఉంటుందని టెలికాం దిగ్గజం పేర్కొంటుంది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం


# బంపరాఫర్.. రూపాయి ఖర్చు లేకుండా ఫ్రీగా థియేటర్‌లో అక్షయ్ కుమార్ సినిమా

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ నటించిన తాజా చిత్రం స్కై ఫోర్స్' ఈ సినిమాతో వీర్ పహరియా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుండగా.. సందీప్ కెవ్లానీ, అభిషేక్ కపూర్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. భారత దేశ మొదటి వైమానిక దాడి ఆధారంగా ఈ సినిమా రూపొందగా.. ఇందులో సారా అలీ ఖాన్, నిమ్రత్ కౌర్ కీలక పాత్రలు పోషించారు. జియో స్టూడియోస్, మడాక్ ఫిల్మ్స్




బ్యానర్లపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. అయితే ఈ సినిమా విడుదలకు ముందే బంపరాఫర్ ప్రకటించింది చిత్రబృందం. ఈ సినిమాకు బుక్ మై షోలో రూ.250 విలువైన కూపన్ కోడ్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. 250 అనే కూపన్ కోడ్‌ని ఎంటర్ చేస్తే ఫ్రీగా సినిమా చూడవచ్చని తెలిపింది. ఈ ఆఫర్ విడుదల రోజైన 24 నుంచి రిపబ్లిక్ డే వరకు కొనసాగుతుందని తెలిపింది. ఈ ఆఫర్‌ను పొందడానికి ప్రకటించింది.

# ఆ విషయం తెలియదు.. సుకుమార్ ఇంటి పక్కన లేను కాబట్టి రాలేదు.. ఐటీ దాడులపై వెంకటేశ్, అనిల్ రావిపూడి



సినీ ప్రముఖుల నివాసాల్లో మంగళవారం ఉదయం నుంచి ఐటీ అధికారులు దాడులు కొనసాగుతున్నాయని తెలిసిందే. వరుసగా మూడో రోజూ ఐటీ అధికారులు సోదాలు చేపడుతున్నారు. ప్రముఖ నిర్మాత రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు, పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్‌తోపాటు దిల్ రాజు సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ.. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సంక్రాంతికి వస్తున్నాం టీం స్పందించింది. ప్రొడ్యూసర్ మీద ఐటీ దాడులు జరిగే స్థాయికి ఈ సినిమా కలెక్షన్స్ రావడం గురించి రిపోర్టర్ ప్రశ్నించగా.. నిజమా.. ఐటీ దాడుల విషయం నాకు తెలియదని హీరో వెంకటేశ్ అన్నాడు. డైరెక్టర్ అనిల్ రావిపూడి స్పందిస్తూ.. ప్రతీ రెండేళ్లకోసారి ఐటీ దాడులు జరుగడం సహజం. దిల్ రాజుపైనే కాదు చాలా మంది ఇండ్లల్లో ఐటీ దాడుదలు జరిగాయి. సంక్రాంతికి వస్తున్నామని మేమంటే.. సంక్రాంతికి వస్తున్నామని ఐటీ వాళ్లు వచ్చారు. నా ఇంటిపై అయితే ఐటీ దాడులు జరుగలేదన్నాడు.

సుకుమార్ ఇంట్లో ఐటీ దాడుల గురించి అడుగగా.. సుకుమార్ ఇంటి పక్కన నేను లేను కాబట్టి ఐటీ అధికారులు రాలేదు. త్వరలోనే సుకుమార్ ఇంటి పక్కకు షిఫ్ట్ అవుతున్నాను. ఇప్పుడు మీరు అడిగారు కాబట్టి కచ్చితంగా వాళ్ళు వచ్చే అవకాశం ఉందంటూ చమత్కరించాడు అనిల్ రావిపూడి .ఐటీ అధికారులు సినీ సంస్థలకు ఫైనాన్స్ చేస్తున్న వారి నివాసాలు, కార్యాలయాల్లో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. నిర్మాత నెక్కంటి శ్రీధర్ నివాసంతోపాటు ఇటీవల విడుదలైన భారీ బడ్జెట్ సినిమాల ఇండ్లలో సోదాలు కొనసాగుతున్నాయి.

ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదు: దిల్ రాజుఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదని నిర్మాత దిల్ రాజు అన్నారు. ఇండస్ట్రీ మొత్తం సోదాలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ.120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు ఐటీ అధికారులకు చెప్పినట్టు తెలిసింది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చాం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించామని చెప్పినట్టు సమాచారం.ఐటీ అధికారులు సోదాల్లో భాగంగా ఇప్పటికే దిల్ రాజు భార్య తేజస్వినిని బ్యాంక్‌కు తీసుకెళ్లారని తెలిసిందే. . బ్యాంకు వివరాలు కావాలని అధికారులు అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించామని తేజస్విని చెప్పారు.

# ఇంటర్వెల్‌కే మొత్తం డబ్బు ఇచ్చేయొచ్చు.. అఖండ 2పై ఎస్ థమన్

టాలీవుడ్ యాక్టర్ నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం అఖండ 2 షూట్‌తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. బోయపాటి శీను డైరెక్షన్‌లో అఖండ్‌కు సీక్వెల్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఎస్ థమన్‌మరోసారి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని తెలిసిందే. ఈ సినిమాను 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు.

తాజాగా డాకు మహారాజ్ సక్సె ఈవెంట్‌లో ఎస్ థమన్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. డాకు మహారాజ్ తీసుకొచ్చి ఇక్కడ ఆపింది. అఖండ 2 ఏం చేస్తుందో నాకు తెలుస్తోంది. అసలు మామూలుగా ఉండదు.. మీరు ముందుగా ప్రిపేర్ అవ్వండి.. అయిపోండి. బోయపాటి మామూలు కసిగా లేదు. ఇంటర్వెల్‌కే మొత్తం డబ్బు ఇచ్చేయొచ్చు. సెకండాఫ్ మనకు అదనపు వినోదమన్నమాట. ఇప్పటి నుంచే ప్రిపేర్ అవుతున్నాం. ఆ సినిమాకు ఎలా చేయాలని ఇప్పటినుంచే చదువుకుంటున్నామంటూ చెప్పుకొచ్చాడు. ఇప్పకీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతూ అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి.బాలయ్య ఆశీస్సులు తీసుకుని..సంగీతం హిట్టయితే సినిమా సగం హట్టయినట్టే. ఈయన సినిమా హిట్టవడం కాదు.. ఎక్కడికక్కడ ఎక్కడికక్కడ ఊఫర్లు, స్పీకర్లు బ్లాస్ట్ అవుతున్నాయి. సినిమాను అర్థం చేసుకోవడం వేరు.. మామూలుగా వారి పని నిర్వర్తించడం వేరు. ఇంత కంటెంట్ ఇస్తున్నాం. మరి సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎలా ఉంటుందనే దానికి స్పందన జనం నుంచి



కాదు.. ముందు మా నుంచి రావాలన్నాడు. పాటలే కాదు.. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ స్పీకర్లు, బాక్స్ బద్దలైపోయేలా బాణీలను సమకూర్చిన మా తమ్ముడికి నా ఆశీస్సులు తెలియజేసుకుంటున్నానని అని బాలకృష్ణ చెప్పగానే.. బాలయ్య కాళ్లకు నమస్కారం చేసి దీవెనలు అందుకున్నాడు థమన్.ఇటీవలే యూపీలోని మహాకుంభ్‌మేళాలో షూటింగ్ మొదలు కాగా.. ఈ షెడ్యూల్‌ను పూర్తయింది. మరోవైపు బోయపాటి టీం రీసెంట్‌గా లొకేషన్ వేటలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామలో పర్యటించింది.నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం నిర్మిస్తున్నారు.

# చెక్‌బౌన్స్ కేసుపై స్పందించిన రామ్ గోపాల్ వర్మ

చెక్‌బౌన్స్ కేసు వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ముంబయి అంధేరీ మెజిస్ట్రేట్ కోర్టు మూడు నెలల జైలు శిక్ష విధించడంతో పాటు వర్మపై నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.2018లో రాంగోపాల్ వర్మపై చెక్‌బౌన్స్ కేసు నమోదు అవ్వగా.. మహేష్‌చంద్ర మిశ్రా అనే వ్యక్తి శ్రీ అనే కంపెనీ పేరుతో వర్మపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు విచారణ జరుగుతుండగా.. వర్మ ఒక్కసారి కూడా కోర్టుకు హాజరుకావడం లేదు. దీంతో ఆగ్రహించిన కోర్టు వర్మపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. రాబోయే మూడు నెలల్లో ఫిర్యాదు దారుడికి రూ.3.72 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. లేదంటే మూడు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని మెజిస్ట్రేట్ తీర్పు వెల్లడించింది.అయితే ఈ కేసుకు సంబంధించి ట్విట్టర్ వేదికగా స్పందించారు వర్మ. నా మీద అంధేరి కోర్టు విధించిన శిక్షకు సంబంధించి నేను క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నాను.. ఇది 7 ఏండ్ల క్రితం నాటి విషయం. నా మాజీ ఉద్యోగితో ?

2.38 లక్షల వివాదానికి సంబంధించినది. నా న్యాయవాదులు ఈ ఫిర్యాదుపై విచారణ జరుపుతున్నారు. కేసు ప్రస్తుతం



కోర్టులో ఉన్నందున దీని గురించి ఇంతకంటే ఏం చెప్పలేను అంటూ ఆర్జీవీ రాసుకోచ్చాడు.

# నేను బ్లాక్ మనీ తీసుకోను.. నాదంతా వైట్ : విక్టరీ వెంకటేష్




విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం మీనాక్షి చౌదరి ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. కేవలం 9 రోజుల్లోనే రూ.230 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో తాజాగా మూవీ టీం సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేసింది.ఇందులో దర్శకుడు అనిల్ రావిపూడితో పాటు నటుడు వెంకటేశ్ పాల్గొన్నారు. అయితే గత మూడు రోజులుగా టాలీవుడ్ ప్రముఖులపై ఐటీ రైడ్‌లు అవుతున్న నేపథ్యంలో ఒక రిపోర్టర్ వెంకటేశ్‌ని అడుగుతూ.. హీరోలు కనుక మొత్తం వైట్ మనీ తీసుకుంటే ఏ నిర్మాతకు బ్లాక్ ఇవ్వవలసిన అవసరం లేదు. దీనిపై మీరేం అంటారు అంటూ రిపోర్టర్ వెంకీని ప్రశ్నించగా.. వెంకీ మాట్లాడుతూ..

మిగత హీరోల గురించి నాకు తెలియదు. నాదాంతా ఫుల్ వైట్. నేను తీసుకొనేదే కొంత అది కూడా వైట్‌లోనే.. అది కూడా నా చేతికి రాదు. ఆఫీస్‌కు వెళుతుంది. అందులో నుంచి కూడా నా ఖర్చుల కోసం తీసుకుంటాను అంటూ వెంకటేశ్ చెప్పుకోచ్చాడు.

# బ్యాక్ టు వర్క్.. వెబ్ సిరీస్ షూట్‌లో సమంత


తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు సమంత సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సమంత క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం యూఎస్ టూర్‌లో ఉన్న విషయం తెలిసిందే.యూఎస్‌లో తన వర్కవుట్ సెషన్‌తోపాటు ఇతర కార్యకలాపాల గురించి అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేసుకుంది. అయితే సామ్ తన లాంగ్ ట్రిప్ వెకేషన్ ముగించుకొని ఇండియాకు తిరిగొచ్చేసింది. బుధవారం చెన్నై,



ముంబైలో జరిగిన ఈవెంట్స్‌లో పాల్గొన్నది. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ కోసం చెన్నై సూపర్ చాంప్స్ జెర్సీని లాంచ్ చేసింది. ఈవెంట్ ముగిసిన తర్వాత ముంబైకి పయనమైంది.మళ్లీ చాలా కాలం తర్వాత తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది. ఇప్పుడీ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు సామ్ అభిమానులు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు.

# నేను రిటైర్ కావడం సంతోషంగా ఉంది.. ఛావా మూవీ ఈవెంట్‌లో రష్మిక మందన్నా షాకింగ్ కామెంట్స్

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం ఛావా లక్ష్మణ్ ఉటేకం దర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ మూవీ ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రష్మిక తనకు ఇంత ముఖ్యమైన పాత్ర పోషించే అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు తెలియజేసింది.అంతేకాదు తన పాత్ర ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ.. ఫన్నీగా కామెంట్ చేసింది. ఈ అవకాశం ఒక గౌరవంగా భావిస్తున్నా. దక్షిణాది నుండి వచ్చిన ఓ అమ్మాయికి



మహారాణిగా యేసుబాయి పాత్ర పోషించే అవ కాశం రావడం నా జీవితంలో నేను కోరుకునే అత్యంత గౌరవప్రదమైన.. గొప్ప ప్రత్యేకత కలిగిన విషయం.తర్వాత నేను రిటైర్ కావడం సంతోషంగా ఉందని లక్ష్మణ్ సర్‌కు చెబుతున్నానంది రష్మిక మందన్నా అన్నారు.'నేను ఏడ్చే వ్యక్తిని కాదు, కానీ ఈ ట్రైలర్ నన్ను ఏడిపించేసింది. విక్కీ కౌశల్ దేవుడిలా కనిపిస్తున్నాడు.. అతను ఛావా.' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక మందన్నా. ఇంతకీ రష్మిక మందన్నా కేవలం తన పాత్రనుద్దేశించి మాత్రమే ఇలా మాట్లాడిందా..? లేదంటే నిజంగా రిటైర్‌మెంట్ తీసుకుంటుందా..? అంటూ నెట్టింట తెగ చర్చ నడుస్తోంది.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 8096660656